WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, సెప్టెంబర్ 04, 2024 | సంపుటి - 20 | సంచిక 355 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

వరదలతో కొండెక్కిన కూరగాయల ధరలు

పెరిగిన ధరలతో సామాన్యులకు చుక్కలు

కిలో రూ. 500కు చేరిన వెల్లుల్లి ధరలు

హైదరాబాద్, నినాదం:

భారీ వర్షాలతో కూరగాయల ధరలు మరోమారు అమాంతం పెరిగాయి. ఎక్కడా కూరగాయల ధరలు అందుబాటులో లేవు. ప్రధానంగా అల్లం వెల్లుల్లి, ఉల్లిపాయల ధరలు మరోమారు మంట పెడుతున్నాయి. వెల్లుల్లి ఏకంగా 500 రూపాయలకు కిలో అంటున్నారు. అల్లం 200కు చేరుకుంది. ▸2లో..

ఆక్రమణల వల్లే వరదల విపత్తు

కేంద్ర సాయం కోసం ప్రధానిని కలుస్తా

చరిత్రలో కనీవినీ ఎరుగని ఉపద్రవం

సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల ప్రకారం కూల్చివేతలు

- ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- పువ్వాడ ఆక్రమణలపై హరీష్ స్పందించాలి
- ఖమ్మంలో మీడియాతో సిఎం రేవంత్

చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగన్నంత ఉపద్రవం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికి చెరువులు, కుంటల ఆక్రమణలు కూడా కారణమని అన్నారు. ఖమ్మంలోనే బస చేసిన సిఎం ఉదయం మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. ఆపదలో ఉన్న తెలంగాణ ప్రజలను ఆదుకుంటామని.. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. తాను ఫామ్ హౌస్ లో పడుకున్నోడిలా కాదని పరోక్షంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. 80,000 పుస్తకాలు చదివినోడు ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విపత్తు జరిగితే ప్రతిపక్షంలో ఉన్నోడు నోరు మెదపలేక పోతున్నాడని విమర్శించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను కనీసం కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ప్రజలు అధైర్యపడాల్సిన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుందని రేవంత్ భరోసా ఇచ్చారు.

ఖమ్మం,సెప్టెంబర్3(నినాదం):

తాను చెప్పిందే చేస్తానని.. చేసేదే చెబుతానని వెల్లడిరచారు. తక్షణ సాయంగా బాధితుల ఇంటికి బియ్యం, ఇతర నిత్యావసరాలతో పాటు పదివేల రూపాయలు పంపిస్తున్నానని తెలిపారు. తెలంగాణకు వరదల కారణంగా రూ.5438 కోట్ల నష్టం జరిగిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పూర్తి స్థాయి నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం తప్పనిసరిగా ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటుందని రేవంత్ అన్నారు. ప్రతి ఒక్క రైతును ఆదుకుంటుందని.. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ▸2లో..

తక్షణ సాయంగా 2వేల కోట్లు ఇవ్వండి

వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించండి

- కేంద్రాన్ని మరోమారు కోరిన సిఎం రేవంత్
- మహబూబాబాద్ వరద ప్రాంతాల్లో పర్యటన
- వరదనష్టంపై అధికారులతో సమీక్ష
- జిల్లాల్లోనూ ఆక్రమణల తొలగింపునకు హైడ్రా

మహబూబాబాద్,సెప్టెంబర్3(నినాద):

కేంద్రం వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి 2వేల కోట్లను తక్షణ సాయంగా అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. వరదనష్టం భారీగా ఉందని, 5300 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారని అన్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశానని, జాతీయ విపత్తుగా గుర్తించాలని కోరానని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. జిల్లాలో పర్యటించిన ఆయన.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో కలిసి వరదలపై సమీక్ష నిర్వహించారు.

▸▸తరువాయి2లో..

ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పులు

ఎన్‌కౌంటర్‌లో 9మంది మావోల హతం

రాయపూర్, నినాదం:

ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతం మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. దంతెవాడ`బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలతో జరిగిన కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడిరచారు. నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి.

02

తెలంగాణ విద్యాకమిషన్ ఏర్పాటు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రి ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి ఈ కమిషన్ పని చేయనుంది. చైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు కానుంది. విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులను ప్రభుత్వం త్వరలోనే నియమించనుంది.

02

ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాల విలీనం

సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్, నినాదం:

ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని పలు గ్రామాలు విలీన జాబితాలో ఉన్నాయి.

02

బిఆర్ఎస్ బురద రాజకీయాలు దారుణం

విపత్తుల్లో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది

- ప్రజలు తిరగబడి కొట్టడం ఖాయం
- ప్రజలను ఆదుకునే పనిలో సిఎం, మంత్రులు
- వీరు ఏనాడైనా ప్రజలను ఆదుకున్నారా
- ప్రతిపక్ష నేత ఫామ్‌హౌజ్ వదిలి రారా?

02

హైదరాబాద్,సెప్టెంబర్3(నినాదం):

బిఆర్ఎస్ బురద రాజకీయాలపై కాంగరెస్ మండిపడింది. ప్రజలు ఆదుకోవాలనే సోయి లేకుండా విమర్శలు చేయడం దారుణమని పేర్కొంది. విపత్కర సరిస్థితుల్లో బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు చేయొద్దని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా కాంగ్రెస్ తమ ప్రభుత్వం, కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు ఇద్దరు రాజకీయ లబ్దికోసం విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాలు తిరగబడి చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. విపత్తుల్లో బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు చేస్తూ, ఫొటోలకు పోజులు ఇవ్వడాన్ని తెలంగాణ సమాజం హర్షించదని వార్నింగ్ ఇచ్చారు. భారీ వర్షాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారని గుర్తుచేశారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల్లో భారీ నష్టం

ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- పాలనపై పట్టులేక విపక్షాలపై సిఎం విమర్శలు
- మృతుల కుటుంబాలకు 25లక్షల పరిహారం ఇవ్వాలి
- ఖమ్మంలో పర్యటించిన ఎమ్మెల్యే హరీష్ రావు

02

ఖమ్మం,సెప్టెంబర్3(నినాదం):

ఖమ్మం నగరంలో పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు.. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల కారణంగా భారీ నష్టం సంభవించిందన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం, వైఫల్యం కారణంగానే భారీ నష్టం వాటిల్లిందని విమర్శించారు.

త్వరలోనే కేంద్ర బృందం పర్యటన

- మృతుల కుటుంబాలకు 50లక్షల పరిహారం ఇవ్వాలి
- మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ డిమాండ్

హైదరాబాద్, నినాదం:

02

వరద ప్రాంతాల్లో త్వరలోనే కేంద్ర బృందాలు పర్యటిస్తాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. అలాగే బిజెపి కార్యకర్తలు, నేతలు వరద ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు రంగంలోకి దిగారని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వరదల్లో చనిపోయిన వారికి ప్రభుత్వం రూ.50లక్షల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వరద నష్టంపై సరైన నివేదికలు పంపించాలన్నారు. కోతకు గురైన చెరువులను రాష్ట్ర ప్రభుత్వం వెంటమే పునరుద్ధరించాలన్నారు. పశువులకు అపార నష్టం వాటిల్లిందని... ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు.

పెన్‌గంగ ప్రాంతంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

బ్యాక్ వాటర్‌తో నష్టం వస్తోందన్న ఎమ్మెల్యే పాయల

ఆదిలాబాద్, నినాదం:

జిల్లాలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించారు. జిల్లా సరిహద్దులో ప్రవహిస్తున్న పెన్ గంగ నది ఉద్ధృతిని పరిశీలించారు. బ్యాక్ వాటర్‌తో వందలాది ఎకరాల పంట చేలు నీట మునిగాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంత్రికి వివరించారు. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ రాజర్షి షాను మంత్రి ఆదేశించారు. అంతకు ముందు పట్టణంలో మూత పడ్డ సిమెంటు పరిశ్రమను సందర్శించారు. ▸2లో..

వరద నష్టాలను అంచనా వేయండి

అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్, నినాదం:

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వలన జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను ఈ వారాంతంలోగా సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. వర్షాలు, వరదల వలన జరిగిన నష్టం అంచనా వేయడం పై నేడు సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్ ఓ డీ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డీజీపీ డా.జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ రావు, రవీ గుప్తా, వికాస్ రాజ్, అర్వింద్ కుమార్, ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, నవీన్ మిట్టల్, కార్యదర్శులు రాహుల్ బొజ్జా, రఘునందన్ రావు, లోకేష్ కుమార్, రోనాల్డ్ రోస్, ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

- డిండిలో చిక్కుకున్న చెంచులను కాపాడిన సిబ్బంది
- రెస్క్యూ ఆపరేషన్‌లో చురుకుగా పనిచేసిన పోలీసులు
- పోలీసుల పనితీరును అభినందించిన డిజిపి

02

కొండెక్కిన కూరగాయల ధరలు

ఇకపోతే ఉల్లిపాయలు 60కి అమ్ముతున్నారు. వరద ప్రాంతాల్లో అసలు కూరగాయలు, నిత్యావసర వస్తువులు దొరకడం లేదని ప్రజలు వాపోతున్నారు. రవాణా సదుపాయాలు సరిగా లేకపోవడం వల్లనే కూరగాయల ధరలు పెరుగుతున్నాయని కూరగాయల వ్యాపారులు అంటున్నారు. ఆటోలు, ట్రాలీల్లో ఎక్కువ ధరలు చెల్లించి తీసుకుని రావాల్సి వస్తోందని అన్నారు. వర్షాల కారణంగా దిగుబడులు తగ్గాయని వాపోతున్నారు. పెట్రో ధరల ప్రభావంతో రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో మెరుగుపడలేదు. ఇప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనలేదు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగిపోవడంతో వాహనాలకు సైతం అధికంగా వెచ్చించాల్సి వస్తున్నది. అలాగే మార్కెట్లలో కూలీలు సైతం అందుబాటులో ఉండడంలేదు. పక్క రాష్ట్రాల నుంచి వచ్చే కూరగాయల వాహనాలకు గతంతో పోలిస్తే 3వేల నుం చి 4వేల దాకా అదనంగా ఖర్చుచేయాల్సి వస్తున్నదని అమ్మకందారులు చెబుతున్నారు. కూరగాయల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోవడంతో అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడిరది. ఏది కొందామన్నా వందలు రూపాయలు వెచ్చించాల్సి రావడంతో కొనుగోలు చేసేందుకు వినియోగదారులు భయపడుతున్నారు. 20 రోజుల క్రితం వరకు రోజుకు రెండు క్వింటాల్‌కు పైగానే టమాటలు అమ్మే వ్యాపారులు నేడు క్వింటాల్ కూడా అమ్మడం లేదని చెబుతున్నారు. వరదలు తగ్గి కొత్తగా వేసిన పంటలు చేతికందే వరకు ఇదే పరిస్థితులు ఉండవచ్చనని తెలిపారు. కూరగాయల ధరలు కొండెక్కాయి. రెట్టింపు రేట్లు పలుకు తున్నాయి. కొన్నింటి ధరలు ఏకంగా చికెన్‌ను మించి పోతున్నాయి.. ఇటీవల కురిసిన భారీ వర్షాలు పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఒక్కసారిగా దిగుబడి తగ్గడం, డిమాండ్ పెరగడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. ఏది కొందామన్నా కిలోకు వందకు పైనే పలుకుతున్నాయి.. కొన్నయితే ఏకంగా 150 నుంచి 200కు చేరాయి. వారం రోజుల్లనే రేట్లు అమాంతం పెరిగి వినియోగదారులకు చుక్కలు కనబడుతున్నాయి. ఇప్పటికే వర్షాల ధాటికి చితికిపోయిన పేదలను ఈ ధరలు మరింత భయపెడుతున్నాయి. రాష్ట్రం, ఇతర రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కూరగాయల పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. పెద్ద మొత్తంలో తోటలు దెబ్బతిన్నాయి. దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు సైతం తీవ్రంగా నష్టాలపాలవుతున్నారు. మన రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడులో కుండపోతగా కురిసిన వర్షాలతో దిగుమతులు తగ్గిపోయాయి. ముఖ్యంగా మన మార్కెట్‌కు టమాట, ఉల్లిగడ్డల రాక తగ్గిపోవడంతో వీటి రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. ఇటీవల కాలంలో ఇంధన ధరలు సైతం రికార్డు స్థాయికి చేరడంతో వాహన రవాణా చార్జీలు పెరిగి అంతిమంగా కూరగాయల ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి.

ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పులు

ఈ క్రమంలో భద్రతాబలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి. ఉదయం 10.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వెల్లడిరచారు. ఇప్పటివరకు 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 29న నారాయణపూర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు 'మావోయిస్టు దళాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. తాజా ఘటనతో కలిపి ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన ఎదురుకాల్పుల ఘటనల్లో 154 మంది మావోయిస్టులు మరణించారని పోలీసులు వెల్లడిరచారు.

తెలంగాణ విద్యాకమిషన్ ఏర్పాటు

ఛైర్మన్, సభ్యులు రెండేండ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగనున్నారు. విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రి ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి కమిషన్ ఏర్పాటు చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఛైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. కమిషన్ ఛైర్మన్, సభ్యులను త్వరలో నియమించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నట్టు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల స్పష్టం చేశారు. ఇందులో భాగంగా విద్యాకమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాల విలీనం

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో.. బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ తారామతి పేట పంచాయతీలు విలీనం చేస్తూ ఆదేవాలు ఇచ్చింది. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్‌గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో.. మీర్జాగూడ గ్రామపంచాయతీ , తుక్కుగూడ మున్సిపాలిటీలో.. హర్షగూడ గ్రామపంచాయతీ, మేడ్చల్ మున్సిపాలిటీలో.. పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి, గారం మున్సిపాలిటీలో.. బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు, పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాప సింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం అవుతాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనం అవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో.. మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి.

త్వరలోనే కేంద్ర బృందం పర్యటన

కొట్టుకుపోయిన పంటకే కాకుండా.. నీటిలో నానిన పంటకు సైతం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే సాయం చేయాలన్నారు. ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షాలు ఇద్దరు సీఎంలతో మాట్లాడాలన్నారు. నష్టం తీరును అంచనా వేసి కేంద్రం ఆదుకుంటోందని స్పష్టం చేశారు. వరద బాధితులకు బీజేపీ అండగా ఉంటోందన్నారు. బీజేపీ శ్రేణులు సాహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు.

పెన్‌గంగ ప్రాంతంలో మంత్రి శ్రీధర బాబు పర్యటన

కేంద్ర సహకారంతో పరిశ్రమను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్, ఎస్పీ గౌష్ ఆలం, కాంగ్రెస్, భాజపా శ్రేణులు ఉన్నాయి. ఇదిలావుంటే బోథ్ ఎమ్మెల్యే అనిలాజాదవ్ మంగళవారం మండలంలో పర్యటించారు. అర్లి 'టి గ్రామ శివారులో నీటమునిగిన పంటచేలను పరిశీలించారు. ఇందుకోసం వాగుదాటి పంటచేలకు వెళ్లి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీట మునిగిన పంటలకు ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో రైతుల వారీగా పంటలను పరిశీలించి జాబితాను రూపొందించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో తిరిగారు. ప్రజలను పలకరిస్తూ సమస్యలపై ఆరాతీశారు. కప్పర్ల ఎక్స్ రోడ్డు సమీపంలో లోతట్టు వంతెనను పరిశీలించి రాకపోకలు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్బి అధికారులను కోరతామన్నారు. దనోరలో మృతిచెందిన మేకల నారాయణ కుటుంబీకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ నాగయ్యయాదవ్, మాజీ జడ్పీటీసీ సుధాకర్, నాయకులు లస్మన్న, సంజీవరెడ్డి, గోవర్ధన్ యాదవ్, రాకేష్, ఉల్లాస్, నరేందర్, కల్చాప్, గంగయ్య, కపిల్, అఫ్రోజ్, నితిన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

తక్షణ సాయంగా 2వేల కోట్లు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి

మంగళవారం నాడు మహబూబాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... అనంతరం మహబూబాబాద్ జిల్లాలో వాటిల్లిన నష్టాలపై కలెక్టరేట్ లో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో నలుగురు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. దాదాపు 30వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని వెల్లడిరచారు. సహాయచర్యల్లో నిరంతరం పనిచేసిన రెవెన్యూ, పోలీసు సిబ్బందిని అభినందించారు.అధికారుల చర్యలతో ప్రాణనష్టం తగ్గించగలిగాం. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించాం. పంట నష్టం అంచనా వేసి పరిహారం అందజేస్తాం. నష్టపోయిన మూడు తండాలవాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. నష్టంపై కేంద్రానికి నివేదించడానికి నివేదిక తయారు చేయాలి. కేంద్రం దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి. ఆస్తి, ప్రాణ నష్ట పరిశీలనకు ప్రధాని మోదీని ఆహ్వానించాం. తక్షణమే రాష్ట్రానికి రూ.2వేల కోట్లు కేటాయించాలని కోరారు. వర్షం తగ్గినందున బురద తొలగించే పనులు అధికారులు ప్రారంభించాలి. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తే ఇళ్లలోని బురద తొలగించవచ్చు. విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది.. మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎంత ఒత్తిడి ఉన్నా హైడ్రా ఏర్పాటు చేసి ఆక్రమణలను కూల్చేస్తున్నాం అన్నారు. ప్రకృతి ప్రకోపిస్తే ఏం జరుగుతుందో మనం ఇతర రాష్ట్రాల్లో చూస్తున్నాం. చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. ఆక్రమణలకు సహకరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయి. పేదల ప్రాణాలు పోయాక ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ కూర్చోదు. పువ్వాడ ఆక్రమణలు తొలగించాలని హరీశ్‌రావు డిమాండ్ చేయగలరా? ఆక్రమణల తొలగింపునకు హరీశ్‌రావు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తారా? చెరువులను ఆక్రమించిన వారు ఎంతటివారైనా తొలగించాల్సిందే. ఆక్రమణల తొలగింపునకు విధివిధానాలు రూపొందించాలని సీఎం రేవంత్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. హైడ్రా తరహాలో ప్రతి జిల్లాలోనూ ఒక వ్యవస్థను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించారు. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం అని.. చెరువుల ఆక్రమణల పైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆక్రమణలకు పాల్పడినది ఎంతటి వారైనా వదిలి పెట్టబోమని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి. మాజీ మంత్రి ఆక్రమణ వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయనే ఫిర్యాదులు వచ్చాయి. అమెరికాలో జల్సాలో మునిగి తేలుతున్న ఆయన.. ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నడు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా హరీష్ రావు ఖమ్మం పర్యటనకు పోయిండు. ఖమ్మం మాజీ మంత్రి ఆక్రమణల పైన తొలగింపునకు హరీష్ రావు సహకరిస్తారా?అని ప్రశ్నించారు.680 మందికి పునరావాసం కల్పించాం. సీతారామ తండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం. ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను ఒకే ప్రాంతానికి తరలించి అదర్శ కాలనీ నిర్మించాలని కలెక్టర్ కు ఆదేశించాం. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం అందిస్తాం. తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ రాశాం. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధాన మంత్రిని కోరుతున్నాం. దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి. వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్‌ను తయారు చేసుకోవాలి. వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని అన్నారు.రదలు వచ్చినప్పుడు కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా పరామర్శకు వచ్చారా..? మాసాయిపేటలో పసిపిల్లలు చనిపోతే కేసీఆర్ పరామర్శించలేదు. హైదరాబాద్ శివారులో పశు వైద్యురాలిని హత్యచేస్తే వెళ్లి చూడలేదు. మానవత్వం లేని మనిషి కేసీఆర్. ప్రతిపక్ష నేత ఎక్కడున్నాడు? ఎందుకు మాట్లాడటం లేదు? స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు.

ఆక్రమణల వల్లే వరదల విపత్తు

మొదటిపేజీ తరువాయి

అమెరికా పోయి కూర్చున్నోడు తలకాయ లేకుండా మాట్లాడుతుందని విమర్శించారు. ఇప్పటికే ప్రధానమంత్రికి లేఖ ద్వారా జరిగిన నష్టాన్ని వివరించానని రేవంత్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి న్యాయం చేయాలని ప్రధాని మోదీని వెళ్లి కలుస్తానన్నారు. అనుక్షణం ఈ రాష్ట్ర ప్రజలను కాపాడుకునేందుకు కష్టపడుతున్నామన్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గ్రామాలకు ప్రత్యేక బృందాలను పంపుతున్నామని రేవంత్ తెలిపారు. శానిటేషన్ దగ్గర నుంచి ప్రతి ఒక్క కుటుంబం తిరిగి కోలుకునే వరకూ అండగా నిలబడతామని వెల్లడిరచారు. పక్క రాష్ట్రంతో పోల్చి చూస్తే మనం చాలా మెరుగ్గా పని చేస్తామని రేవంత్ తెలిపారు. విపత్తు నుంచి ప్రజలు కాపాడుకునేందుకు అవసరమైన అన్ని రకాల వ్యవస్థలను అప్రమత్తం చేసి ఉంచామన్నారు. పనికి మాలినోడు.. తలకాయ లేనోడు అమెరికాలో కూర్చొని ఏదో మాట్లాడుతున్నాడని విమర్శించారు. హైదరాబాద్‌లో వ్యవస్థలను చక్కదిద్దేందుకు ప్రణాళికా బద్ధమైన కృషి జరుగుతుందన్నారు. హైడ్రా ఆగదని.. ముందుకెళుతుందన్నారు. హైదరాబాద్ పట్టణాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. నిపుణులు.. అనుభవజ్ఞులు.. ఇంజనీర్లతో మాట్లాడుతున్నామన్నారు. తప్పనిసరిగా హైదరాబాద్‌ను మార్చి చూపిస్తామని రేవంత్ తెలిపారు.

విమర్శలు చేస్తున్న హరీష్ రావు తమ పార్ట ఈనాయకుడు పువ్వాడ ఆక్రమించిన చెరవుల కబ్జాలపై మాట్లాడాలన్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్ ప్రకారం ఆక్రమణలు గుర్తించి కూల్చేస్తామని ఈ సందర్భంగా సిఎం హెచ్చరించారు. ఆక్రమణల వల్లే ఖమ్మంలో భారీగా వరదలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో చర్చిస్తామని చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడిరచారు. 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 42 సెం.మీ వర్షం పడిరదన్నారు. ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణ నష్టం తగ్గిందని వివరించారు.వరదలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. భారాస నేత పువ్వాడ ఆక్రమణలపై హరీశ్ స్పందించాలని వ్యాఖ్యానించారు. ఆక్రమించిన స్థలంలో పువ్వాడ ఆస్పత్రి కట్టారని.. వాటిని తొలగించాలని ఆయనకు హరీశ్ చెప్పాలని సూచించారు. వరద సాయం కోసం కేంద్రానికి లేఖ రాసినట్లు సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం ప్రకటించినట్లు చెప్పారు. ఇదిలా ఉంటే.. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 10వేలు ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజు పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చిట్ చాట్‌లో భాగంగా ఈ ప్రకటన చేశారు.

వరద నష్టాలను అంచనా వేయండి

సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ఇప్పటికీ అనేక జిల్లాల్లో వరదలు, వానలు తగ్గుముఖం పట్టలేదని అన్నారు. జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయడానికి సంబంధిత శాఖల బృందాలను క్షేత్ర స్థాయికి పంపి, తగు జీపీఎస్ కోఆర్డినెట్ లతో సహా సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ప్రతీ జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలు వెంటనే సమర్పించాలని అన్నారు. ఈ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సీఎండీ ముషారాఫ్ అలీ, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి లు కూడా పాల్గొన్నారు.

డిండిలో చిక్కుకున్న చెంచులను కాపాడిన సిబ్బంది

రెస్క్యూ ఆపరేషన్‌లో చురుకుగా పనిచేసిన పోలీసులు

పోలీసుల పనితీరును అభినందించిన డిజిపి జితేందర్

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలను వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి. అనేక ప్రాంత ప్రజలు వరదల్లో చిక్కుకుని తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నదీ తీర ప్రాంతలోని ప్రజలు అవస్థలు వర్ణనాతీతం. బాధితుల సహాయార్థం పోలీసులు సైతం రంగంలోకి దిగారు. తాజాగా డిరడీ నది నీటిలో చిక్కుకున్న 10 మంది చెంచు గిరిజనులను నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీసులు రక్షించారు. నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీసులను రాష్ట్ర డిజిపి జితేందర్ అభినందించారు. డిరడీ మండలంలోని గోనెబోయినపల్లి గ్రామానికి చెందిన 10 మంది చెంచు గిరిజనులను, డిరడీ నది పెరుగుతున్న వరద నీటిలో చిక్కుకుపోయిన వారిని విజయవంతంగా రక్షించారు. డిరడీ మండలంలోని గోనమోని పల్లి గ్రామానికి చెందిన గిరిజనులు భారీ వర్షాల కారణంగా నీటి మట్టం పెరగడంతో డిరడీ కత్వ వద్ద చిక్కుకుపోయారు. ఈ విషయం తెలిసిన అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. మత్స్యకారులు, పడవల సాయంతో.. వరదలో చిక్కుకున్న బాధితులను సురక్షితం ప్రాంతానికి తీసుకుని వచ్చారు. బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించి, అవసరమైన వైద్య సహాయం మరియు సహాయక సామగ్రి అందించారు. ప్రతి పౌరుడి భద్రత కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయని అధికారులను ప్రశంసిస్తున్నారు. వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం తక్కువ మట్టం ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలనీ సూచిస్తున్నారు.

బిఆర్ఎస్ బురద రాజకీయాలు దారుణం

కేంద్రం పెద్దమనసుతో రాష్ట్రానికి నిధులు విడుదల చేయాలని సంపత్ కుమార్ కోరారు. మంగళవారం గాంధీభవన్‌లో సంపత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మరొకసారి ఏఐసీసీ కార్యదర్శిగా తనకు అవకాశం ఇచ్చినందుకు అగ్రనాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 11 ఏళ్లుగా భారతదేశ మూల సూత్రాలకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని విమర్శలు చేశారు, మోదీ నియంతృత్వ చర్యలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ఎలాంటి కార్యాచరణ చేపట్టాలనే విషయంపై సుదీర్ఘ చర్చ జరిగిందని చెప్పారు. ఆరునెలలకు ఒకసారి రాష్ట్ర రాజకీయాలపై సమీక్ష చేస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని సంపత్ కుమార్ తెలిపారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతం దిశగా విప్లవాత్మక మార్పులు చేపట్టినట్లు సంపత్ కుమార్ వెల్లడిరచారు. ఏఐసీసీ కమిటీలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఏఐసీసీ కార్యాలయంలో ఈరోజు(మంగళవారం) సమావేశం జరిగిందని చెప్పారు. కొత్తగా ఎన్నికైన ఏఐసీసీ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీల సమావేశం జరిగిందని... ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై చర్చించినట్లు వివరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత ముమ్మరంగా ప్రజలకు చేరువ చేసి రాహుల్ గాంధీని ప్రధానిని చేసే దిశగా తమ కార్యాచరణ ఉండబోతుందని సంపత్ కుమార్ స్పష్టం చేశారు. ఇదిలావుంటే భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలమయ్యిందని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ వున్నారని ప్రశ్నించారు. ప్రజలకు భరోసా ఇస్తూ సర్కార్‌కు సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉండగా, కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని మండిపడ్డారు. ప్రతిపక్ష పాత్ర పోషించకుంటే ఎలా ? అంటూ నిలదీశారు. రాజకీయాలను పక్కన పెట్టి సాయం చెయ్యాల్సిన సోయి లేదా అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ఏ ఫామ్ హౌస్‌లో పడుకున్నారో ప్రజలు తెలుసుకునే పనిలో ఉన్నారన్నారు. మొన్నటి వరకు కవిత బెయిల్ కోసం కష్టపడ్డారు తండ్రి ఫామ్ హౌస్‌లో ఉంటే కేటీఆర్ ఇగ్లాండ్‌లో రిలాక్స్ అవుతున్నడు. ఇంగ్లాండ్‌లో విహార యాత్రలో ఉండి సోషల్ మీడియాలో ట్వీట్ చేస్తున్నారు. కేటీఆర్ సోషల్ రెస్పాన్సబులిటీ మరిచి సోషల్ ట్వీట్‌లు పెడుతున్నారు' అంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ వరద బాధితులను ఆదుకోడానికి రోడ్డు మార్గంలో వెళ్లి పర్యటిస్తున్నారని అన్నారు. నాలుగు రోజులుగా సీఎం, మంత్రులు వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. కేటీఆర్‌కు హెలికాప్టర్‌ల సోకులు తప్ప మరేం లేదని విమర్శించారు. పసలేని ట్వీట్లు పెడ్తూ కేటీఆర్ విమర్శలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు వరద సాయం చేస్తానని చెప్పి అన్ని ఎగొట్టారన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా కట్టకుండా రైతులను మోసం చేసిన మొనగాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రాజ్ భవన్ ముందున్న ఎంఎస్ మక్తా నీట మునిగిన కేసీఆర్ గడపదాటి బయటికి రాలేదన్నారు. కేంద్రంతో కూడా సీఎం రేవంత్ మాట్లాడి ఆర్థిక సాయం కోరారని తెలిపారు. కొన్ని పేపర్లో అడ్డ గోలుగా వార్తలు రాస్తున్నారని... వాస్తవాలకు దూరంగా వార్తలు వస్తున్నాయన్నారు. ఎపీలో జగన్‌కు 11 సీట్లు మాత్రమే వచ్చాయని.. అయినా జగన్ ప్రజల్లో ఉన్నారన్నారు. ఇక్కడ కేసీఆర్‌కు 39 సీట్లు వచ్చినా.. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమై ఉన్నారన్నారు. ఇంత విపత్తు వచ్చినా కేసీఆర్, కేటీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సంపాదించుకున్న సొమ్ముని దాచుకునే పనిలో బీఆర్ఎస్ నేతలున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరు పనిచేయాలని తెలిపారు. సర్కార్‌కు సపోర్ట్ చేయాలన్నారు. హైడ్రా న్యాయంగా పనిచేస్తుంది. హైడ్రాకు మేము పూర్తి సపోర్ట్ చేస్తున్నాం' అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల్లో భారీ నష్టం

వరద బాధితులకు సహాయం చేసేందుకే తాము ఇక్కడికి వచ్చామన్నారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులు ఉండి కూడా జిల్లా ప్రజలను కాపాడలేక పోయారని హరీష్ రావు విమర్శించారు. పాలనపై పట్టుకోల్పోయిన సీఎం.. ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ నష్టం జరిగిందన్నారు. కట్టు బట్టలు తప్ప తమవద్ద ఏమీ లేవని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు తెలిపారు. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోల్పోయిన వస్తువులకు ర

ఆక్రమణలతోనే కోదాడ... అతలాకుతలం

- కబ్జా కోరల్లో కోదాడ పెద్ద చెరువులు
- ఆక్రమణలకు గురైన కోదాడ పెద్ద చెరువు, శ్రీరంగాపురం చెరువు, ఎర్రగుంట చెరువు
- చెరువులు, కాల్వల ఆక్రమణతో పట్టణాన్ని చుట్టుముట్టిన వరద
- అన్ని జిల్లాలలో హైడ్రా లాంటి చట్టం రావాలంటూ వినతులు
- హైడ్రా వస్తేనే కోదాడ చెరువులు బతుకుతాయంటూ సోషల్ మీడియాలో పోస్టులు



కోదాడ, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్): అనగనగా ఒక ఊరు... ఆ ఊర్లో ఒక చెరువుండేది... వందల ఎకరాలలో విస్తరించి ఉండేది. ఆ చెరువు దాహార్తిని తీర్చేందుకు, వ్యవసాయానికి ఆ నీటిని వినియోగించే వాళ్లం... అంటూ భవిష్యత్తులో భావి తరాలకు మన చుట్టే కనుమరుగవుతున్న చెరువుల గురించి కథలుగా చెప్పుకునే పరిస్థి వచ్చేలా ఉంది. వందల ఎకరాల విస్తీర్ణంలో సాగునీరు, తాగునీరు అందించి జల కళ ఉట్టిపడిన చెరువులు కాస్తా చిన్న కుంటలుగా, ఇంటి ముందు తవ్వుకునే సంపు గుంతలుగా మిగిలి పోతున్నా యంటే ఏ విధంగా చెరువులను చెరబడుతున్నారో అర్థం అవుతుంది. అందుకే భావి తరాలకు నీటి సంపద అనేది కనిపించకుండా పోయే ప్రమాదం లేక పోలేదు అని మేధావులు ఇప్పటికే చెబుతున్నారు

మాయవుతున్న కోదాడ చెరువు... కోదాడ పెద్ద చెరువు 720 ఎకరాల విస్తీర్ణంతో ఉండాల్సిన పెద్ద చెరువు నేడు 400 ఎకరాలకు తగ్గిందంటే ఏ మేరకు ఆక్రమణకు గురువుతుందో ఇట్టే అర్థమవు తోంది. పెద్దచెరువు ఆక్రమణల పై పలు ఫిర్యాదులు రావడంతో 2007లో నాటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ రిజ్వీ పూర్తి స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సర్వే చేయించారు. చెరువు ఎన్టీఎల్, బఫర్ జోన్ ఎక్కడ వరకు ఉంది అని నిర్ధారించారు. ఈ రిపోర్టు ప్రకారం కోదాడ పట్టణం వైపు 26 భారీ నిర్మాణాలు ఎన్టీఎల్లో ఉన్నాయని, మరో 78 మంది ఆక్రమించి ఇళ్లు కట్టుకున్నారని, రామిరెడ్డిపాలెం, ఖానాపురం, వెంకట్రాంపురం వైపు వందల ఎకరాల శిఖం ఆక్రమణకు గురైందని. నిర్ధారించారు. దీనిపై అప్పటి కలెక్టర్ రిజ్వీ చర్యలు తీసుకోవాలనుకునే లోపే బదిలీపై వెళ్లారు.. ఆ తరువాత వచ్చిన అధికారులు దీన్ని పట్టించుకోలేదు. పెద్ద చెరువు శిఖంలో పలు మునక పట్టాలు ఉన్నాయి.. ఈ మునక పట్టాలే ఆక్రమణలదారులకు వరంగా మారాయి. చెరువు ఎన్టీఎల్ (ఫుల్ట్యాంక్ లెవల్)లో ఎలాంటి నిర్మాణాలు చేయ వద్దు. కానీ ఈ పట్టాలను అడ్డుపెట్టుకొని విక్రయి స్తూ భవన నిర్మాణాలు చేపట్టారు. కొందరు క్రయవిక్రయాలు జరిపారు. కోదాడ పెద్దచెరువు ఆక్రమణలను నిరోధించకుండా చెరువు కట్టను ట్యాంక్ బండ్ గా మారుస్తామని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం గమనించదగ్గ విషయం. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ సగం వరకు పనులను చేసి మధ్యలోనే వదిలేశాడు. కొత్త ప్రభుత్వం వచ్చాక చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా మార్చడానికి రూ.8 కోట్లు మంజూరు చేసింది. పనులకు శంకుస్థాపనలు కూడా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందింది రిజ్వీ రిపోర్టును బయటకు తీసి పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి హైడ్రా తరహాలో చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

ఎర్రగుంట చెరువు... కోదాడలోని ఎర్రకుంట చెరువు నిండిన తర్వత కాల్వ కొండ కోదాడ పెద్ద చెరువు లోకి నీరు వస్తాయి. ప్రస్తుతం ఆ కాలువ మొత్తం మురికికుపంగా మారింది. అంతేకాకుండా అక్రమ కట్టడాలతో పలుచోట్ల కబ్జాకు గురైంది. పశువుల కళేబరాలు వేస్తూ, డ్రైనేజీ నీరు రావడంతో కోదాడలో మరో మూసి లా తయారయింది. ఎర్రగుంట చెరువు సగం వరకు కబ్జా వలలో చిక్కుకుంది. పూర్వీకులు గాంధీనగర్, అంబేద్కర్ నగర్ కాలనీవాసుల తాగునీటి అవసరాల కోసం 48.30 కుంటల విస్తీర్ణంతో ఎర్రకుంట చెరువు నిర్మించుకున్నారు. చెరువులో నీళ్లుంటేనే ఈ ప్రాంతంలో ఇళ్లల్లోని బావుల్లో, బోర్లలో నీళ్లుండేవి. కొందరు ఎక్సాల్ పట్టా పేరుతో పొలం చేసుకున్నట్లు చేసుకొని మట్టిపోసి ప్లాట్లుగా మార్చి అమ్ముకుం టున్నట్లు సమాచారం. ఇప్పటికే ఎర్రకుంట చెరువు సగానికి పైగా కబ్జాకు గురైందని స్థానికులు చెబుతున్నారు. ఎవరూ పట్టించుకోక పోవడంతో అది కాలగర్భంలో కలిసిపో యింది. ఈ క్రమంలోనే చెరువు కట్ట రోజురోజుకు మాయమవుతోంది. ఇప్ప టికైనా అధికారులు చెరువును సర్వే చేయించి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు..

శ్రీరంగాపురం చెరువు పరిస్థితి ఇదే... కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో 30 ఎకరాల విస్తీర్ణంలో సాగిచెరువు ఉండేది.గ్రామ రైతులు వ్యవసాయానికి ఈ చెరువు నీటినే ఉపయోగించేవారని చెబుతున్నారు . కాగా సర్వే నెంబర్లు 753,755,756, 757,758 లతో పాటు 552,553లలో సుమారు 30 ఎకరాల లో సాగిచెరువు ఉంది. సాగర్ కాల్వ రావడంతో ఈ చెరువు ప్రాధాన్యత తగ్గిపోయింది. దీంతో పాటు చెరువు కింద ఉన్న వ్యవసాయ భూములు కూడా ప్లాట్లుగా మారడంతో చెరువు అవసరం లేకుండా పోయింది. ఇదే అదునుగా చెరువు మొత్తం అక్రమార్కులు కబ్జా చేశారు. దీంతో ప్రభుత్వానికి కోట్లల్లో నష్టం వాటిల్లింది. ఈ చెరువు ఆక్రమణకు తెరలేపిన వీరు ముందు కట్టకు గండిపెట్టారు. దీంతో చెరువు నీరు నీలువ ఉండకుండా కిందికి పోయేది. ఆ తర్వాత నెమ్మదిగా చెరువు కట్ట, అలుగు, తూములను మాయం చేశారు. దీంతో చెరువు భూమి పూర్తిగా తేలిపోయింది. ఈ తంతు జరుగుతున్న సమయం లో కొందరు.. అధికారులకు ఫిర్యాదు చేశారు. దీన్ని సర్వే చేయాలని ఆదేశించారు. కానీ ఆక్రమణలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారనే ఆరోపణలో సదరు వ్యక్తులే కీలకంగా ఉండడంతో విచారణ అటకెక్కింది. దీంతో విసుగుపుట్టిన గ్రామ స్తులు ఆ విషయాన్ని వదిలేశారు. పట్టా భూమిగా చూపి సదరు వ్యక్తులు దర్జాగా అనుభవిస్తున్నారు. అధికారులు స్పందించి సాగి చెరువు హద్దులను నిర్ణయించి చెరువులను కాపాడాలని కోరుతున్నారు. చెరువులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు జరిపి ప్రభుత్వ ఆదాయాలకు గండికొడుతున్న భూ బకాసు రులకు సరైన గుణపాఠం హైడ్రాతోనే సాధ్యమవుతుం దని, కేవలం హైదరాబాద్ క పరిమితం చేసిన హైడ్రాను జిల్లా, నియోజకవర్గ ,మండల కేంద్రాలకు విస్తరించాలని ప్రజల నుండి విజ్ఞప్తులు భారీ స్థాయిలో వస్తున్నాయి. చూడాలి మరి ప్రభుత్వం హైడ్రాను అన్ని జిల్లాలకు విస్తరిస్తుందో, లేక హైదరాబాద్ కే పరిమితం చేస్తుందో..

తమ్మర వాగునే ఆక్రమించారు...
కోదాడ పెద్ద చెరువు అలుగు నీరు తమ్మర వాగు నుండి కిందకు వెళుతుంది. కోదాడ నుంచి ఖమ్మం వెళ్లే దారిలో వంతెన వద్ద ఇటీవల వెంచర్ ఏర్పాటు చేసిన వారు వంతెన ఖానాలను సగం వరకు మూసి ఆక్రమించారు. దీంతో వరద నీరు వంతెన పైనుంచి ప్రవహించి కింద ఉన్న షిర్డీ సాయి కాలనీలోకి వచ్చింది. వంతెన ఖానాలను పూడ్చిన వెంచర్ కూడా వరద నీటిలో మునిగింది. షిర్డీ కాలనీలో కూడా వాగు ఇరువైపుల ఆక్రమణలు జరగడంతో నీరు ఇళ్లల్లోకి చేరినట్లు పలువురు అంటున్నారు.

వరద తీవ్రతతో హైడ్రా పై పెరుగుతున్న డిమాండ్...
కోదాడ పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. అన్ని విధాలుగా అన్ని రంగాలలో పట్టణం వ్యాపారాలు చేసేందుకు ఇతర ప్రాంతాల నుండి వ్యాపారస్తులు కోదాడ ని ఎంచుకుం టారు. ఎందుకంటే కోదాడ చాలా సేఫ్టీ ప్లేస్‌గా ఉంటుందని వారు అభిప్రాయపడేవారు. కానీ శనివారం కురిసిన వర్షానికి పట్టణాన్ని చుట్టుముట్టిన వరదను చూసి అందరూ భయభ్రాం తులకు గురయ్యారు. ఎన్నడూ లేనంత వరద ఎప్పుడూ చూడ నంత వర్షం ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేసింది. ఇంతవరకు ఎక్కడి నుంచి వచ్చింది అంటూ ప్రజలు తలలు పట్టుకు న్నారు. కారణం ఉంది ఇందులో అధికారులు ప్రజల తప్పిదం స్పష్టంగా కనిపిస్తుంది. పట్టణంలో డ్రైనేజీలను ఆక్రమించి కట్టడాలు జరిపారు. చెరువు శిఖం భూములను కబ్జా చేసి పెద్ద పెద్ద భవంతులను కట్టిన అధికారులు చూసి చూడనట్లు వదిలేశారు. మరి పడ్డ వర్షపు నీరు ఎటు వెళ్ళాలి. పట్టణాల ను చుట్టకుండా ఎందుకు ఉంటుంది. ఇది కేవలం హెచ్చరిక మాత్రమే, ఇప్పటికైనా అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలి. అక్రమంగా నిర్మాణాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, అందుకే కోదాడకు హైడ్రా రావాలంటు సోషల్ మీడియా వేదికగా ప్రజలు ముక్తకంఠంతో గొంతు విప్పుతున్నారు.

బురదలోనే తిరుగుతూ..జెసిబిపై చంద్రబాబు

ప్రజలను ఓదారుస్తూ...సహాయక చర్యల పర్యవేక్షణ

అమరావతి:నాలుగున్నర గంటల పాటు వరద ప్రభావిత ప్రాంతా ల్లో సీఎం చంద్రబాబు విస్తృతం గా పర్యటిస్తున్నారు. వాహనాలు వెళ్లలేని ప్రాంతాలకు జేసీబీల ద్వారా బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి కష్టాలను సీఎం చంద్రబాబు తెలుసుకున్నారు. భవానీపురం నుంచి సితార సెంటర్, కబేళా సెంటర్, జక్కంపూడి, వాంబే కాలనీ, అంబాపురం, కండ్రిక, నున్నా ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. వరద బాధిత ప్రాంతాల్లో అందుతున్న సాయా న్ని పర్యవేక్షించి, ప్రజలకు ముఖ్య మంత్రి చంద్రబాబు ధైర్యం చెప్పా రు. దాదాపు 22 కి.మీ మేర జేసీబీపైనే ముఖ్యమంత్రి చంద్ర బాబు ప్రయాణించారు. కష్టాల్లో ఉన్నవారిని వదిలేయలేదు.. నేను న్నానంటూ సిఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. వరదైనా.. బురదైనా తడపడలేదు. తన ప్రజలు పడుతున్న కష్టాలను చూసి చలించి పోయారు. కాన్వా య్‌ని సైతం పక్కన పెట్టేసి.. నేరుగా బురద నీటిలోకి దిగి మరీ ప్రజల వద్దకు వెళ్లారు. సీఎం అంటే ఇలా ఉండాలని నిరూపించారు చంద్రబాబు. భారీ వర్షాల నేపథ్యంలో ఉప్పొంగిన వరదలకు విజయవాడ విలవిల్లా డిపోయింది. వరదల్లో చిక్కుకుని విజయవాడ సహా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. కూ డు, గూడు, గుడ్డ.. సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. బాధిత ప్రజలు అధైర్య పడొద్దని ఆసరాగా నిలిచారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRT DISTRICT AT: KUSHAIGUDA

O.S.NO. 847 OF 2024
BETWEEN:
SRI. KODOORU SUDARSHAN REDDY And others
...PLAINTIFFS
AND
THE TAHSILDAR And another
...DEFENDANTS
To,
ALL CONCERN
...DEFENDANTS

NOTICE
Please take notice that the Plaintiff had filed the above suit for Declaration to declare them as Legal heir of Late Smt.Kodooru Ester Rani against all concern.
Hence make it convenient to appear either personally or through authorized counsel on 20.09.2024 for making any objections or otherwise the matter will be adjudicated in due process of law.

[BY ORDER OF THE COURT]
ADVOCATE
MUPPU RAVINDER REDDY

వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసి యంత్రాంగం అప్రమత్తమై ఉండాలి

అధికారులతో సమీక్ష నిర్వహించిన జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

హైదరాబాద్, (నినాదం న్యూస్) : వర్ష కాలం నేప థ్యంలో మంగళవారం తార్నాక లోని క్యాంపు కార్యా లయంలో జీహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూ టీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు టీ టీ యు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతే మోతే శోభన్ రెడ్డి ఈ సమీక్షలో తార్నాక డివిజన్ లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, వర్ష సూచనల కారణంగా ఈ సమయంలో రోడ్లపైన ఎలాంటి తవ్వకాలు చేపట్టకూడదని ఆదేశించారు, సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం ఫాగ్గింగ్ మరియు స్ప్రేయింగ్ ను మరింత వేగంగా చేపట్టాలని సూచించారు. ఇల్ల నుంచి సేకరించిన చెత్తను జివిపి పాయింట్ వద్ద నుంచి త్వరగా తరలించి, దోమలతో రోగాలు రాకుం డా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ తీగలు మరియు వీధి దీపాలు చెట్లను కప్పేయకుండా సాయం త్రం వేళలో వెలుగులు ఉండేలా చూడాలని. అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వారికి సుర క్షిత ప్రాంతాలను తరలించాలని అధికారులను ఆదేశిం చారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల్ని సైతం ఎప్పటికప్పుడు పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ డి ఈ వెంకటేష్, ఇంజ నీరింగ్ డివిజనల్ ఇంజనీర్ సువర్ణ, ఏ ఈ వెను, ఎన్వ మొలజీ రాజశేఖర్, స్ఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు

ఇంతటి విపత్తు మునుపు చూడలేదు

ఆహార పంపిణీ చేసిన చినజీయర్ స్వామి

విజయవాడ: విజయవాడ నగరానికి ఇంతటి ప్రకృతి విపత్తు ఎప్పుడూ రాలేదని త్రిదండి చినజీయర్ స్వామి అన్నారు. వరద బాధితులను ఆదుకోవడంలో ఏపీ ప్రభుత్వం అద్భుత కృషి చేస్తోందన్నారు. భవానీపురంలో వరద బాధితులకు ఆయన ఆహారం పంపిణీ చేశారు. ప్రజలు నిర్మాణం చేసుకునే నివాసాలు నది, కాలువలు ప్రవహించే మార్గాలకు అడ్డుగా ఉంటే ఇలాంటిదే జరుగుతుందన్నారు. వరద వల్ల ఇబ్బంది పడుతున్న వారికి ఓదార్పు ఇస్తే వారి మనసు శాంతి పడుతుం దన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు రాకుండా ఉండా లంటే.. నీరు వెళ్లే మార్గాలను మూసివేసి నిర్మాణాలు చేపట్టే వారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

బాధిత కుటుంబాలకు పంపిణీ చేసిన ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్03(నినాదం): కాల్వశ్రీరాంపూర్ మండలంలో వరదలో కొట్టుకు పోయి మృతి చెందిన ఇరువురి కుటుంబ సభ్యులను మంగళవారం పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయ రమణరావు పరామర్శించారు. మీర్జంపేట కారోబార్ చెప్యాల పవన్, భేతిగల్ కు చెందిన గోస్కుల కుమార్ వరదలో కొట్టుకు పోయి మృతి చెందిన సంగతి తెల్సిందే. వీరిద్దరి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున రూ. 5లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియో చెక్కులను ఎంపీ, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వరద ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు, సందర్శిస్తున్నారన్నారు. స్వయంగా బాధితులను కలిసి సమస్యలు తెలుసుకుంటున్నారని తెలిపారు.వరద తాకిడికి ఖమ్మం జిల్లా అతలాకుతుల మైతే మంత్రులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి అక్కడే ఉండి సమస్యలను తెలుసుకుంటున్నారన్నారు. వరదల విపత్తుకు ప్రాణాలు నష్టపోతే గత ప్రభుత్వంలో రూ. నాలుగు లక్షలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. ఐదు లక్షల కు పెంచింది అన్నారు. బీఆర్ఎస్ వరదను రాజకీయం చేస్తుంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల అధికారంలో ఉండగా పంటలు నష్టపోయిన ప్రాణాలు పోయిన ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వలేద న్నారు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయ భూములలో ఇసుక మేటలు వేసిన పొలాలు, పత్తి పంటకు నష్టం జరిగితే వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే చేయించి ఎకరాకు పదివేల ఆర్థిక సహాయం ఇవ్వనున్నట్లు తెలిపారు.

పెద్దపల్లిలో వాహన తనిఖీలు

నెంబర్‌లేని 50 ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్

పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 03 (నినాదం): పెద్దపల్లి పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్న ద్విచక్ర వాహనాలకు ట్రాఫిక్ పోలీసులు కళ్లెం వేశారు.పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో మంగళవారం ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. సివిల్, ట్రాఫిక్ పోలీసులు రెండు గ్రూపులుగా ఏర్పడి నెంబర్ లేని 50 ద్విచక్ర వాహనాలను గుర్తించారు. సరైన పత్రాలు లేని వాహనాలను అదుపులోకి తీసుకున్నారు.నెంబర్ లేకుండా, సరైన పత్రాలు లేకుండే తిరిగే ద్విచక్ర వాహనాలతో ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే వాటిని గుర్తించడం అసాధ్యమని ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ వాహనాదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు ఉండి కూడా వాటిని తొలగించి పత్రాలు లేకుండా గుర్తించిన వాహనాలకు నెంబర్ ప్లేట్లను అమర్చారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్,ఏఎస్ఐ రామస్వామి,సిబ్బంది మహేందర్,శ్రీనివాస్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలి

రాష్ట్రానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచన

హైదరాబాద్: రాష్ట్రప్రభుత్వం వద్ద ఉన్న ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. యుటిలైజేషన్ నిధులపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు ఎలాంటి రిపోర్ట్ విడుదల చేయలేదని చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్ కింద రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ. 1300 కోట్లకు పైగా నిధులు ఉన్నాయని తెలిపారు. మరో రూ. 200 కోట్లు యూసీ నిధులున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి నివేదిక సమర్పిస్తే కేంద్ర ప్రభుత్వం దానికి తగిన నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు. వరదల్లో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 3లక్షలు వస్తాయని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ. 5లక్షల్లో కేంద్రం ఇచ్చే రూ. 3లక్షలు కలుపుకొని ఇస్తారా? లేదా? రాష్ట్ర ప్రభుత్వమే రూ. 5లక్షలు ఇస్తోందా? అనే విషయంపై క్లారిటీ లేదని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి.. వారం రోజుల కంటే ఎక్కువ రోజులు ఉంటే రూ. 16వేలు, వారం లోపుల ఆస్పత్రిలో ఉంటే రూ. 4 వేలను ఆస్పత్రి ఖర్చులకు కేంద్రం ఇస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంటు వ్యాధులు సోకకుండా మెడిసిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ఉత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శలు చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. 1948లో నిజాం లొంగిపోయిన రోజు... గణెశిష్ నిమజ్జనం ఒకేరోజు జరిగిందని చెప్పారు. మళ్లీ 75ఏళ్ల తర్వాత ఇది రిపేట్ అవ్వడం సంతోషమని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

'మంకీపాక్స్'తో జాగ్రత్తగా ఉండాలి

అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ మల్లా దేవి వినయ

హైదరాబాద్, (నినాదం న్యూస్): మంకీపాక్స్‌తో జాగ్రత్తగా ఉండాలని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) జనరల్ ఫిజిషియన్ డాక్టర్ మల్లా దేవి వినయ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మంకీపాక్స్ వ్యాప్తిని దృష్టిలో పెట్టుకొని ఒక ప్రకటన విడుదల చేశారు. మంకీపాక్స్ ను ఇప్పుడు ఎంపాక్స్ అంటున్నారని పేర్కొన్నారు. ఇది ఎంపాక్స్ వైరస్ వల్ల కలిగే వైరల్ జూనోటిక్ ఇన్‌ఫెక్షన్ అన్నారు. ఇది మశూచి వలే దద్దు ర్లు కలిగి ఉంటుందన్నారు. వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాప్తి చెందు తుందని తెలిపారు. మరణాలు తక్కువగా ఉన్నాయని, కానీ చిన్న పిల్లలు, గర్భిణులు, రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వారి లో తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. జంతువు నుంచి మని షికి.. ఇది సోకిన జంతువుల శరీర ద్రవాలు ఇతరత్రా ద్వారా సోకుతుందన్నారు. ఇక మనిషి నుంచి మనిషికి పుండ్లు, స్కాబ్స్, శరీర ద్రవాలు, శ్వాసకోశ స్రావాల ద్వారా అంటుకుంటుందని తెలిపారు. ఒక వ్యక్తికి ఈ వైరస్ సోకిన తర్వాత లక్షణాలు కనిపించడానికి సాధారణంగా 5 నుంచి 13 రోజులు పడు తుందని పేర్కొన్నారు. అయితే, కొన్నిసార్లు 4 రోజులకు తగ్గవ చ్చని, లేదా 21 రోజులకు పెరగవచ్చని తెలిపారు. ఈ సమ యం వ్యాధి తీవ్రతపై ఆధారపడి ఉంటుందన్నారు. జ్వరం, తల నొప్పి, గొంతు నొప్పి, వెన్నునొప్పి, అలసట ఒకటి నుంచి ఐదు రోజులు ఉంటుందని తెలిపారు. సాధారణంగా దద్దుర్లు నొప్పి తో కూడి ఉంటాయన్నారు. ఇవి సాధారణ లక్షణాలు కనిపిం చడానికి ఒకట్రెండు రోజుల ముందు గానీ, తర్వాత గానీ కనిపిస్తాయన్నారు. ఈ దద్దుర్లు రెండు మూడు వారాలు ఉంటా యన్నారు. వివిధ దశలలో (మాక్యుల్స్, పాప్యుల్స్, వెసికల్స్, సుడా-పుస్తుల్స్, క్రస్ట్స్) అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కొంతమంది రోగులలో ప్రాక్టిటిస్, కంటి సమస్యలు, నరాల సంబంధిత లక్షణాలు కూడా కనిపిస్తాయని పేర్కొన్నారు. మంకీ పాక్స్ చికిత్సకు నొప్పి నివారణ మందులు, మూత్రం సాఫీగా ఉండేందుకు సహాయపడే మందులు, ప్రాక్టిటిస్ కోసం టాపికల్ లిడోకైన్, సిట్జ్ బాత్‌లు వాడాలన్నారు. టెకోవిరిమాట్, సిడోఫో విర్, బ్రిసిడోఫోవిర్ తదితర మందులు తీవ్రమైన కేసులలో వాడాలని తెలిపారు. అవి.. రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వారు, చర్మ సమస్యలు, గర్భవతులు, పాలిచ్చే స్త్రీలు, 18 సంవ త్సరాల కంటే తక్కువ వయస్సు గల వ్యక్తులు, కళ్ళు వ్యాధులు, దీర్ఘకాలిక, ప్రాణాపాయంతో ఉన్న ఎంపాక్స్ లక్షణాలు ఉన్న రోగులు అన్నారు. ఆరోగ్య సంరక్షణ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ) ఇవ్వాలన్నారు. చర్మంపై ఉన్న గాయాలను కవర్ చేసుకోవాలన్నారు. వ్యక్తిగత వస్తువులను పంచుకోవడం మానుకోవాలని, ఫేస్‌మాస్క్‌లను ధరించాలని కోరారు. రోగికి ఇతరులతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రత్యేకంగా ఉంచాలన్నారు. ఇలా రెండు నుంచి మూడు వారాలు ఉంచా లన్నారు. అనంతరం ఐసోలేషన్ నుంచి బయటకు రావచ్చని తెలిపారు. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

బురద రాజకీయాలు తగునా !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరదలు అతలాకుతలం చేశాయి. మరోమారు వాయుగండం పొంచివుందని వాతావరణశాఖ ప్రకటించింది. దీంతో ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఖమ్మం, మహబూబాబాద్, విజయవాడ నగరాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. కనీవినీ ఎరుగని విపత్తు సంభవించింది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు, వారి కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలకు అండగా ఉండివుంటే వారిపట్ల ఆదరణ పెరిగి ఉండేది. కనీసం దమ్మిడీ సాయం కూడా చేయకుండా విమర్శలు చేయడం దారుణం. అదేపనిగా ఇరు రాష్ట్రాల్లో అటు జగన్, వైకాపా, ఇటు డిఆర్ఎస్, బిజెపి నేతలు విమర్శలు చేయం దుర్మార్గ రాజకీయాలకు పరాకాష్టగా చెప్పలి. బురద రాజకీయాల్లో ఆరితేరిన నేతలు అధికారం పోవడంతో ఎదుటి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం ఆనవాయితీగా మారింది. విమర్శించే ముందు గతానుభవాలను కూడా పరిశీలించకుండా అదేపనిగా బురదజల్లుతున్నారు. తాము చల్లే బురద వల్ల ప్రజలకు మేలు జరగదని తెలిసీ, రాజకీయం చేయాలనుకోవడం దుర్మార్గపు ఆలోచన తప్ప మరోటి కాదు. పదేళ్లు బిఆర్ఎస్ అధికారంలో ఏం జరిగిందో చూశాం. ఐదేళ్ల జగన్ పాలనలో ఏం జరిగిందో చూశాం. ఇలాంటి నేతలు, అవినీతిలో కూరుకుపోయిన వారు, గురివిందె సామెతలా నీతులు వల్లిస్తున్నారు. చెరువులు, కుంటలు ఆక్రమించిన నేతలు రాజకీయాల్లో ఉండడం ఇంకా మన దౌర్భాగ్యం. ఇలాంటి వారిని గుర్తించి ప్రజలే దూరం పెట్టాలి. ఇకపోతే భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు కన్నీరు మిగిల్చాయి. తెలంగాణ,ఎపి వ్యాప్తంగా కురిసిన వర్షాలకు భారీ ఆస్తినష్టం జరిగినట్టు ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే పంటలు నీట మునిగాయని వేల కోట్ల ఆస్తి నష్టం సంభవించినట్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తే ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ప్రస్తుతానికిముంపు ప్రాంతాల ప్రజలకు సాయం చేయడంపైనే యంత్రాంగమంతా దృష్టి పెట్టింది. ఈ సహాయ కార్యక్రమాలు కొలిక్కి వచ్చిన తర్వాత మిగతా వాటిపై దృష్టి పెట్టనున్నారు.వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపదికన అధికారులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే చాలా ప్రాంతాలకు రాకపోకలు ప్రారంభమయ్యాయి. రైల్వే ట్రాక్‌లను కూడా పునరుద్ధరించారు. కేసముద్రమండలం తాళ్లపూసపల్లి, ఇంటికన్నె వద్ద దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌ను పునర్‌నిర్మించే పనులు విస్తృతంగా సాగుతున్నాయి. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రామాపురం వద్ద దెబ్బతిన్న పాలేరు బ్రిడ్జిని రిపేర్ చేసి రాకపోకలకు అనుమతిచ్చారు. దీన్ని గంటల వ్యవధిలోనే పూర్తి చేశారు. అటు చంద్రబాబు నాయుడు ఆయన మంత్రులు, ఇటు రేవంత్ రెడ్డి ఆయన మంత్రులు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయక చర్యల్లో నిమగ్నం అయ్యారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేవలం ఆరా తీస్తూ.. ఫోన్‌లో మాట్లాడుతూ కాలక్షేపం చేసింది. కేంద్రమంత్రులు ఉన్నా ఎక్కడా తిరగడం లేదు. ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు. ఇలాంటి రాజకీయాలు నడుస్తున్నందుకు ప్రజలుగా మనమంతా బాధపడాలి. ప్రభుత్వం ప్రాథమిక అంచనాల ప్రకారం తెలంగాణలో వర్షాలు, వరదల కారణంగా దాదాపు 20 మంది చనిపోయినట్టు గుర్తించింది. ఐదు వేల మంది కిపైగా ప్రజలకు నిరాశ్రయులై పునరావాస కేంద్రాల్లో ఉంటున్నట్టు లెక్కకట్టింది. ఇంకా పలు ప్రాంతాలు వరద నీటిలో ఉన్నందున ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరికొందర్ని ఈ పునరావాసాలకు తరలిచే అవకాశం లేకపోలేదని అధికారులు అంటున్నారు. అలాగే పంట నష్టం కూడా భారీగా జరిగినట్టు లెక్కగడుతున్నారు. ముంపు ప్రాంతాలను పరిశీలిస్తే దాదాపు ఆరువేల కోట్లు నష్టం వాటిల్లినట్టు అభిప్రాయపడుతున్నారు. ఏపీలో వర్షాలకు దాదాపుగా ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు ప్రాథమికంగా తేల్చారు అధికారులు. క్షేత్రస్థాయి పర్యటన తర్వాత దీనిపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక ఇస్తారు. రాష్ట్రంలోని ఇరవైకిపైగా జిల్లాలపై వర్షాల ప్రభావం ఉందని వీటిలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో భారీ నష్టం జరిగినట్టు గుర్తించారు. తర్వాత పశ్చిమగోదావరి జిల్లాపై ఎఫెక్ట్ ఎక్కువగా ఉందంటున్నారు. ఈ వర్షాలకు సుమారు మూడున్నర లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్టు లెక్కలు కట్టారు. ఇందులో గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోనే ఎక్కువగా నష్టం వాటిల్లింది. ఈ జిల్లాల్లోల దాదాపు మూడు లక్షల ఎకరాల్లో పైరు నీటిలో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. తర్వాత గోదావరి జిల్లాల్లో దాదాపు 30 వేలకుపైగా ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్టు చెబుతున్నారు. వర్షాల వల్ల ఎకరాకు 15వేల వరకు నష్టం వస్తుందని అధికారులు చెబుతు న్నారు. ఇలా పంటలు దెబ్బతిన్న వారిలో వరిరైతులతోపాటు పత్తి, మొక్కజొన్న, మినుము, పెసర రైతులు కూడా ఉన్నారు. వేల ఎకరాల్లో పత్తి నీట మునిగిందని చెబుతున్నారు. వర్షాల వల్ల పంట దెబ్బతినడమే కాకుండా చీడపీడలు కూడా చుట్టుముడతాయని అంటున్నారు. భారీ వర్షాలు, వరదలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. విజయవాడలోని కొన్ని ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. మూడు రోజులు అవుతున్నా ఇంకా ముంపు వారిని వీడటం లేదు. ప్రభుత్వం వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రస్తుతానికి పునరావాసం,బాధితులకు నిత్యవసరాలు అందివ్వడంలో బిజీగా ఉన్న ఏపీ ప్రభుత్వం ప్రాథమిక అంచనాలపై కూడా దృష్టి పెట్టింది. వరదలు ధాటికి దాదాపు 70 వేల మంది సహాయక శిబిరాల్లో తలదాచు కుంటున్నారు. మరో రెండు లక్షల మంది ముంపులోనే కాలం వెల్లదీస్తున్నారు. కృష్ణానదికి రికార్డు స్థాయిలో 11.40 లక్షల క్యూసెక్కుల వరద రావడంతోనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. 40 ఏళ్లలో ఎప్పుడూ బుడమేరుకు ఈ స్థాయి వరద రాలేదని లెక్కలు చెబుతున్నాయి. మొత్తంగా ఇరు తెలుగు రాష్ట్రాలు చిగురటాకులా వణికిపోతున్నాయి. బాధితులను ఆదుకోవడంలో రాజకీయ పార్టీలు ముదుండాలి. అప్పుడే వారు ప్రజా సేవకులుగా గుర్తించబడతారు.

సంపాదకీయం

పత్రికల పంపిణీలో పేపర్ బాయ్స్ నిరుపమాన సేవలు

పేపర్ బాయ్స్ సేవలను గుర్తించాలి

సెప్టెంబరు 4.. అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం

ఆధునిక సమాజంలో ప్రింట్ మీడియా కన్నా సోషల్ మీడియా వేగవంతంగా ముందుకు సాగుతోంది. స్మార్ట్ ఫోన్ లు అందుబాటు లోకి వచ్చాక డిజిటల్ యుగంలో సామాజిక, డిజిటల్ మాధ్యమాల ప్రభావం నానాటికీ పెరిగిపోతోంది. అప్డేట్స్ తో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ మాధ్యమాల ద్వారా విషయం వెనువెంటనే బహిరంగం అవుతుండగా, ప్రింట్ మీడియా వాటి వేగానికి, టెక్నిక్స్ కు పోటీ పడలేక పోతోంది. లైవ్ వీడియోలతో వస్తున్న అంశాలు, బ్రేకింగ్ న్యూస్ కోసం అధిక సంఖ్యాకులు ప్రభావితులు అవుతున్నారన్నది వాస్తవం. నేటి వార్త తెల్లవారి మార్కెట్ లోకి ప్రచురితం అయి వచ్చే సాంప్రదాయ పత్రికల కోసం చాలామంది ఎదిరి చూసే పరిస్థితులు కనిపించడం బాధాకరం. ఒకనాడు నిత్యం ప్రపంచంలో ఏ మూల ఏమి జరిగినా ప్రజలకు వార్తా పత్రికలు మాత్రమే చెరవేసేవి. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యవర్తిత్వం వహిస్తూ వారథులుగా పత్రికలు పని చేసేవి. ప్రజా బాహుళ్యానికి నిత్యం చైతన్య పరుస్తూ, ప్రగతికి బాటలు వేసేవి. ఇప్పటికీ కొన్ని ఆ పనులు చేస్తూనే ఉన్నాయి.

గతంలో దిన, వార, పక్ష, మాస, ద్వైమాసిక, పత్రికలు...సాహిత్య, విద్య, ఉపాధి, పరిశోధన, సినిమా, హాస్య, విజ్ఞాన, ఆధ్యాత్మిక పత్రికలు... చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి పిల్లల పత్రికలు వివిధ రకాలుగా అలరించేవి.

దిన పత్రికలు ప్రాచుర్యాన్ని పొందాక, సమాచార వ్యవస్థ అంతంత మాత్రమే ఉన్న నాటి రోజుల్లో నేటి పేపర్ రేపు, ఉదయం రావాల్సిన పత్రికలు మధ్యాహ్నం పాఠకుల చేతికి చేరేవి. అయితే వేగవంతంగా పాఠకుని గుమ్మానికి పత్రికలను చేర్చేందుకు విప్లవాత్మక మార్పులు తెచ్చి, ప్రచురణ కేంద్రాలను పెంచుకుని, సర్క్యులేషన్లను త్వరితం చేసుకున్నాయి.

అలాంటి స్థితిలో పత్రికలు పాఠకునికి చేర్చడంలో కీలక పాత్ర పోషించింది నిస్సందేహంగా పేపర్ బాయ్. తొలి పేపర్ బాయ్‌గా గుర్తింపు పొందిన బార్నీ ప్లాహెర్డీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం జరుపుతున్నారు.

నియమిత స్థలాల్లో పాత్రికేయులు ఆహరహం శ్రమించి, సేకరించి పంపిన వార్తలను ఉప సంపాదకులు సరిచేసి, సంపాదకుని ఆమోద ముద్ర పడిన తర్వాత ముద్రణకు రంగం సిద్ధం చేశాక, ముద్రిత దిన పత్రికలను పాఠకులకు చేరవేయడం లో పేపర్‌బాయ్‌ల కష్టాలు, ఇబ్బందులు అందరికీ తెలిసిందే.

నిర్ణీత ప్రదేశాలలో పంపిణీ వాహనాల కోసం అర్ధ రాత్రి

దాటి నప్పటి నుంచి ఎదిరి చూస్తూ, అందుకున్న కట్టలు విప్పి, సెట్లుగా అమర్చుకుని,
ఇళ్ళల్లో చందాదారులు, కొనుగోలు దారులు నిద్రలేచి, లేవక ముందే నడిచి లేదా సైకిల్‌పై వెళ్లి గడప గడపకు ఆగి, ముంగిళ్ళలో వేసి, తలుపుల బిడియాలకు చెక్కి పై అంతస్థులో ఉంటే ఎగురవేత ద్వారా వేసిన, వేస్తున్న విషయాలు నిత్య జ్ఞాపకాలే.

స్వాతంత్రోద్యమ సమయంలో లోకమాన్యుడు బాలగంగాధర్ తిలక్ పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్ బాయ్‌గా పనిచేశారు. అలాగే ప్రఖ్యాత శాస్త్రవేత్త, దివంగత భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్ బాయ్‌గా పని చేయడం, జ్ఞానపీఠ్

అవార్డు గ్రహీత రాపూరి భరద్వాజ, తెలంగాణ తొలి బి సి కమిషన్ ఛైర్మెన్, ప్రముఖ తత్వవేత్త, శతాధిక గ్రంథ రచయిత బి ఎస్ రాములుగా చిర పరిచుతులైన బేతి శ్రీరాములు పేపర్ ఏజెంటుగా, బాయ్ గా
ఇలా గొప్పవారు పేపర్‌బాయ్‌లుగా పనిచేసిన వారే అన్న విషయం తెలుసు కోవాలి. అమెరికా లాంటి దేశాలలో వృత్తిపరంగా పెద్ద ఉద్యోగాలు చేస్తున్నా, నామోషీ గా భావించక వివిధ కారణాలతో కొందరు దిన పత్రికలు పంచడం చేస్తుండడం విశేషం.

పేపర్ బాయ్ పేరుతో జయశంకర్ దర్శకత్వం వహించిన, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన...సంతోష్ శోభన్, రియా సుమన్ తాన్యా హోప్, పోసాని కృష్ణ మురళి, అన్నపూర్ణ, బిత్తిరి సత్తి, విద్యుల్లేఖ రామన్, కల్పలత, సన్నీ, అభిషేక్ మహర్షి, మహేష్ విట్ట తదితర తారాగణం నటించిన ఒక తెలుగు చలన చిత్రం 2018, ఆగష్టు 31న విడుదల కావడం గమనార్హం.

వాస్తవానికి ప్రింట్ మీడియా ఇంకా ఎన్నో రకాల ప్రయోజ
నాలను కల్పిస్తునే ఉంది. అమెరికా, కెనడా వంటి అనేక దేశాలు తమ ప్రకటనల వాహకాలుగా ప్రింట్ మీడియాపై ఎక్కువగా ఆధారపడు తున్నాయనే విషయం మరిచి పోలేనిది. ప్రభుత్వాలు కూడా చిన్న పెద్ద పత్రికలకు చేయూతను అందిస్తున్నాయి. పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు, ఆరోగ్య వైద్య సదుపాయాలు, ప్రయాణ టిక్కెట్ టికెట్ల రాయితీ గల బస్ పాస్ లు, వివిధ రకాల యాడ్స్ తదితరాలతో ప్రోత్సాహాలను అందించడం జరుగుతున్నది. అలాగే చదువుకోసం, ఆర్థిక స్వావలంబన కోసం, జీవనోపాధి కోసం చాలామంది చాలా పత్రికలకు పేపర్ బాయ్స్ గా పనిచేస్తున్న వారిని ప్రభుత్వాలు, యాజమాన్యాలు గుర్తించాల్సిన అవసరం ఉంది. చేస్తున్న పని చిన్నదా పెద్దదా అన్నది కాకుండా, వారి సేవలను గుర్తించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

వరదల ధాటికి వేల ఎకరాల్లో పంటనష్టం

నదులను తలపిస్తున్న పంటపొలాలు
పలు రూట్లలో ధ్వంసం అయిన రోడ్లు
క్షేత్రస్థాయి పర్యటనతో నష్టం అంచనాలు
ముందస్తుగా సహాయక చర్యల్లో అధికారులు

వరంగల్/ఖమ్మం:

తుఫాన్ ప్రభావ వర్షా లకారణంగా ..కేవలం రెండు రోజుల వ్యవధిలోనే వేల ఎకరాల పంటలు నీట మునిగాయని వేల కోట్ల ఆస్తి నష్టం సంభవించినట్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తే ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ప్రస్తుతానికిముంపు ప్రాంతాల ప్రజలకు సాయం చేయడంపైనే యంత్రాంగమంతా దృష్టి పెట్టింది.
మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, సూర్యపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వానలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రోడ్లను నామరూపాల్లేకుండా చేశాయి. పంట పొలాలు నదులను తలపిస్తున్నాయి. భవనాల్లోని రెండో అంతస్తుల్లోకి నీరు వచ్చి చేరింది. చెరువులకు చాలా ప్రాంతాల్ల గండ్లు పడ్డాయి. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విధ్వంసం జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. బాధిత ప్రజలు కోలుకున్న తర్వాత వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల బృందాలు పర్యటించి నష్టాన్ని అంచనా వేయనున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాల్లో ప్రధానమైంది పంట నష్టాలు. సమారు నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంటలు నీటమునిగినట్టు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని ఇంకా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే మాత్రం ఇది మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ లెక్కన నాలుగున్నర కోట్లపైగానే నిధులు కావాల్సి ఉంటుంది. వరద నష్టాల్లో ఇది ప్రధానమైంది. వరద నష్టాల్లో రెండో ప్రధానమైంది దెబ్బతిన్న భవనాలు. ఇప్పుడు చాలా మంది ప్రజల ఇళ్లు నేలమట్టమయ్యాయి. మరికొన్ని నీట మునిగి దెబ్బతిన్నాయి. వాటిని గుర్తించి వారికి పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. దీనిపై కూడా ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చింది. ఇలా దెబ్బతిన్న భవనాల్లో ప్రభుత్వ భవనాలు కూడా ఉంటాయి. ఇవి మాత్రం నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత అంచనాకు రాగలమని అధికారులు చెబుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో భారీగా రోడ్లు దెబ్బ తిన్నాయి. దాదాపు దీని నష్టం రెండువేల కోట్లకుపైగానే ఉంటుందని, వంతెనలు మరో ఏడు వందల కోట్లు నష్టం జరిగి ఉంటుందని అంటున్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు 200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడు తున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లింది. ఎక్కడికక్కడ వైర్లు తెగిపడ్డాయి. స్తంభాలు కూలిపోయాలి. ట్రాన్స్‌ఫార్మర్స్ దెబ్బతిన్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లు కూడా నీట మునిగి పోయాయి. ఈ రిపేర్ల కోసం దాదాపు 150 కోట్లకుపైగానే నిధులు అవసరం అవుతాయి. వీటితోపాటు ఆసుపత్రుల్లో జరిగినష్టం, వీధిలైట్లు, డ్రైనేజీలు, ఇతర నష్టాలు దాదాపు 15 వందల కోట్లకుపైగానే ఉండొచ్చని ప్రాథమికంగా అంచనాకు వస్తున్నారు అధికారులు. ఓవరాల్‌గా చూసుకుంటే మాత్రం ఆరు వేల కోట్ల వరకు నష్టాన్ని ఇప్పటికి అంచనా వేస్తున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. వాతావరణ హెచ్చరికలతో అప్రమత్తమై ప్రాణ నష్టాన్ని తగ్గించగలిగామని ఆస్తి నష్టాన్ని మాత్రం తగ్గించలేకపోయామని అంటున్నారు. అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కుమ్రంభీం జిల్లాలో తెలంగాణ` మహారాష్ట్ర నేషనల్?హైవే పెనుగంగా నది నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో కూడా చాలా ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. వీటి పనులను కూడా యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు.

వరదలతో పంటపొలాల మునక

ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం
మూడున్నర లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న వరి పంట
ఇరవైకిపైగా జిల్లాలపై వర్షాల ప్రభావం

విజయవాడ :

ఏపీలో వర్షాలకు దాదాపుగా ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు ప్రాథమికంగా తేల్చారు. క్షేత్రస్థాయి పర్యటన తర్వాత దీనిపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక ఇస్తారు. రాష్ట్రంలోని ఇరవైకిపైగా జిల్లాలపై వర్షాల ప్రభావం ఉందని వీటిలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో భారీ నష్టం జరిగినట్టు గుర్తించారు. తర్వాత పశ్చిమగోదావరి జిల్లాపై ప్రభావం ఎక్కువగా ఉందంటున్నారు. భారీ వర్షాలు, వరదలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. విజయవాడ లోని కొన్ని ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. మూడు రోజులు అవుతున్నా ఇంకా ముంపు వీడటం లేదు. ప్రభుత్వం వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రస్తుతానికి పునరావాసం, బాధితులకు నిత్యవసరాలు అందివ్వడంలో బిజీగా ఉన్న ఏపీ ప్రభుత్వం ప్రాథమిక అంచనాలపై కూడా దృష్టి పెట్టింది. ఈ వర్షాలకు సుమారు మూడున్నర లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్టు లెక్కలు కట్టారు. ఇందులో గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోనే ఎక్కువగా నష్టం వాటిల్లింది. ఈ జిల్లాల్లోల దాదాపు మూడు లక్షల ఎకరాల్లో పైరు నీటిలో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. తర్వాత గోదావరి జిల్లాల్లో దాదాపు 30 వేలకుపైగా ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్టు చెబుతున్నారు. వర్షాల వల్ల ఎకరాకు 15వేల వరకు నష్టం వస్తుందని అధికారులు చెబుతున్నారు.

ఆధ్యాత్మిక చింతన

అంతఃసౌందర్యమే ముఖ్యం!

మనిషికి బాహ్య సౌందర్యం కన్నా..అంతఃసౌందర్యమే ముఖ్యం . అది లేకుండా బాహ్యంగా ఎంత అందంగా ఉన్నా రాణించలేరు. ఒకరోజు బుద్ధుడు కోసలరాజు ప్రసేనజిత్తు ఆస్థానంలో కూర్చొని ఉన్నాడు. ఆ సమయంలో ఎందరో భిక్షువులు, పండితులు, రాచకుటుంబీకులు, పౌరులు బుద్ధుని ధర్మ ప్రసంగం వినడానికి వచ్చారు. అప్పుడు ఒక జాలరి బంగారు రంగుతో తళతళ మెరుస్తూ కాంతులీనుతున్న ఒక చేపను తీసుకు వచ్చాడు. మహారాజా! ఇది అరుదుగా దొరికే బంగారు తీగ చేప. దీని గురించి వినడమే కాని, ఎప్పుడూ చూడలేదు.ఇన్నాళ్లకి మాకు చిక్కింది. దీన్ని మీకు కానుకగా సమర్పించడానికి తెచ్చారని అన్నాడు జాలరి. రాజు చేపను చూసి ఆశ్చర్యపోయాడు. సభికులు చూడాలనే తలపుతో ఒక బంగారు పళ్ళెంలో పెట్టించి సభముందుంచాడు. సభికులు దాని అందాన్ని, దాని రంగుని, మెరుపుని, ఆకారాన్ని గురించి గొప్పగా చెప్పుకోసాగారు. ఇంతలో చేప పెద్దగా నోరు తెరిచింది. అంతే..! దాని నోట్లోంచి గుప్పున దుర్వాసన వచ్చింది. సభికులందరూ 'ఛీ ఛీ' అంటూ ముక్కులు మూసుకున్నారు. అప్పుడు బుద్ధుడు? 'పాండిత్యం, జ్ఞానం, ప్రతిభాపాటవాలు, నైపుణ్యం మనకి బాహ్య అందాన్ని కలిగిస్తాయి. అవన్నీ ఈ చేపకు ఉన్న శరీరం రంగులాంటివే. ఇక మన మంచి నడవడిక, కుశల ధర్మాన్ని ఆచరించడం, మన శీల సంపద మనలో దుర్గంధాన్ని దూరం చేస్తాయి. పాండిత్యం ఉన్నా శీలగుణం లేని వారి అంతరంగం, హృదయం ఈ చేపలాగే దుర్వాసన కొడుతుందని అంటూ తన ప్రబోధాన్ని ప్రారంభించాడు.

రోడ్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలి

- రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 నినాదం న్యూస్:
మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో చేపడుతున్న ఫ్లై ఓవర్ వే బ్రిడ్జిలు, రోడ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, రోడ్ల పనులను వేగవంతం చేస్తూ మూడు మాసాలలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవలకు తావునివ్వకుండా నాణ్యతను పాటించాలని అధికారులకు సూచించారు. నిర్మాణాలు చేపడుతున్న పనుల వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆమె అధికారులు ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా కాలినడక బాటల నిర్మాణ క్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టాలని ఆమె తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిపై సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముందుగా వికారాబాద్ పట్టణ కేంద్రంలో 96 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పనులను కలెక్టర్ తో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ వసంత నాయక్, ఇంచార్జ్ ఇఇ శ్రీధర్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణపురి కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) ప్రతినిధి
మియాపూర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం నాడు చేపట్టవలసిన కాలనీలో పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పర్యటించి, పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా హెచ్ఎంటి కాలనీలోని రోడ్లు డ్రైనేజీ లైన్లు పాడవడం జరిగినది అని అన్నారు. వెంటనే రోడ్లు డ్రైనేజీ మరమ్మతు పనులను చేపట్టి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువస్తామని, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సహకారంతో కాలనీ లో నెలకొన్న అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని, కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని, మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని, దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి అసోషి యన్ సభ్యులు దేవేందర్ రావు, దశరథ్ రావు, విధ్యానంద చారి, సురేష్, రమేష్ చంద్ర, నర్సింగ్ రావు, విరూపక్షయ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ జూనియర్ కళాశాలలోకి వరద నీరు

పరిశీలించి విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలింప చేసిన కొలను గోపాల్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వలన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి రోడ్ లోనీ ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ బాయ్స్ రెసిడెన్షియల్ క్యాంపస్ లో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి కళాశాల క్యాంపస్లో సందర్శించి పరిస్థితిలను పరిశీలించారు. పరిస్థితులు పర్యవేక్షించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి అధికారుల సహకారంతో తరలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్,గాజుల సుజాత,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, రవికాంత్,రాజమోహన్ రెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను సత్కరించిన మేయర్ గోపాల్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డి.సౌజన్యను మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్,రాజేశ్వరీ చౌదరీ,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల, హైదరాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలసి హిమాయత్ సాగర్ జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక వర్షం పడితే పూర్తిగా 5 వేల క్యూసెక్కుల నీళ్ళు వస్తే 10 గంటల్లో జలాశయం నిండి ఓవర్ ఫ్లో అవుతుందని, జలాశయం నిండితే, జలాశయం కింద ఉన్న ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లకు మంత్రి సూచించారు. ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడ కూడా ఏ చిన్న ఇబ్బంది రాకుండా అధికార యంత్రాంగం నిరంతరం ప్రజలను అప్రమత్తం చేస్తుందన్నారు. వర్షాల కారణంగా సంభవించిన మరణాలు అన్ని ప్రమాదవశాత్తు జరిగాయని, ఎక్కడ కూడా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగినవి కావన్నారు. చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ఉద్దేశంతో వారికి 5 లక్షల ఎక్స్ గ్రెషియో ఇస్తున్నామని, భారీ వర్షాల వల్ల ఇబ్బందులు కలగకుండా అందరినీ అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం అందుబాటులో ఉండి 24 గంటలు పని చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఖమ్మం వెళ్లి అక్కడ పర్యటించి రాత్రి అక్కడే ఉన్నారని, ఉదయం మహబూబాబాద్ వెళ్లి అన్ని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. భారీ వర్షాల వల్ల లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా మేరకు 5 వేల కోట్ల రూపాయలపైన నష్టం జరిగిందని తెలిపారు. జాతీయ విపత్తుగా తీసుకోని తక్షణం అంచనాలు తయారు చేయడం జరిగిందని, ముందు 2 వేల కోట్లు ఆర్థిక సహకారం చేయాలని కేంద్రాన్ని కోరామన్నారు. పంట నష్టానికి, ప్రాణ నష్టానికి, ఆర్థిక నష్టానికి సంబంధించి ప్రభుత్వ పంచాయతీ రాజ్ రోడ్లతో పాటు ప్రైవేట్ భవనాలకు భారీగా నష్టం జరిగిందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే తప్ప బయటకు రావద్దని మంత్రి ప్రజలను కోరారు. వర్షాలు ఇప్పుడు ఉపశమనం కలిగించిన వాతావరణ శాఖ ఉత్తర తెలంగాణ జిల్లాలో రెడ్ అలెర్ట్ ప్రకటించిందని అన్నారు. 33 జిల్లాల కలెక్టర్లు, గ్రామ కార్యదర్శి నుండి మొదలు సిఎస్ వరకు 24 గంటలు పని చేస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా ఆపద సంభవిస్తే, విపత్తు కలిగితే కంట్రోల్ రూంను ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యను పరిష్కరించుటకు స్థానిక ప్రజా ప్రతినిధులు, శాసన సభ్యులు, ఎంపీలు అందరూ అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది ప్రజలు ధైర్యంగా ఉండాలని మంత్రి అన్నారు. ఈ పరిశీలనలో మంత్రి వెంట రాజేంద్ర నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, బండ్లగూడ మేయర్ లతా ప్రేమ్ గౌడ్, రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చేయాలి

మేయర్ నీలా గోపాల్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)
ఎడతెరపి వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధికారులకు సూచించార. మంగళవారం నాడు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ సౌజన్య, మేనేజర్ పవన్ కుమార్‌తో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు, పెండిగ్ దశలో ఉన్న పలు నిర్మాణ పనులు,అవసరమైన మౌలిక సదుపాయాల పనులు వంటి అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్లు, ఎస్ఎన్‌డిటి నాలా వ్యవస్థ, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్ ప్యాచ్ వర్క్స్, దోమల నివారణకు ఫాగింగ్,పెరిగిన చెట్లు,వాటి నిర్మూలన,విద్యుత్ తీగలు,స్తంభాలు,వరద,మురుగు నీటి తొలగింపు చర్యలపై పలు సూచనలు చేశారు. పురాతన నిర్మాణ సముదాయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ,మలేరియా వ్యాధుల పట్ల ప్రజలలో అవగనహ కల్పించాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాలు నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నిమజ్జనం చేయు చెరువులు,అక్కడి ఏర్పాట్లు వంటి పలు కీలక అంశాలపై ఆయా విభాగాల అధికారులతో చర్చించారు. ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సంభధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్,రాజేశ్వరీ చౌదరి,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్ ముదిరాజ్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మట్టి దేవున్ని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 నినాదం న్యూస్:
మట్టిని దేవునిగా చేద్దాం భక్తిని పూజగా అర్పిద్దామని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం పర్యావరణ విద్యా విభాగం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన మట్టి గణపతులనే పూజిద్దాం అనే గోడ ప్రతిని జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరి రక్షించడానికి మట్టి గణపతులనే పూజిద్దాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌ని నిర్మూలించే దిశగా మట్టిచే చేయబడ్డ గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఉచిత మట్టి వినాయకులను బిసి సంక్షేమ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజకు వినియోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి ఉపేందర్, పోల్యుషన్ కంట్రోల్ బోర్డు ఏఇఎస్ సురేష్, జనరల్ మేనేజర్ మహేశ్వర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుంగిన బ్రిడ్జి.. రాకపోకలకు అంతరాయం..

మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 3(నినాదం న్యూస్)
శంకరంపేట మండలంలోని టి మాదాపూర్ గ్రామ రహదారిపై బ్రిడ్జి కుంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కుంగిన బ్రిడ్జిని పరిశీలించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు హనుమంతరావు, పలువురు రాజకీయ నాయకులు పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరుకు కృషి చేసినట్లు హామీ, తాత్కాలిక రాకపోకలు సాగేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలోనే బయటకు రావాలని వారు ప్రజలకు సూచించారు. రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మైనంపల్లి హనుమంతరావు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎన్. మల్లేశం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 నినాదం న్యూస్:
2024-25 విద్యా సంవత్సరానికి గానూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల వివిధ కోర్సులలో విద్యనభ్యసిస్తున్న అర్హులైన యస్.సి., ఎస్.టి., బి.సి. మైనారిటీ విద్యార్థిని/విద్యార్థులు (ఫ్రెష్, రెన్యువల్)కు గానూ పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 100% పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం (ఫ్రెష్, రెన్యువల్) ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదు చేసుకొనుటకు తేది. 03/09/2024 నుండి 31/12/2024 వరకు గడువు కలదని, అదే విధంగా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థిని/విద్యార్థుల ఉపకార వేతనాల నమోదు ప్రక్రియ 100% జరిగేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థిని/విద్యార్థుల బ్యాంకు అకౌంట్ వివరములు తప్పని సరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ విషయాన్ని అందరూ గమనించి విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ (ఫ్రెష్, రెన్యువల్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న 2022-23, 2023-24 విద్యా సంవత్సరముల పోస్ట్ మెట్రిక్ హార్డ్ కాపీలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వికారాబాద్ జిల్లా కార్యాలయంలో త్వరగా సమర్పించాలని కోరారు.

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మేయర్ దంపతులకు ఆహ్వానం

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం, కమ్యూనిటీ భవనం నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని మేయర్ దంపతులు కొలను ఎలాగోపాల్ రెడ్డిలను ప్రత్యేకంగా ఆహ్వానించారు. 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్‌తో బంజారా సేవ సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కమ్యూనిటీ హాల్, గుడి నిర్మాణ పనులకు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ప్రజా యుద్ధ నౌక ప్రజా గాయకుడు గద్దరన్న అవార్డు ను గిద్దె రాంనర్సయ్య ఆధ్వర్యంలో బంజార భక్తి పాటల మాంత్రికుడు డా.ఎస్ పి నాయక్ పొందిన నేపథ్యంలో మేయర్ దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు పొందారు.

ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

కూకట్‌పల్లిలో మున్సిపల్ కమిషనర్ ఆమ్రపాలి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) :
ముంపు బాధితులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ముంపు సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆమ్రపాలి మంగళవారం పర్యటించారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్, సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించిన ఆమె మూసాపేట్ సర్కిల్ పరిధిలోని ముంపుకు గురైన సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ కాలనీలలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. కాముని చెరువు నుంచి మైసమ్మ చెరువుకు మధ్య ఉన్న నాలను ఎస్ఎన్‌డిపి నిధులతో అభివృద్ధి చేయాలని సూచించారు అనంతరం ఐడియల్ చెరువు కట్టపై వినాయక నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా, ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముంపుకు గురైన కాలనీ వాసులకు సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలని, దోమల నివారణకు ఎంటమాలజీ ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించాలని యాంటీ లార్వా ఆపరేషన్ పనులను చేపట్టాలని ఆమ్రపాలి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, ఎస్ఈ చెన్నారెడ్డి, మూసాపేట్ సర్కిల్ ఉప కమిషనర్ రమేష్, ఈఈ శ్రీనివాస్, డీఈ ఆనంద్, ఏఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై విద్యార్థుల్లో విశ్వాసం కల్పించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 నినాదం న్యూస్:
విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం యంగ్ ఓరేటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణ కేంద్రం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంత్ర, శిక్షా లోకం, భారత్ దేకో, అలోకిత్ సంస్థలు పాల్గొని మండల రిసోర్స్ పర్సన్ లు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాల బోధనతో పాటు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల్లో మాతృభాషతోపాటు ఆంగ్లంలో కూడా మాట్లాడగలుగుతామనే విశ్వసాన్ని పెంపొందించాలని కలెక్టర్ తెలిపారు. వారంలో రెండు రోజులు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యం పై ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ఆయన సూచించారు. బోధించే సబ్జెక్టుపై ఉపాధ్యాయులకు పూర్తి పట్టు ఉన్నప్పుడే విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని ప్రదర్శింపజేయాలని కలెక్టర్ తెలిపారు. చిత్ర, సంభాషణతో పాటు వివిధ అంశాలతో పిల్లల్లో ఎలాంటి భయం లేకుండా ఇంగ్లీషులో మాట్లా డే విధంగా శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఓరేటర్స్ క్లబ్ నిర్వహిస్తున్న వర్క్ షాపు ఉపాధ్యాయులకు ఎంతగానో దోదపడు తుం దని కలెక్టర్ తెలిపారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, నిర్వాహక ముఖ్యులు పవిత్ర, అభిజిత్ లతో సంస్థల సభ్యులు నిక్షిత్, మొహవిన్, యాన్నీ, ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన బిజెపి నేతలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ సౌజన్యను బిజెపి జిల్లా నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విషయాలు కమిషనర్ దృష్టికి తెచ్చారు. అందులో భాగంగా గత కమిషనర్ పాలనలో కబ్జాలు, అక్రమాలకు నిలయంగా నిలిచారని, ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి దృష్టి పెట్టలేదని పేర్కొన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కువ శాతం ఐటీ ఉద్యోగులు నివసి స్తున్నారని వారికి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు అడగట్లేదని, సౌకర్యవ ంతమైన రోడ్లు, నాణ్యమైన విద్యుత్తు డ్రైనేజ్ సౌకర్యం, మౌలిక వసతులు కల్పించవలసిందిగా కోరారు. అందుకు స్పందించిన కమిషనర్ సౌజన్య స్పందిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు రాజకీయ నేతల, పాలకవర్గం సహకారంతో మౌలిక వసతులు కల్పిస్తానని భరోసా ఇచ్చినట్లు బిజెపి మల్కాజ్గిరి జిల్లా నాయకులు ప్రకటనలో వివరించారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి : జిల్లా కలెక్టర్

మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కార్యాలయం వారు రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల, సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలి అన్నారు. మట్టి గణపతే మహాగణపతి అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, పర్యావరణ శాస్త్రవేత్త, రవీందర్, కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యలయం, ఆర్.సి. పురం జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుంగిపోయిన బ్రిడ్జిని పరిశీలించిన డిఈ

ఆళ్లపల్లి సెప్టెంబర్ 3 నినాదం న్యూస్

గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో మండల కేంద్రం నుండి లక్షిపురం వెళ్లే మార్గ మధ్యలో ఉన్న బ్రిడ్జి కుంగిపోయి రహదారి కోతకు గురికావడంతో,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతానగరం, కర్రెగూడెం,బోడాయికుంట హై లెవెల్ వంతెనలు జల్లేరు వాగు ఉప్పొంగి ప్రవహించిన వరద ప్రవాహంకు వంతెన పిల్లర్స్ కుంగి పోయాయా ఎలా ఉన్నాయని ముందస్తుగా ఆర్అండ్ బి డిఈ హరిలాల్,ఇఈ లాల్ సింగ్, ఏఈ మోతిలాల్ సందర్శించి బడ్జెట్ నిధులు లేక యదాంతంగా నిలిచిపోయిన వంతెన పనులను పరిశీలించి నిధులు మంజూరైన వెంటనే హై లెవెల్ వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు.

కొల్చారంలో పౌష్టికాహార వారోత్సవాలు

కొల్చారం సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)

మన పెరటి తోటల్లో పండించే ఆకుకూరలు, కూరగాయలు, ఇళ్లలో లభించే చిరుధాన్యాలతో బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవాలని ఐసిడిఎస్ కొల్చారం సెక్టార్ సూపర్వైజర్ శశికళ తెలిపారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం పౌష్టికాహార వారోత్సవాలను పురస్కరించుకొని బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, బలవర్ధకమైన ఆహారంతో రోగాలు దరిచేరవని తెలిపారు. చిన్నపిల్లలు, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే గుడ్లు, పాలు, పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల, నీరజ, మేఘమాల, స్వరూప, ఆశ వర్కర్లు రాణి, కవిత, ఏఎన్ఎం, తల్లులు పాల్గొన్నారు.

డిజె వద్దు- ప్రశాంత ముద్దు

- వినాయక ఉత్సవాలపై యువతకు అధికారులు సూచన

కొడంగల్, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)

వినాయక ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని యువకులకు అధికారులు వివరించారు. మంగళవారం కొడంగల్, బొంరాస్ పేట్ మండలాల్లో పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కొడంగల్ ఎస్సై సత్యనారాయణ, తహసీల్దార్ బి.విజయ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, విద్యుత్ ఏఈ ప్రవీణ్, బొంరాస్ పేట్లో ఎస్సై రవూఫ్లు మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక ఉత్సవాలు నిర్వహించే యువకులు, వివిధ పార్టీల నాయకులతో మాట్లాడారు. పలు జాగ్రత్తలు సూచించారు.వినాయక విగ్రహం పెట్టుటకు తప్పకుండా పోలీసు స్టేషన్ నుండి అనుమతి తీసుకోవాలని సూచించారు.వినాయక ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఐకమత్యంతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పెద్దపెద్ద డిజె శబ్దాలు పెట్టడం వల్ల పసిపిల్లలకు,గుండె జబ్బులు కలవారికి, ముసలి వాళ్ళకు అనేక రకాల ఇబ్బందులు కలుగుతాయని,పలురకాల కారణాల తో డిజె లు పెట్టుకోడానికి అనుమతి లేదన్నారు. నిమజ్జనం రోజున అందరూ కలిసి మెలిసి ఊరేగింపులు చేసుకోవాలనీ, తగాదాలకు, గొడవలకు తావీయకుండా సామరస్యంగా ముందుకెళ్తూ, ఎవరికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముగింపు కార్యక్రమం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

కంపెనీ నుంచి దుర్వాసన రావొద్దు

- వ్యర్థాలను గ్రామాలకు దూరంగా వేయాలి

- మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ కంపెనీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల సెప్టెంబర్ 03(నినాదం న్యూస్)ఐ-

మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ కంపెనీ నుంచి దుర్వాసన రాకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య హెచ్చరించారు. మంగళవారం చేవెళ్ల మండలం అంతరం గ్రామ సమీపంలో మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ కంపెనీ వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని పంట పొలాలకు నష్టం జరుగుతుందని గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు తెలపడంతో మంగళవారం కంపెనీని తనిఖీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంపెనీ నుంచి దుర్వాసన వల్ల ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు అనా రోగ్య పాలవుతున్నారని తన దృష్టికి వచ్చిందని వెంటనే కంపెనీ నుంచి వచ్చే దుర్వాసనను రాకుండా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు. అలాగే కంపెనీ వ్యర్థాలను పంట పొలాల్లో వేయడం వల్ల పంటలు నష్టపోతున్నారని వ్యర్థాలను దూరంగా వేయాలని తెలిపారు. కంపెనీ దుర్వాసన వ్యర్థాల పట్ల యాజమాన్యం సత్వర చర్యలు తీసుకోవాలని, లేకపోతే కంపెనీపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

కమిషనర్‌ను కలిసిన మాజీ మేయర్ కావ్య

జవహర్ నగర్, సెప్టెంబర్ 3: నినాదం న్యూస్

జవహర్ నగర్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డిని మాజీ మేయర్ మేకల కావ్య మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ మేరకు జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం కమిషనరు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి(శ్రీనివాస్ రెడ్డి, సంగీతారాజశేఖర్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, సత్యం పాల్గొన్నారు.

మణుగూరులో బురద రాజకీయం

రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

రసవతరంగా మారిన రాజకీయం

మణుగూరు సెప్టెంబర్ 3(నినాదం న్యూస్) :

మణుగూరులో జల ప్రళయం తరువాత వరద బాధితుల పరామర్శల ప్రక్రియతో బురద రాజకీయం ఊపొందుకుంది. బాధితుల మెప్పు పొందేందుకు వివిధ రాజకీయ పార్టీలు పరామర్శించి అది చేస్తాం ఇది చేస్తామని రాజకీయ వాగ్దానాలతో రాజకీయమంతా బురద మయంగా మారిపోయింది. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు బాధితులను పరామర్శించి అక్కడ లోపం జరిగింది.. ఇక్కడ లోపం జరిగింది.. ఈ అధికార ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటూ ప్రధాన రహదారిపై బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయగా పరిస్థితిని గమనించిన పాలకుపక్ష నాయకులు పోలీసుల సహాయంతో నిరాహార దీక్ష నుంచి లేవుకొని బలవంతంగా పోలీస్ స్టేషన్లో ఉంచారు. అలాగే సిపిఐ బాధితులను పరామర్శించి అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వామపక్షమైన సిపిఎం పార్టీకి చెందిన నాయకులు వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకొని వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని వాళ్లు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అరెస్ట్ తర్వాత బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. వరద బాధితులను ఆదుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఆదేశాలతో బాధ్యత కుటుంబాల దగ్గరికి వెళ్లి పరామర్శించి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వాళ్ళని శాంతింపజేస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులు దగ్గరికి వెళ్లి సరైన సౌకర్యాలు అందుతున్నాయా లేవా అని తెలుసుకొని సమయానికి భోజనం నీళ్లు పాలు అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మణుగూరు అశ్వాపురం మండలాల్లో జలప్రళయంలో చనిపోయిన బాధిత కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. వరద బాధితుల్లో ఇండ్లు సర్వస్వం కోల్పోయిన వాళ్లు వివరాలను సంబంధిత అధికారులు సేకరిస్తూ ఇల్లు కూలిపోయిన వాళ్లకి సీఎం ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తున్నారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు చౌకకుండా వైద్య బృందాలు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు. ముంపు ప్రాంతంలో తాగునీరు విద్యుత్ సౌకర్యం మెరుగుపరుచుటకు విద్యుత్ ను అందించేందుకు ప్రాతిపదికపై చర్యలు చేపడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముంపు ప్రాంతాల్లో నిత్యం పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సహాయ సహకారాలు అందిస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులను ఎప్పటికీ కప్పుడు పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వారి సమస్యలు అడిగి తెలుసుకుని వారికి అనుగుణంగా ఆ సమస్యలను వెంటనే తీర్చేందుకు అధికారులు వెళ్లాల్సిందిగా ఆదేశిస్తున్నారు. పునరావస్ కేంద్రాల్లో ఉన్నవారికి టోల్ ఫ్రీ నెంబర్ అందించి తద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ పాయం వెంకటేశ్వర్లు అధికారులు నిర్విరామంగా సేవలు అందిస్తున్నారు. వరద ప్రాంతాల్లో మున్సిపాలిటీ అధికారులు చెత్తాచెదారాన్ని తొలగిస్తూ డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ మందులను స్ప్రే చేస్తూ చర్యలు చేపట్టారు. అలాగే తాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌడర్ని కలిపి మంచినీరు సరఫరాను ప్రజలకు అందిస్తున్నారు. పట్టణంలో ముంపు గురైన ప్రాంతాలైన సుందరయ్య నగర్ ఆదర్శనగర్ చాపల మార్కెట్ సాయి నగర్ వినాయక నగర్ శేషగిరి నగర్ ప్రాంతాల్లో ఉన్న ప్రజల విజ్ఞప్తిపై సహాయం చేపట్టడం జరిగింది. నిలిచిపోయిన విద్యుత్ నీటి సరఫరాను పునరుద్ధించారు. అలాగే ముంపుకు గురైన పంట పొలాల్లో ఇసుక మ్యాటలు జరిగిన పంట నష్టం గురించి సంబంధిత వ్యవసాయ అధికారులు వివరాలను సేకరిస్తున్నారు. అన్ని వివరాలను సేకరించిన తర్వాత ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే పేర్కొంటున్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాణించడం అభినందనీయం

మేయర్ శాంతి

జవహర్ నగర్, సెప్టెంబర్ 3 నినాదం న్యూస్

వెయిట్ లిఫ్టింట్ పోటీల్లో రాణించడం అభినందనీయమని మేయర్ శాంతి అన్నారు. ఇటీవల యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లిలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 28 జిల్లాలకు చెందిన 200మంది క్రీడాకారులు పాల్గొనగా... జవహార్నగర్‌కు చెందిన చిరంజీవి వెయిట్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్, సీనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడంతో మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ముందంజలో ఉండాలని అన్నారు. రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో జవహర్ నగర్ వాసి చిరంజీవి గోల్డ్ మెడల్ సాధిచడం గర్వకారణమని, జాతీయస్థాయిలో పాల్గొన్ని మరిన్ని మెడల్స్ సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటేష్ గౌడ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయాలి

వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) :

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలో జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్ల, పూర్తిగా నష్టం జరిగిన ఇండ్ల వివరాలను సేకరించుట పై, చెరువుల ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయుటపై మంగళవారం జిల్లా కలెక్టర్ శశాంక ఆర్డీఓలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో దాదాపు 40 ఇండ్లు పాక్షికంగా, రెండు ఇండ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు గుర్తించామని, వీటికి సంబంధించి ఏ మేరకు నష్టం వాటిల్లిన వివరాలను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాక్షికంగా, పూర్తిగా ధ్వంసమైన ఇండ్ల నష్టపరిహారానికి సంబంధించిన నివేదికలు వెంటనే కలెక్టరేట్ కు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా నాలాల పరిసరాలను పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఆర్డీఓలు, తహశీల్దార్లు తమ పరిధిలోని ఏదైన విలువగల ప్రభుత్వ భూమి ఉన్నట్లయితే వెంటనే వాటికి కంచె వేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని 100 చెరువులకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పటి వరకు 925 చెరువులలో 99 చెరువులకు మాత్రమే ఫైనల్ నోటిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 820 చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్ పూర్తి చేయవలసి ఉన్నదని, వీటిని త్వరితగతిన పూర్తి చేయడానికి వారానికి 30 నుండి 40 చెరువులను సర్వే నిర్వహిస్తే సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కోర్టు కేసులకు సంబంధించి ఆయా కోర్టులలో అధికారులు వెంటనే తగిన సమాచారం అందించి స్పందించాలని, వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో లాండ్ ప్రొటెక్షన్ అధికారి కె.ఎస్.బి. కుమారి, ఆర్డీవోలు, మండలాల నుండి తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్

మహేశ్వరం, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్)

గణేష్, మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని దక్షిణ, తూర్పు మండలం డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ అన్నారు. హైదరాబాద్ జిల్లా యాకూత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐఎస్ సదన్ డివిజన్ చంపాపేట్ పరిధిలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో మంగళవారం నాడు సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ శ్రీ కిషన్ శర్మ అడ్వకేట్, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా గజవుద్దీన్, ఈస్ట్ జోన్ నారాయణరెడ్డి, పీస్ కమిటీ అధికారుల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన అతిథిగా డిసిపి హాజరై మాట్లాడారు. గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కల్గించకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సమాజ సేవలో యువత ముందుకు రావాలని పీస్ కమిటీ సభ్యులకు కోరారు. శాంతియుతంగా నిర్వహించాలని రాబోయే తరాలకు యువత గుర్తింపు ఉండేలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏసీపీలు వెంకన్న నాయక్, శ్యాంసుందర్, మహమ్మద్ గౌస్, మనోజ్ కుమార్, సీఐలు, ఎస్ఐలు, డీఐలు, పోలీస్ సిబ్బంది, పీస్ కమిటీ సభ్యులు డాక్టర్ ఆఫీస్ ముజాఫర్ హుస్సేన్, సంతోష్ నగర్, ఐ.ఎస్. సదన్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, సంతోష్ నగర్ అధ్యక్షులు పీస్ కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, ఎండి సలీం, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి నష్టం పంట నష్టాన్ని అంచనా వేయండి

కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 3(నినాదం న్యూస్)

అధిక వర్షాలు కారణంగా యుద్ధ ప్రాతిపదికన నష్టాలను అంచనా వేసి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందజేస్తామని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం అకాల వర్షాలు వరదలతో జిల్లాలో ఏర్పడిన నష్టాలను క్షేత్రస్థాయిలో హవేలి ఘన్పూర్ మండలం దూప్ సింగ్ తాండ బ్రిడ్జ్ వరద నీటితో కోతకు గురైన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించి పరిశీలించి ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు వలన జిల్లాలో ప్రజలు ఎటువంటి అసౌకర్యానికి లోను కాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి నష్టాలను అంచనా వేస్తున్నారని చెప్పారు. కోతకు గురైన బ్రిడ్జ్ వర్క్‌ను పాత కాంట్రాక్టర్ను తొలగించి, టెండర్ పిలిచి కొత్త కాంట్రాక్టర్ ద్వారా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రోడ్డు మరమ్మతులు విషయంలో వర్షాలు తగ్గిన వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉపయోగంలోకి తీసుకురావాలని పంచాయతీరాజ్ ఇఇ నరసింహులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వర్షాలు వరదల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన మేరకు వివిధ శాఖల సమన్వయంతో సమావేశాలు నిర్వహించుకుని ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించి ప్రజలకు సహాయ సహకారాలు అందించారని చెప్పారు .ఆస్తి నష్టం పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నవీన్ పంచాయతీరాజ్ ఇఇ నరసింహులు, డి ఈ పాండు రంగారావు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'కిన్నెరసాని'లో బావబామ్మర్ది గల్లంతు

- రెండు రోజుల తరువాత మృతదేహాలు లభ్యం - లచ్చగూడెంలో విషాదఛాయలు

ఆళ్లపల్లి/టేకులపల్లి సెప్టెంబర్ 3 నినాదం న్యూస్

కిన్నెరసాని వాగులో బావబామ్మర్ది గల్లంతై మృత్యువాత పడ్డ ఘటన చోటుచేసుకుంది. బంధువుల ఇంటి వద్ద శుభకార్యానికి బావబామ్మర్ది కలిసి ద్విచక్ర వాహనంపై ఉదయం ఇంటి నుంచి వెళ్లారు. సాయంత్రకు కుటుంబ సభ్యులు వర్షం పడుతుంది బంధు వుల ఇంటి వద్ద ఆగినట్టుందని అనుకున్నారు కానీ రాత్రి సమయంలో కిన్నెరసాని ఉధృతంగా వస్తుంది గమనించాని వారు వరదలో కొట్టుకుపోయిన సంఘటనమొట్లగూడెం- రాయిపాడు గ్రామాల మధ్య కిన్నెరసానిలో చోటు చేసుకుంది. బోడు ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండల లచ్చగూడెం గ్రామానికి చెందిన కోరం కాంతరావు, మహాలక్ష్మీ చిన్న కుమారుడు కోరం వెంకటేశ్వర్లు(31) అతడి భార్య తమ్ముడు అదే గ్రామానికి చెందిన దొడ్డ గణపతి, కోటమ్మల చిన్న కుమారుడు దొడ్డసాయి కుమార్ (26)లు ఇద్దరు ద్విచక్ర వాహనంపై వారి బంధువుల ఇంటికి గుండాల మండలం వేపల గడ్డ గ్రామానికి ఆదివారం బావమరిది తో కలిసి వెళ్లారు. శుభకార్యం ముగించుకుని తిరిగి రాత్రి వస్తున్న క్రమంలో రాయి గూడెం – మోట్ల గూడెం సమీపాన ఉన్న కిన్నెరసాని వాగు ఉధృతంగా వస్తుంది గమనించని వారు ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంతో పాటు కొట్టుకు పోయారు కుటుంబ సభ్యులు వర్షం వలన బంధువుల ఇంటి వద్ద ఉన్నారు అనుకున్నారు. సోమవారం కుటుంబ సభ్యులు వారి కోసం బంధువులను వారి గురించి సమాచారం అడగగా వారు రాత్రి వచ్చారు అని తెలిపారు. ఇరు కుటుంబ సభ్యులు వారి గురించి బంధువులు ఇంటి వద్ద వెతికారు ఆచూకీ దొరకపోవడంతో, వారి సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ రావడంతో బోడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం బోడు ఎస్సై శ్రీకాంత్, ఆళ్లపల్లి ఎస్సై రతీస్,తాసిల్దార్ నాగ భవాని, డిప్యూటీ తాసిల్దార్ అనుష, ఆధ్వర్యంలో కిన్నెరసాని వాగు వద్ద గాలింపు చర్యలు నిర్వహించగా దొడ్డ సాయికుమార్ మృతదేహం లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్ పరిధి చింతకుంట గ్రామ సమీపాన,కోరం వెంకటేశ్వర్లు మృతదేహం తోక బంధ గ్రామ సమీపాన లభ్యమయ్యాయి. శుభకార్యం కు వెళ్లినవారు రెండు రోజుల తర్వాత మృతదేహాలుగా కనిపించడంతో లచ్చగూడెం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన బావ బామ్మర్దులు కావడం వెంకటేశ్వర్లు భార్య సౌజన్య, కూతురు రెండు సంవత్సరాల చిన్న పాప, దొడ్డ సాయికుమార్‌కు వివాహం జరిగి 9 నెలలు కావడం ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో బంధువులు శోకంతో లచ్చగూడెం అంత విషాద ఛాయలుతో నిండిపోయింది. మృతులిద్దరూ కే ఓసీలో కాంట్రాక్ట్ పద్ధతిలో సూపర్వైజర్లుగా పని చేస్తున్నారు.

క్షేత్రపాలకునికి ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్, సెప్టెంబర్ 03(నినాదం న్యూస్) :
హుజూర్ నగర్ మండలం లోని బూరుగడ్డలో వేంచేసిన శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం లో ని క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మంగళగిరి శ్రీకాంతాచార్యులు దంపతులు, ప్రజాపతి మనోహర్ దంపతులు, కోగంటి శ్రీ రంగ రామానుజన్ దంపతులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, సురభి సైదులు, శీలం నరేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శీలం ఆదెమ్మ, రజినీ, ఆలయ సిబ్బంది గుమ్మేత గోవింద్ రెడ్డి, యరగాని కిరణ్ గౌడ్, యరగాని రమేష్, భక్తులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ తరపున యూనియన్ సహకారం అందించాలి

కోదాడ, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్):
కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ను బివిఎస్ఎన్ ఎల్ ట్యాక్సీ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడు,కార్యదర్శి తోపాటు యూనియన్ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకం కలిశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు తో కలిసి యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గరిడేపల్లి రమేష్,కార్యదర్శి చాపల శ్రీను,పాలకవర్గ సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం మున్సిపాలిటీ తరుపున తమ యూనియన్ కు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోతు వాసు, నర్సయ్య, ప్రశాంత్,వీరయ్య, వాసు,కిరణ్,నరేష్,సతీష్ రెడ్డి,శ్రీకాంత్,రవి,సురేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

-బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

-ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ, సెప్టెంబర్ 3(నినాదం న్యూస్):
భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని షిరిడి సాయి నగర్, శ్రీరంగపురం ముంపు ప్రాంతాలను అధికారులు, ప్రజా,ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. వర్షంతో దెబ్బతిన్న ఇళ్లను,వాహనాలను పరిశీలించి బాధితులకు ధైర్యం కల్పించారు.ఇళ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఆస్తి నష్టం కలిగిన వారికి అధికారులతో అంచనా వేసి ప్రభుత్వం చేత పరిహారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఎవరు కూడా అధైర్య పడవద్దు అని అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. రోడ్లు ధ్వంసమైన చోట పునరుద్ధరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.త్వరలోనే 450కోట్ల తో పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. బాధితులు ఎమ్మెల్యే ముందు తమ గోడు వెళ్ళబోసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, 18 వ వార్డు కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు,కమిషనర్ రమాదేవి,కంబాల రంగా, కంబాల ప్రసాద్, చావా హరినా థ్,ఆలేటి రాంబాబు,మట్టపల్లి నాగేశ్వరరావు,నజీర్,వెంకటి, నరసింహ, కోటేశ్వ రరావు, సారథి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా పోలీస్ పనితీరు సూపర్

- సీఎం రేవంత్ రెడ్డి

డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 04(నినాదం న్యూస్):
మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర వర్షాలు కురుస్తున్న సందర్భంలో జిల్లా పోలీసు యంత్రాంగం అందించిన సేవలు ప్రశంసనీయం అంటూ అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.సీతరాంతండలో సీరోలు ఎస్ఐ నాగేష్ అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందించడంతోపాటు,రాళ్ళవాగులో డిసియంతో సహా కొట్టుకపోయిన నలుగురిని కాపాడడంతోపాటు,ఆకస్మాత్తుగా రైళ్ళు ఆగిపోవడంతో అష్టకష్టాలు పడిన వేలాదిమందికి అన్నపానీయలు అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన మహబూబాబాద్ టౌన్ సిఐ దేవేందర్,రూరల్ సిఐ సర్వయ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్కరించారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ను ప్రత్యేకంగా ప్రశంసించిన సియం,భవిష్యత్ లోనూ ఇదే పని తీరును జిల్లా పోలీస్ యంత్రాంగం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఇది ప్రకృతి విపత్తు కాదు... మంత్రుల నిర్వాహకమే

- ఖమ్మం జిల్లాకు నీరు తీసుకుపోయేందుకు తూములకు వెల్డింగ్ చేశారు
- గేట్లకు వెల్డింగ్ చేయటంతోనే కట్ట కొట్టుకుపోయింది
- రైతులు ఆధారాలతో సహా చూపిస్తున్నారు
- ఇది ముమ్మాటి కి ప్రభుత్వ ఘోర తప్పిదమే
- మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి

కోదాడ (నడిగూడెం), సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్):
ప్రకృతి విపత్తు వల్ల వరద ఉధృతికి సాగర్ కాలువకు కొట్టుకుపోయిందని, ప్రభుత్వం, మంత్రులు చెబుతున్నారని ఇది ముమ్మాటికీ ప్రకృతి విపత్తు కాదని మంత్రుల నిర్వాహకమే అని మాజీ మంత్రులు హరీష్ రావు ,జగదీశ్వర్ రెడ్డి అన్నారు. నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం గ్రామ సమీపంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్ట 132 కిలోమీటర్ వద్ద గండి పడిన ప్రాంతాన్ని వారు మంగళవారం పరిశీలించారు.ఖమ్మం జిల్లాకు నీరు తీసుకు వెళ్లేందుకు ముగ్గురు మంత్రులు పోలీసులను పహారా పెట్టి నీరు పోకుండా తూములకు హెల్డింగ్ చేశారని, హెల్డింగ్ చేయడంతోనే కట్ట కొట్టుకుపోయిందని అన్నారు. రైతులు ఆధారాలతో సహా చూపిస్తున్నారని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ అసమర్థత వల్లనే సాగర్ కాలువకు గండి పడిందని, ముఖ్యమంత్రి, మంత్రుల బాధ్యతారాహిత్యం మూలంగానే ఇంతటి నష్టానికి కారణమైందని వారు ఆరోపించారు. ప్రమాద సమయాల్లో ఓపెన్ చేసే ఎస్కేప్ ఛానల్ వున్నప్పటికీ దాన్ని తెరవుండా ఉదాసీనంగా వ్యవహరించారని విమర్శించారు. ఎస్కేప్ ను తెరవాలని రైతులు చెబుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం పెడచెవిన పెట్టి వారి కన్నీటికి కారణమయ్యారని దుయ్యపట్టారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు పోరాడుతుందని, రైతుల పక్షాన అసెంబ్లీ కొట్లాడుతామని తెలిపారు. పంట నష్టపోయిన రైతుల ప్రతి ఎకరాకు 30 వేలు, పంట పొలాల్లో ఇసుక మేట వేసిన వారికి 50వేల చొప్పున పరిహారం అందజేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం ఇసుక మేట వేసిన పంట పొలాలను పరిశీలించిన వారు రైతులు అధైర్యపడవద్దని ధైర్యంగా వుండాలని సూచించారు. ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించేంతవరకు తమ తరపున పోరాడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే లు బొల్లం మల్లయ్య యాదవ్, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, వెంకట నరసయ్య గౌడ్, పల్లా నర్సిరెడ్డి, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, నీలకంఠం వెంకన్న, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

హుజూర్ నగర్, సెప్టెంబర్ 03(నినాదం న్యూస్):
ఈ నెల 11,12,13 తారీఖులలో సూర్యాపేట జిల్లాలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. భూస్వాములకు,దొరలకు,నిజాం అరాచకాలకు వ్యతిరేకం గా,వెట్టిచాకిరీ నిర్మూలనే లక్ష్యం గా సీపీఐ నాయకత్వం లో జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాట వారో త్సవాలను, జిల్లాల్లో వాడ వాడల జరపాలన్నారు. మంగళవారం హుజూర్ నగర్ లోని సీపీఐ పార్టీ కార్యాలయం లో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద సాయుధ పోరాటం ,సిపిఐ పార్టీ నాయకత్వంలో తెలంగాణ లో జరిగిందని, భూస్వాములు, జాగిర్దారుల చేతిలో వున్న లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచి,వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టుల దేనన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల

రాములు,సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వుస్తెల నారాయణ రెడ్డి,కంబాల శ్రీనివాస్,గుండు వెంకటేశ్వర్లు,పోకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా ముళ్ళ కంప

నూతనకల్ సెప్టెంబర్ 3(నినాదం న్యూస్):
మండల పరిధిలోని సోమ్లతండా గ్రామ ఆవాసం రేగడి తండా లో రైతు హుస్సేన్ రోడ్డుకు అడ్డంగా ముళ్ళ కంప వేశాడు. వివరాల్లోకి వెళితే రేగడి తండకు చెందిన హుస్సేన్ కు ఎకరంనర భూమి కౌలికిచ్చాడు. ఆ భూమిలో పడ్డ వర్షపు నీరు నిలువ ఉంటుంది, వారి చుట్టుపక్కన ఉన్న రైతులు ఎవరి భూములకు నీరు రానివ్వకుండా ఎవరికి వారు అడ్డుకట్ట వేశారు. దీంతో హుస్సేన్ పంట నష్టపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నాడు. దీంతో హుస్సేన్ రైతు తన భూమిలో నుండి దారి గుండా ఇతర రైతులను వెళ్ళనీయకుండా దారికి అడ్డంగా కంప వేశాడు. దీంతో హుస్సేన్ తో పాటు ఇతర రైతులకు గొడవ మొదలైంది. ఇరువురు రైతులు తమ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను కోరుతున్నారు.

ప్రతి ఒక్కరిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

- పంట నష్టం జరిగిన ప్రతి రైతన్న కి అండగా నిలుస్తాం
- ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్న ప్రతి ఒక్కరికి రూ. 10 వేలు
- హుజూర్ నగర్ ట్యాంక్ బండ్ ని తప్పుడు ప్రణాళికతో నిర్మించారు
- ఎఈ శ్రీనివాస్ ను సస్పెండ్ చేయాలి
- బూరుగడ్డ చెరువు కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్, సెప్టెంబర్ 03(నినాదం న్యూస్) పంట నష్టాలను, ప్రజల కష్టాలను క్షేత్ర స్థాయి లో పరిశీలించి నష్ట పరిహారం చెల్లించేందుకు హుజూర్ నగర్ నియోజకవర్గం లో పర్యటన చేస్తునట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గం లో మంత్రి పర్యటించారు. హుజూర్ నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 1 వ వార్డు లో పర్యటించి ఇండ్లలోకి నీరు పోయి నష్టం వాటిల్లిన ప్రతి ఒక్కరికి రూ.10 వేలు ప్రభుత్వం ఇస్తుందని, దద్దనాల చెరువు వరద వల్ల ధ్వంసం అయిన డ్రైనేజి ని పరిశీలించి త్వరగా మరమ్మత్తులు చేపించాలని అధికారులకు సూచించారు. శివాలయం బజారు 7వ వార్డు లో ఉన్న ట్యాంక్ బండ్ కొరకు కట్టిన డ్రైనేజి ప్లానింగ్ సరిగ్గా లేకపోవటం వల్లనే వరద నీరు ఇండ్లలోకి వచ్చాయని నేను గతంలో ఎంపి గా ఉన్నపుడే ప్లానింగ్ సరిగ్గా లేదని మార్చాలని సూచించిన మార్చకుండా అలాగే నిర్మించటం తో నేడు ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని దీనికి కారణమైన ఏ ఈ శ్రీనివాస్ ని సస్పెండ్ చేయాలని, అలాగే చెరువు కట్టకు సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు ను ఆదేచించారు. అలాగే వరద వల్ల ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం లో తడిచిన ఎరువుల బస్తాలను పరిశీలించారు. అనంతరం మట్టంపల్లి రోడ్డు జంక్షన్ లో దెబ్బ తిన్న రోడ్లను పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని ఆర్ డి ఓ కి సూచించారు. అలాగే రోడ్లను నూతనంగా నిర్మించాలని పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీర్ కి సూచించారు.అంతకుముందు బూరుగడ్డ నుండి గోపాలపురం రోడ్డు లో బూరుగడ్డ చెరువు తెగిన ప్రదేశాన్ని పరిశీలించి త్వరగా మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.10 వేల రూపాయలు ప్రభుత్వం నుండి సహాయం అందిస్తానని రైతులకి మంత్రి భరోసా ని ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు,తహసీల్దార్ నాగేందర్ ,మున్సిపల్ కమిషనర్ యాకుబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన వద్దు అండగా ఉంటా

-అనుకోకుండా వచ్చిన ప్రకృతి విపత్తు ఇది గడిచిన 100 ఏండ్లలో ఇటువంటి విపత్తు కోదాడకు రాలే

-ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తా : ఎమ్మెల్యే

కోదాడ, సెప్టెంబర్ 3(నినాదం న్యూస్):
గడచిన వంద ఎండ్లలో కోదాడలో ఎప్పుడు ఇటువంటి విపత్తు రాలేదు...అనుకోకుండా వచ్చిన ప్రకృతి విపత్తును ఎదుర్కొందాం... ఎవరు ఆందోళన చెందవద్దు నియోజకవర్గ ప్రజలకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నేను ఎప్పుడు అండగా ఉంటాం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. అనంతగిరి మండలం గొండ్రియల, చనుపల్లి, గొండ్రియాల గ్రామాలలో మంగళవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా వరద ఉధృతి వల్ల తప్పనిసరిగా ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తరఫున ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. వస్తువులు, సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులతో సహా కోల్పోయిన ప్రతి విషయాన్ని నోట్ చేస్తున్నామని ప్రతి ఒక్కరికి సమస్యను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ హిమబిందు,ఇంచార్జ్ ఎంపీడీవో షేక్ సుష్మ,గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి,సీనియర్ నాయకులు బుర్రా పుల్లారెడ్డి,దేగ కొండయ్య,రమేష్,పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి,రమాదేవి,వీర ప్రభాకర్,కుమ్మరి గురవయ్య,నాగుల్ మీరా,జ్ఞానేందర్ రెడ్డి,మట్టపల్లి రామకోటయ్య,గొట్టేముక్కల బాబు,ముస్కు మధుసూదన్ రెడ్డి,వెంపటి వెంకటేశ్వరరావు,ఈదుల కృష్ణయ్య,స్వరూప రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కిష్టాపురం గ్రామస్తులకు అండగా శ్రీనివాస్ రెడ్డి

- 70 కుటుంబాలకు 25 కేజీల రైస్ బ్యాగుల పంపిణీ
- గ్రామస్తులను ఆదుకోవడం ఆనందంగా ఉంది

కోదాడ, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్):
పాలేరు వాగు ఉధృతికి అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామానికి వరద పోటెత్తింది. వరద తీవ్రతకు గ్రామంలోని పలు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ప్రజల పక్షాన నినాదం "వరద కన్నీరే మిగిల్చింది సార్."... అనే వార్త కథనాన్ని మంగళవారం నినాదం పత్రిక ప్రచురించింది. ఈ వార్త కథనానికి నియోజకవర్గ వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన తూమాటి శ్రీనివాస్ రెడ్డి వరద బాధితులకు సహాయార్థం మానవతా దృక్పథంతో 25 కేజీల రైస్ బ్యాగులను 70 కుటుంబాలకు పంపిణీ చేశారు. పాలేరు వాగు ఉధృతికి గ్రామంలోని అనేకమంది నిరాశ్రయులు అయినారని తెలిపారు . నా గ్రామ ప్రజలకు సహాయం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని ఆపన హస్తం అందించాలని కోరారు.గ్రామ పెద్దలు జ్ఞానేందర్ రెడ్డి, వెంకటప్పయ్య,మోజేష,నాగేశ్వరావు,రామకృష్ణ రెడ్డి,సురేష్,వీరబాబు,కనకయ్య,రాంబాబు,కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం

-ప్రభుత్వం తక్షణమే సహాయ సహకారాలు అందించాలి

కోదాడ, సెప్టెంబర్ 3(నినాదం న్యూస్):

పాలేరు వాగు ఉధృతి కారణంగా అనంతగిరి మండలం చనుపల్లి, కిష్టాపురం గ్రామాలలో వరద బీభత్సం సృష్టించిందని దీంతో అనేక కుటుంబాలు నిరాశ్రయులైనారని తక్షణమే ప్రభుత్వం ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల నాయకులతో కలిసి ఆయన వరద బాధిత గ్రామాలలో పర్యటించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి భరోసా కల్పించారు. అధైర్య పడవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, కిష్టాపురం గ్రామ మాజీ సర్పంచు లు లక్ష్మలా వెంకటప్పయ్య, కరిష మోజేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బోస్, పి. వీరయ్య , గరిడేపల్లి సైదులు ,ధనవంత్ రెడ్డి, మట్టపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం పట్ల శ్రద్ధ వహించాలి

చింతపల్లి, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) :
తల్లిదండ్రులు తమ పిల్లలకు అందించే పోషకాహారం పట్ల శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సూపర్వైజర్లు సుగుణ , పార్వతి లు సూచించారు. మండలంలోని వీటి నగర్, ప్రశాంతి పురి తండా, మండల కేంద్రంలోని బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం పోషకాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహార లోపంతో రక్తహీనత కలుగుతుందని, దాంతో చిన్నారుల ఎదుగుదలకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. అందుకోసం చిన్నారులలో రక్తహీనతను నివారించడానికి ప్రతిరోజు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. ప్రీ స్కూల్ ప్రాముఖ్యత పట్ల సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ పార్వతి పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు వనం పద్మావతి, మమత, నీలావతి ఉపాధ్యాయురాలు శశిరేఖ, ఆయాలు, తల్లులు, తదితరులు

పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల మొత్తంగా ఉండాలి
-జగిత్యాల జిల్లా వైద్యాధికారి సంయోద్దీన్

జగిత్యాల,సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్):
కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్లకు సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గడిచిన మూడు నాలుగు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు వరదలు వాటి వలన వచ్చే వ్యాధులు తీసుకుని జాగ్రత్తలపై సమావేశంలో చర్చించారు. జిల్లా వైద్యాధికారి సమీయుద్దీన్ మాట్లాడుతూ ఒకటే కాకుండా చికెన్ గున్యా మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 8 హాట్స్పాట్లను గుర్తించి దోమల అభివృద్ధి జరగకుండా కట్టడి చేసి ఫీవర్స్ రాకుండా అరికట్టాలన్నారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 730 స్కూల్స్లో దాదాపుగా 24 72 మంది విద్యార్థులకు కంటి స్క్రీనింగ్ ఐస్క్రీనింగ్ చేశారన్నారు. గుర్తించిన పిల్లలను రిఫ్లెక్షన్ ఎర్రర్స్ కంటి సంబంధిత వ్యాధులు ఉన్నట్లయితే వారికి జాతీయ అందత్వ నివారణ కార్యక్రమం ద్వారా కంటి అద్దాలు పంపిణీ చేయబడతాయన్నారు. రాష్ట్రంలో మంకీ బాక్స్ గురించి వార్తలు వస్తున్నందున జిల్లాలో ఆ ఆప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల ఉధృతి కారణంగా నీరు నిలిచే అవకాశం ఉన్నచోట దోమల పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ జైపాల్ రెడ్డి ఏ ఎంవో సత్యనారాయణ డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ హెచ్ ఎం రవీందర్, హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, తరాల శంకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువులు కుంటలు వాగు పరివాహక ప్రాంతాన్ని రక్షించి గంగపుత్రులను అదుకోవాలి
- కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం

కోరుట్ల నినాదం న్యూస్: (సెప్టెంబర్ 3):
చెరువులను కుంటలను వాగు పరివాహక ప్రాంతాన్ని రక్షించాలని వాటిపై ఆదారపడి జీవిస్తున్న గంగపుత్రుల జీవనోపాధి పై దెబ్బ తీసేలా శిఖం భూముల్లో కబ్జాలకు పాల్పడిన ఎంతటి వారినైనా శిక్షించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం కోరుట్ల లోని తాళ్లచెరువును కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథంతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా పేట భాస్కర్, చెన్న విశ్వనాథంలు మాట్లాడుతూ పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే మంచి నీటి సరస్సుగా ప్రసిద్ధి గాంచిన తాళ్లచెరువును చిన్నబిన్నం చేశారని ఆరువై ఎకరాల చెరువును ఇరువైఐదు ఎకరాలకు తీసుకవచ్చారని ఆక్రమ నిర్మాణాలతో గంగపుత్రుల జీవనోపాధికి భంగం వాటిల్లిందని ప్రజలు భూములు కోనుగోలు చేసేటప్పుడు ఎలాంటి భూమే తెలుసుకోవాలని శిఖం, ఎఫ్ టి ఎల్, బఫార్ జోన్, వాగు పరివాహక, వ్యవసాయి, ప్రభుత్వ భూముల అని తెలుసుకున్నకే కోనుగోలు చేయాలని లేకపోతే ఆక్రమ నిర్మాణాల వల్ల ఇలాంటి వరదల ఇబ్బందులు తప్పవన్నారు. ఈవిషయంలో చెరువుల రక్షణకై హైడ్రా తరహా చట్టం పట్టణంలో అమలు చేయాలని కోరుతూ కోరుట్ల ఆర్డీవో సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో ఫోరమ్ నాయకులు చింత భూమేశ్వర్,యెన్నం రాధ,షాహేద్ మహ్మద్ షేక్, నియోజకవర్గ ఫిషర్మెన్ అధ్యక్షులు ఇట్యాల రాజేందర్, గంగపుత్ర సంఘం నాయకులు ఇల్లుటపు గంగానర్సయ్య, జుంబర్తి రమేష్,కుట్టాల లక్ష్మీ నారాయణ, సిరికొండ రాము,పల్లికొండ ప్రవీణ్, జుంబర్తి రాము, దేశవేని మోహన్, పందిరి శ్రీనివాస్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీహార్ గుండా సంస్కృతిని తెస్తున్నా కాంగ్రెస్
-కాంగ్రెస్ దాడిపై మండిపడ్డ ఎంఎల్ఏ గంగుల కమలాకర్

కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం న్యూస్):

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ గుండా సంస్కృతిని అమల్లోకి తెస్తుందని మంగళవారం ఖమ్మంలో బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులపై జరిగిన దాడి దీనికి నిలువెత్తు నిదర్శమని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. విపత్తు కాలంలో చేయూత నివ్వడానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం బాధితులను ఆదుకోవడంలో విఫలమైన నేపథ్యంలోనే తాము రంగంలోకి దిగాల్సి వచ్చిందని, వీటిని స్వాగతించాల్సిన కాంగ్రెస్ జీర్ణించుకోకుండా దాడికి పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు పూర్తి వ్యతిరేకమన్నారు. ప్రజాస్వామ్య వాదులు ఈ నీచమైన చర్యను ముక్త కంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఇలా దాడులకు పూనుకుంటూ దేశ ప్రజలకు ఎటువంటి సూచనలు ఇస్తున్నారని ప్రశ్నించారు. ప్రశాంతమైన తెలంగాణలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. విపత్తును ఎదుర్కొనే సామర్థ్యం లేక ప్రజలకు సౌకర్యాలు అందించలేక విషయాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వమే గుండాయిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు ఇటువంటి దాడులు చూడలేదన్నారు.

జమ్మికుంటలో 700 గ్రాముల గంజాయి పట్టివేత
-ఐదుగురు యువకుల అరెస్ట్

జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) :
జమ్మికుంట పట్టణంలో మంగళవారం పట్టణ ఎస్ఐ టి వివేక్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గణేష్ నగర్ ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను ఎస్సై ఆపి వివరాలను అడగగా పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని పట్టుకొని తనిఖీ చేయగా 700 గ్రాముల గంజాయి వారి వద్ద నుంచి లభించినట్లు ఎస్ఐ తెలిపారు. వారిని ఎక్కడి నుండి ఈ గంజాయిని తీసుకువచ్చారని ప్రశ్నించగా మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన ఎండి అక్రమ్ అనే వ్యక్తి మాకు అమ్మినట్లు ఆ యువకులు తెలిపారు. గంజాయి నీ తీసుకున్న వారి వివరాలు భావండ్లపల్లి అఖిల్ పస్తం కుమార్ చాందల్య కిషోర్ వెలిషోజుల విష్ణువర్ధన్ గా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. వారిని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వర గంటి రవి మాట్లాడుతూ యువత మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ నిషేధిత గంజాయి గుడుంబా లాంటి మాదక ద్రవ్యాలను అమ్మిన కొనిన చట్టపరంగా శిక్షించబడతారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వివేక్ హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు

వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎకరాకు పదివేల నష్టపరిహారం అందజేస్తాం
- ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తాం
- వరద ప్రవాహంలో చనిపోయిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల అందజేస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి

దోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 03(నినాదం న్యూస్):
ఆకేరు వాగు ఉధృతికి మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమాయ గూడెం బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం అయింది.పక్కనే ఉన్న సీతారాం తండలో నీరు చేరడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వరద ఉధ్రుక్తి ప్రాంతాలను పర్యవేక్షించి జల ప్రళయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల పరిహారం అందజేస్తామని,వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామన్నారు.వరదలో మృతి చెందిన పశువులకు 50వేల రూపాయలు మేకలు,గొర్లకు నష్టపరిహారం అందజేస్తామన్నారు. ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందజేస్తామని, తండావాసులు విలువైన భూమి పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు,విలువైన పత్రాలు తడిసి నాశనమైతే కలెక్టర్ ఆఫీస్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని అందజేస్తామన్నారు.
ప్రజలు అధైర్య పడవద్దని అండగా ఉంటామన్నారు.త్వరితగతిన రహదారిని పునర్నిర్మానించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని,ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,ఎమ్మెల్యేలు మురళి నాయక్, రామచంద్రనాయక్,ఎంపీ సీతారాం నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ, సిఐ, ఎస్ఐలు, ఎమ్మా ర్వోలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9న జిల్లా వైద్య ఆసుపత్రి శంకుస్థాపన

కలెక్టర్ ఎమ్మెల్యే ఆదర్శ సురభి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 (నినాదం న్యూస్) :
సెప్టెంబర్ 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా వనపర్తి జిల్లా వైద్య ఆసుపత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మర్రికుంట వద్ద నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన వనపర్తి జిల్లాకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటించి వైద్య కళాశాల పక్కనే 602 పడకల ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు భవన నిర్మాణం జరిగేచోట స్థలం చదును చేసి శిలాఫలకం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, కళాశాల భవన గుత్తేదారుకు సూచించారు. అంతకుముందు వైద్య కళాశాల పనుల పురోగతిపై సమీక్షించారు. వైద్య కళాశాల నిర్మాణానికి నిధుల కొరత లేదని ఇటీవలే పెండింగ్ బిల్లు మొత్తం చెల్లించడం జరిగినందున త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. భావనం పూర్తి చేసేందుకు కాల గడువు విధించుకొని రోజుకు ఎంతపని చేయాలి ఎంత చేశారు అనేది నివేదిక రూపొందించి కలక్టర్ కు తనకు పంపించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తరగతి గదుల తో పాటు బాలుర, బాలికల వసతి గృహాలు డిసెంబర్ వరకు పూర్తి చేసి ఇవ్వాలని, అందుకు లేబర్ సంఖ్యను మరింత పెంచాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడ మొత్తం పూర్తి చేసి గేట్లు అమర్చాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు నిత్యం పర్యవేక్షణ చేస్తూ పనిలో వేగంతో పాటు నాణ్యత పరిశీలించాలని ఆదేశించారు.రోడ్డు భవనాల డి. ఈ. సీతారామ స్వామి, తహసిల్దార్ చాంద్ పాషా, ఏ. ఈ, గుత్తేదారు తదితరులు ఉన్నారు.

దిడ్డి కృష్ణ చూపు సజీవం
-నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు
-అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్):

జమ్మికుంట పట్టణానికి చెందిన దిడ్డి కృష్ణ (52) మంగళవారం మృతిచెందగా కృష్ణ కుటుంబ సభ్యులు అతని కండ్లను దానం చేశారు. మృతిచెందిన కృష్ణ కుటుంబ సభ్యులకు సదా శయ ఫౌండేషన్ ప్రతినిధులు నరహరి, వెంకటేశ్వర్లు నేత్ర దానంపై అవగాహన కల్పిం చగా , కుటుంబ సభ్యులు ఒప్పుకో వడంతో, సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వీ ప్రసాద్ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి పి ఐ బ్యాంక్ పంపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ మరణించిన అతని కండ్లు మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య వసంత, కూతురు సంధ్య లకు సహకరించిన క్యాతం రవి , దిడ్డి సుధాకర్ ,దిడ్డి చరణ్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

నగరపాలక సంస్థలో రెవెన్యూ విభాగంతో సమీక్షా సమావేశం

- ఆస్తిపన్నులు, అసెస్ మెంట్స్, కమర్షియల్ కాంప్లెక్స్, నగరపాలక సంస్థ షాపుల పై సుదీర్ఘ చర్చ
- టార్గెట్ ప్రకారం 100 శాతం ఆస్తి పన్నులు వసూలు చేయాలి
- నగర పాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఐఏఎస్

కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం న్యూస్):
నగరపాలక సంస్థ 2024,25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును డిసెంబర్ మాసంలోగా 100 శాతం పూర్తి చేయాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఐఏఎస్ రెవెన్యూ విభాగం అధికార, సిబ్బందిని ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మంగళవారం రోజు రెవెన్యూ విభాగం ఆర్వోలు, ఆర్ ఐలు, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, సెక్షన్ క్లర్కు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశం లో నగరపాలక సంస్థ ఆస్తి పన్ను డిమాండ్, ప్రాపర్టీ టాక్స్ వసూలు, సెల్ఫ్ అసెస్ మెంట్లు, నగరపాలక సంస్థ రెంటెడ్ షాపులు, కమర్షియల్ కాంప్లెక్స్ లు, పెండింగ్ బకాయి పన్నులు తదితర అంశాలపై కమీషనర్ సూధీర్ఘంగా చర్చించారు. అధికారులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది కి సలహాలు సూచనలు చేస్తూ,ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఐఏఎస్ మాట్లాడుతూ, బిల్ కలెక్టర్ వారిగా మీకు ఇచ్చిన డిమాండ్ ప్రకారం వంద శాతం ఆస్తిపన్నులను తప్పక వసూలు చేసి నగరపాలక సంస్థ ఆధాయాన్ని మెరుగు పరచాలని అన్నారు. సక్రమంగా పన్నులు వసూలు చేస్తేనే సరైన ఆధాయం సమకూరి నగర అభివృద్ధి కి సహకరిస్తుందని వెల్లడించారు. ప్రతి బిల్ కలెక్టర్ మీ మీ డివిజన్ పరిదిలో ఉదయం 7 గంటలకే విధి నిర్వహణలో ఉండి ఫీల్డ్ కు వెల్లాలని ఆదేశించారు. ఒక్కొక్క ఏరియా వారిగా డోర్ టూ డోర్ తిరిగి ఆస్తి పన్నులు వసూలు చెయ్యాలి. నగర పాలక సంస్థ 44 కోట్ల రూపాయల డిమాండ్ ను డిసెంబర్ మాసంలో వంద శాతం ఆస్తి పన్నుల వసూలు పూర్తి చేయాలని అన్నారు. రెవెన్యూ విభాగం లో కొత్తగా వచ్చిన బిల్ కలెక్టర్లకు, సిబ్బంది కి ఆర్వోలు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు టార్గెట్ ప్రకారం మీ ఆదాయ పన్నులు వసూలు చేసి డైలీ వైజ్ రిపోర్ట్ అందేజేయాలని ఆదేశించారు. విలీన గ్రామ డివిజన్ అయిన రేకుర్తి లో అసెస్ మెంట్స్ హౌజ్ టూ హౌజ్ సర్వే త్వరగా పూర్తి చేసి న్యూ డిమాండ్ రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. న్యూ అసెస్ మెంట్స్ పై తప్పక ఫీల్డ్ విజిట్ చేసి ఉన్న ప్రాపర్టి ప్రకారం కొలతలు తీస్కొని మేజర్ మెంట్స్ చేయాలని ఆదేశించారు. కొత్తగా అసెస్ మెంట్ లో ఉన్న ప్రాపర్టి కంటే తక్కువ కొలతలు చూపిన ఇంటి యజమాని పై 25 శాతం ఫెనాల్టీ విధానం తప్పక అమలు చేయాలని అన్నారు. నగరంలోని తీగలగుట్ట పల్లి ప్రాంతంలో ఒక అసెస్ మెంట్ ను అకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని అందులో సంబంధిత ఇంటి యజమాని బిల్డింగ్ స్ట్రక్చర్ ఎక్కువగా ఉన్నా తక్కువ కొలతలు చూపి అసెస్ మెంట్ కొసం చేయడంతో దాన్ని బహిర్గతం చేశామని అన్నారు. సంబంధించిన యజమాని కి మున్సిపల్ నియమ నిబంధనల ప్రకారం 25% ఫెనాల్టీ వేసినట్లు తెలిపారు. ఇలా తక్కువ కొలతలు చూపిన స్ట్రక్చర్స్ ఉంటే తనిఖీ చేసి ఫెనాల్టీ ని తప్పక అమలు చేయాలన్నారు. కమర్షియల్ కాంప్లెక్స్ లో పెండింగ్ మోండి బకాయి దారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. ప్రతి ప్రాపర్టి పన్నును తప్పక వసూలు చేయాలని ఆదేశించారు. బిల్ కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ సమయంలో ప్రతి రోజు జీయో టాగింగ్ తో ఫొటోను గ్రూప్ లో తప్పక అప్ లోడ్ చెయ్యాలని ఆదేశించారు. డెండర్ కానివి షాపులు ఉంటే ఓపెన్ టెండర్ ఆక్షన్ కు చర్యలు తీస్కోవాలని అన్నారు.

చెరువు ఆక్రమణల వలనే ఈ పరిస్థితి
-పాలె అన్నారం చెరువు పరిశీలించిన ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ (చిలుకూరు), సెప్టెంబర్ 3(నినాదం న్యూస్):
: మండలంలోని పాలెఅన్నారం(నారాయణపురం) ఊర చెరువు కట్ట నాలుగు చోట్ల గండి పడడం బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసమైన చెరువును ఆమె మంగళవారం పరిశీలించారు. అధికారులు, స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వరదతో నష్టపోయిన బాధితులకు ఇళ్లు నిర్మించేలా చూస్తామన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామన్నారు. వరద ప్రభావంతో ఆహార పదార్థాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు వారం రోజుల పాటు భోజన సదుపాయం కల్పించాలని ఆర్డీవోకు సూచించారు. మరమ్మతులకు గురైన ఇళ్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు చెరువుకు పూర్తిస్థాయి సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించకుండా మరమ్మతులు చేపట్టొద్దని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కొందరు చెరువు శిఖాన్ని ఆక్రమించడంతో ఈ దుస్థితి దాపురించిందని, చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ పర్యటనలో మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, కాంగ్రెస్ నాయకులు కీత వెంకటేశ్వర్లు, యడవెల్లి పుల్లారావు, పింద్రాతి హనుమంతరావు, మండవ చిన్న మధు, కొండా సైదయ్య, కొండా ప్రభాకర్, బండ్ల కోటయ్య, సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, చిలుకూరు తహశీల్దార్ ధృవ్ కుమార్, ఎంపీడీవో కందాళ గిరిబాబు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
-కలెక్టర్, సీపీలతో కలిసి ప్రాజెక్టు సందర్శన
-వర్ష ప్రభావిత ప్రాంతాల స్థితిగతులపై అధికారులతో సమీక్ష

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) :
శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా పెద్ద ఎత్తున మిగులు జలాలను దిగువ గోదావరిలోకి విడుదల చేస్తున్న దృష్ట్యా, పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎవరు కూడా గోదావరి నది పరిసరాల్లోకి వెళ్లవద్దని, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. డ్యామ్ సైట్ పైకి చేరుకుని, ఎగువ ప్రాంతాల నుండి రిజర్వాయర్లోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని, 41 ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న మిగులు జలాలను పరిశీలించారు. ఎస్సారెస్పీలోకి మంగళవారం మధ్యాహ్నం సమయానికి 2.50 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.00 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1088.0 అడుగులు, 70.140 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉంచుతూ, సుమారు 2.60 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను దిగువకు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇందులో వరద కాలువ ద్వారా 15 వేల క్యూసెక్కులు నీరు వదులుతున్నామని, మిగతా వరద నీరు ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి విడుదల అవుతోందని తెలిపారు. అయితే, నీటి ప్రవాహాలను అనుక్షణం పర్యవేక్షిస్తూ, ఎక్కడ కూడా ఎవరికీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా సరైన ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రాజెక్టు అధికారులకు సూచించారు. నీటి విడుదల విషయంలో నిర్లక్ష్యానికి తావిచ్చి అనవసర తప్పిదాలకు పాల్పడితే పరీవాహక ప్రాంతాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని అన్నారు. అంతకుముందు ఆర్మూర్ మున్సిపల్ కార్యాల యంలో కలెక్టర్, సీపీలతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వర్ష ప్రభావిత ప్రాంతాలలో నెలకొని ఉన్న పరిస్థితుల గురించి ఆయా శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఎక్కడ కూడా ప్రజల కు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పంటలకు సాగు నీటి విషయమై రైతుల్లో ఒకింత ఆందోళన నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో గడిచిన మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు అన్ని జలాశయాలు, చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నీటి నిల్వలను సంతరించుకున్నాయని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలతో పాటు, వచ్చే రబీ సీజన్ కూడా పంటలకు సమృద్ధిగా సాగు నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఎస్సారెస్పీ కి చెందిన జల విద్యుత్ కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా 27 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు. అయితే ఏకధాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడ కూడా చెరువులు, వాగులకు గండ్లు పడకుండా, ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయితే ప్రజలు జలాశయాలు, చెరువుల వద్దకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఎగువన మహారాష్ట్రలోని ప్రాజెక్టుల నుండి మిగులు జలాలను విడుదల చేసినందున ఎస్సారెస్పీకి వరద ప్రవాహం మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సుమారు 4 లక్షల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో వచ్చి చేరుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఏకధాటిగా కురిసిన వర్షాల వల్ల మరో మూడు రోజుల పాటు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద ప్రవాహం కొనసాగనుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని దిగువ పరీవాహక ప్రాంతాలైన మెండోరా, మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్పల్లి తదితర మండలాల పరిధిలోని గోదావరి తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు, ఈత కోసం వెళ్లవద్దని సూచించారు. ఈ మేరకు పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే నిఘాను కూడా ఏర్పాటు చేయించామని అన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో రహదారులపై నుండి నీరు ప్రవహిస్తున్న చోట వాహనాల రాకపోకలను నిలిపివేయించామని, ఇతర మార్గాల గుండా ట్రాఫిక్ డైవర్ట్ చేయించామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్

రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గా కృష్ణమోహన్ నియమించాలి

-బీసీల స్థితిగతులపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తి
-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన నాయకులు సాధుల సాయి తేజ

జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్): బీసీ కమిషన్ చైర్మన్ గా తిరిగి డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ని నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన నాయకులు సాధుల సాయి తేజ రాష్ట్ర ప్రభుత్వానికి మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బీసీలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండుసార్లు బీసీ కమిషన్ సభ్యునిగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ కమిషన్ సభ్యునిగా సేవలందించి తెలంగాణ రాష్ట్ర రెండవ బీసీ కమిషన్ చైర్మన్ గా డాక్టర్ వకుళాభరం కృష్ణమోహన్ రావు కు బీసీ కమిషన్ లో అపూర్వ అనుభవం అంకిత భావంతో పనిచేసే అనుభవజ్ఞులని తిరిగి తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ గా నియమించాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గణన చేస్తే ఎలా చేయాలి...? విద్యా ఉద్యోగ, రాజకీయ, సామాజిక స్థితిగతులు అంచనా వేసేలా విస్తృత స్థాయిలో కులగణన ఎలా...? అనే విషయంలో ప్రభుత్వానికి పలు నివేదికలు ఇవ్వగలుగుతారని తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలు, అక్కడ ఎదురైన న్యాయపరమైన చిక్కుల గురించి కూడా వకులాభరణం కృష్ణ మోహన్ రావుకు బాగా తెలుసు అని అన్నారు. ఈ నేపథ్యంలో కొత్త కమిషన్ వచ్చి విషయం పట్ల అవగాహన చేసుకునే వరకు సమయం పట్టే ఆస్కారం ఉందన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి రెయిన్ కోట్ల పంపిణీ

జగిత్యాల, సెప్టెంబర్ 2 (నినాదం న్యూస్): జగిత్యాల మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహించే కార్మికులకు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి రైన్ కోట్ల పంపిణీ చేశారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు రైన్ కోట్లు పంపిణీ చేసిన సందర్భంగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎండ వాననక నగర పరిశుభ్రతను కాపాడే కార్మికుల ఆరోగ్య దృష్ట్యా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో రైన్ కోట్లను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు, కార్మికురాలు తన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటారో అలాగే జగిత్యాల పట్టణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచడంలో మీ పాత్ర కీలకమైనదని మీరు లేనిది మేము లేమని అన్నారు. గ్రీన్ సిటీగా మార్చడంలో మీరు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కో ఆప్షన్ మెంబర్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ సిబ్బంది, జవానులు, కార్మికులు పాల్గొన్నారు.

భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

-రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ
-రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్

కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం న్యూస్): కరీంనగర్ జిల్లాలోని రిపబ్లికన్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ మాట్లాడుతూ, గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు భారీగా నష్టపోయారని. ఇబ్బందులకు గురవుతున్నారు. ఇళ్లల్లో నీరు చేరి నిత్యవసర సరుకులు తడిసిపోయినాయిని.వంటలు చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయినాయి అని.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం. జిల్లా ప్రభుత్వం స్పందించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వర్షాల వల్ల నిత్యవసర సరుకులు తడిసిపోయినాయి. కొన్నిచోట్లో ఇండ్లు కూలిపోయి. ప్రభుత్వ వెంటనే విచారణ చేయించి నష్టపరిహారం ప్రజలకు చెల్లించి ప్రజలను ఆదుకోవాలని.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షంలో కరీంనగర్ జిల్లా కూడా ఉందని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రజలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులు అటు ప్రజలు. నిరుపేదలు. ఇబ్బందులకు గురవుతున్న సందర్భాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్పిఐ స్వయంగా చూడడం జరిగిందని వెంటనే ప్రభుత్వం ప్రజలను అందరిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 5 టీచర్స్ డే రోజు సింథటిక్ శాలువాల బదులు కాటన్ శాలువాలు వాడండి

-పొన్నం ప్రభాకర్ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి

కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం న్యూస్): సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేనేత రంగంలో ఉత్పత్తి అయిన వస్త్రాలను శాలు వాలను ఉపయోగిం చాలి చేనేత వస్త్రాలను ఉపయోగించినట్లైతే దీని వెనుక ఉన్న నేతన్నలందరికి ఆర్థికంగా సహకారం చేసినట్టు ఉంటుంది..ప్రభుత్వం పక్షాన విద్యాశాఖ అధికారులను కోరుతున్న గణేష్ ఉత్సవాల సందర్భంలో అతిథులు వచ్చినప్పుడు కానీ ఇతర ఏ సంధర్భంలో అయినా సింథటిక్ శాలువాలు ఉపయోగించే బదులు కాటన్ వాడండి.బయట రాష్ట్రాల నుండి ఉత్పత్తి అయ్యే సింథటిక్ శాలువా బదులు మన తెలంగాణ లో మన నేతన్నలు ఉత్పత్తి చేసే కాటన్ వస్త్రాలను ఎవరికైనా బహుమానంగా ఇవ్వాలన్న , సన్మాన కార్యక్రమంలో అయినా కాటన్ టవల్స్ వాడండి.ఒకసారి కప్పిన తరువాత ఎందుకు ఉపయోగించుకోకుండా సింథటిక్ ను వాడి పర్యావరణాన్ని చెడగొట్టుకోవద్దు. పర్యావరణానికి అనుకూలంగా ఉండటంతో పాటు రోజు వారి ఉపయోగానికి వాడడం నేతన్నలకి అండగా ఉన్నట్టు ఉంటుంది అందరూ చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేసిన మంత్రి

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన వొడితల ప్రణవ్

- వరద కాలువల నిర్మాణానికి కృషి చేస్తా
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ప్రతి కాలనీలో మురికి కాలువ సమస్యలు ఉన్నాయి
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : వోడితల ప్రణవ్

జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్): ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి విడుదల ప్రణవ్. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ తో పాటు, పిట్టల వాడ, అంబేద్కర్ కాలనీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏరియా లో,16 వ వర్డ్ , మోతుకులగూడెం, కాలనీ లో గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలతో నీట మునిగిన ఇండ్లను హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు వరద భాదితులు ప్రణవ్ కు తమ సమస్యలు తెలియజేశారు. ముఖ్యంగా ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ తన వార్డులో ప్రణవ్ పర్యటించిన సందర్భంలో హౌసింగ్ బోర్డ్ సమస్యలపై స్పందించి కాలనీని రక్షించాలని ఆయన కోరారు. ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు తప్ప పనులు కాలేదని అధికారుల చుట్టూ పాలకవర్గం చుట్టూ తిరిగిన పని జరగలేదని మీ ఆధ్వర్యంలో వరద కాలువ నిర్మాణానికి నిధులు కేటాయిస్తే కాలనీవాసులు ప్రశాంతంగా ఉంటారని ఆయన తెలిపారు. స్పందించిన ప్రణవ్ మంత్రి వర్గం ప్రభాకర్ తో మాట్లాడి హౌసింగ్ బోర్డ్ సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం వర్షాలు వచ్చాయంటే ఇంట్లోకి నీళ్లు వచ్చి వస్తువులన్నీ తడిచిపోతున్నాయని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఎగువన ఉన్న మడిపల్లి, కొత్తపల్లి శ్రీరాముల పల్లి గ్రామాల నుండి వరద నీరు దిగువన ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీలోకి వస్తున్నాయని . గతంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు వచ్చి వరద కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటివరకు పనులను ప్రారంభించలేదని కాలనీవాసులు ప్రణవ్ కు మొరపెట్టుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని, వరద కాలువలు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం హరిత నగర్ లో కౌన్సిలర్ దిడ్డి రాముతో కలిసి ఆ కాలనీ సమస్యలను పరిశీలించారు. ముఖ్యంగా ఎక్కడ చూసినా డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిస్తే చాలా ఇబ్బందులు తొలిగిపోతాయని ప్రాణము తెలిపారు. ఈ కార్యక్రమంలోవోడితల ప్రణవ్ వెంట మున్సిపల్ కౌన్సిలర్లు, శ్రీపతి నరేష్ గౌడ్ దిడ్డి రాము పిట్టల శ్వేతా రమేష్ కాంగ్రెస్ నాయకులు, సుంకరి రమేష్ పూదరి రేణుక శివకుమార్ గౌడ్ గూడెపు సారంగపాణి దేశిని కోటి పర్లపల్లి నాగరాజు సజ్జు సలీం పాషా కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎల్ఐసి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్): విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు చాలా ఉపకరిస్తాయని అటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎల్. ఐ. సి శాఖ వారికి అభినందనలు తెలియజేస్తున్నాని . జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ప్రధానోపాధ్యాయులు డి.సుధాకర్ కొనియాడారు.. భారతీయ జీవిత బీమా సంస్థ ని స్థాపించి 68 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో జమ్మికుంట మండల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు మంగళవారం ఎల్ఐసి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీల కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ విక్టర్ ఇమ్యూనియల్ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనగా జమ్మికుంట బ్రాంచ్ డి. ఓ రాజేందర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందగా, ద్వితీయ

స్థానాన్ని శ్రీ కాకతీయ హై స్కూల్, తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థిని విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మర్రి అవినాస్, కె రవికుమార్ , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

-కాలనీల సమస్యలు చూస్తుంటే మనసు కలచివేస్తుంది
-కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం
-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్

జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) : హుజరాబాద్ నియోజకవర్గంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో నియోజకవర్గంలోని పలు గ్రామాలు వార్డులు నీట మునిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ తో కలిసి పర్యటించారు. ప్రణవ్ రాక సందర్భంగా స్థానిక కాలనీ మహిళలు ఆయనకు తమ బాధను వినిపించారు. వర్షాకాలం వస్తే ప్రాణాలను అరచేతి లో పెట్టుకొని జీవించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుసార్లు హౌసింగ్ బోర్డ్ కాలనీ ముంపునకు గురైనప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించిన పాపను పోలేదని అప్పటి ప్రజాప్రతినిధులు కూడా కంటి తుడుపు గా వచ్చి పరామర్శించి వెళ్లడం తప్ప సమస్యను పరిష్కరించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ నరేష్ మాట్లాడుతూ, గతంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు అమ్మవారు సాక్షిగా హౌసింగ్ బోర్డ్ అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి ఇప్పటివరకు సమస్యను పరిష్కరించ లేదని తెలిపారు. వారి సమస్యలు విన్న ప్రణవ్ తప్పకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వరద కాలువ నిర్మాణంతో పాటు సమస్యను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొత్తపల్లిలోని పలు వార్డుల్లో తిరిగిన ప్రణవ్ కు కౌన్సిలర్లు పిట్టల రమేష్ శ్వేత లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని వారికి తెలిపారు. అనంతరం 26 వ వార్డ్ కౌన్సిలర్ తన వార్డులో ఉన్న సమస్యలను ప్రణవ్ బాబు దృష్టికి 26 వ వార్డు సమస్యలను తీసుకొని వెళ్లి పరిష్కరించాలని తెలిపారు. అనంతరం అవార్డులో ఉన్న సమస్యలను గుర్తించిన ప్రణవ్ తప్పకుండా పెద్ద సమస్యలు ఇక్కడ ఉన్నాయని ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని పట్టణ అభివృద్ధిలో హరిత నగర్ ఏరియా చాలా దయనీయ స్థితిలో ఉందని తప్పకుండా హరిత నగర్ ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని త్వరలోనే శాశ్వత పరిష్కారానికి నిధులు మంజూరు చేసేలా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వీణవంక మండలంలోని పలు గ్రామాలలో ప్రణవ్ పర్యటించారు. వీణవంక నర్సింగాపూర్ మామిడిపల్లి లో కరీంనగర్ జమ్మికుంట రహదారి పనులను ఆయన పరిశీలించారు. వరద తాకిరి అధికంగా ఉండడంతో కొంత రోడ్డు ధ్వంసం కాగా దానిని మరమ్మతులు చేయించి త్వరగా అందుబాటులోకి తీసుకొస్తానని ఆయన తెలిపారు. మామిడాల పల్లి లోని ప్రభుత్వ పాఠశాలను ప్రణవ్ సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగదని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గూడెం సారంగపాణి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్ దిడ్డి రాము పిట్టల రమేష్ శ్వేత నాయకులు చిన్నింటి నాగేంద్ర పాతకాల అనిల్ సలీం గడ్డం దీక్షిత్ పాల్గొన్నారు

సీజనల్ వ్యాధులకు మెరుగైన వైద్యం అవసరం

- అధిక మోతాదులో స్టెరాయిడ్స్ వాడితే ప్రమాదం
- సొంత వైద్యం మంచిది కాదు
- సంజీవని మల్టీ స్పెషాలిటీ డాక్టర్ ఉడుగుల సురేష్ .

జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) : ప్రస్తుతం రాష్ట్రంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయని ప్రజలు జాగ్రత్తలు తీసుకోకుంటే తీవ్ర నష్టం వాటిల్లుతుందని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని జమ్మికుంట సంజీవని మల్టీ స్పెషాలిటీ డాక్టర్ ఉడుగుల సురేష్ ఎండి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఒక్కొక్కరికి ఒక రకమైన అనారోగ్య సమస్య ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. చాలామందికి ఈ సీజన్ లో కీళ్ల నొప్పులు ఒళ్ళు నొప్పులు విపరీతమైన జ్వరం అలసట జలుబు గొంతు నొప్పి లాంటి సమస్యలతో బాధపడుతూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఈ సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని తాగాలని దానికి తోడుగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ వ్యాధులు వచ్చినవారు త్వరగా నయం కావాలని ఆత్రుతతో అధిక మోతాదులో స్టెరాయిడ్స్ తీసుకొని తాత్కాలిక ఉపశమనం పొందుతున్నారు. కానీ దీని ద్వారా తాత్కాలికంగా ఉపశమనం లభించిన అధిక మొత్తంలో స్టెరాయిడ్స్ తీసుకోవడం వల్ల శరీరంలోని కిడ్నీల మీద ఇతర అవయాల మీద ఎఫెక్ట్ పడి పెద్ద సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ సలహాలు పాటించి తక్కువ మోతాదులో స్టెరాయిడ్స్ తీసుకొని వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించారు. యాంటీ బయోటిక్స్ టాబ్లెట్స్ అధిక మొత్తంలో వేసుకోవడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని ఎట్టి పరిస్థితుల్లోనూ యాంటీ బయాటిక్ టాబ్లెట్స్ అధిక మొత్తంలో వాడకూడదని ఆయన తెలిపారు. ఈ సమయంలో సొంత వైద్యం అసలే పనికిరాదని కచ్చితంగా అనారోగ్యం కలిగినప్పుడు స్థానిక డాక్టర్ను కలిసి వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించారు. వాళ్లు చెప్పారు వీళ్లు చెప్పారు అంటూ ఇష్టం వచ్చినట్లు మెడికల్ షాప్ లో టాబ్లెట్స్ తీసుకుని వాడితే భారీ నష్టం కలుగుతుందని అనవసరమైన రోగాలు కొని తెచ్చుకున్న వారు అవుతారని ఆయన తెలిపారు. అవగాహన లేక చాలామంది ఎవరో చెప్పారని టాబ్లెట్లు వాడడం మానుకోవాలని ఆయన సూచించారు. చిన్నచిన్న జబ్బులే కదా అని వదిలేస్తే పరిస్థితి విషమించి పోతుందని అనారోగ్యంగా ఉన్నప్పుడే డాక్టర్ను సంప్రదించి సరైన పద్ధతిలో మందులు వాడుకొని ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన సూచించారు. సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ముఖ్యంగా మహిళలకు గర్భిణీ స్త్రీలకు అనుభవజ్ఞులైన మహిళ వైద్యులు 24 గంటల సేవలు అందిస్తూ అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని మొట్టమొదటి చాతి వైద్య నిపుణులు సంజీవని హాస్పిటల్ లో 24 గంటలు సేవలు అందిస్తూ డాక్టర్ కిషోర్ కామిశెట్టి అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. అలాగే కీళ్లు ఎముకల కు సంబంధించిన ఆర్థోపెడిక్ డాక్టర్ ముషం సురేష్ కూడా అందుబాటులో ఉంటారని ఏ సమస్య వచ్చినా ఇక్కడ అన్ని రకాల వైద్య సేవలు పేదలకు అందుబాటు ధరల్లో అందిస్తూ సేవే లక్ష్యంగా సంజీవని హాస్పటల్ వైద్యులు ఐజ సేవల అందిస్తున్నారని ఆయన తెలిపారు.

వైద్యం కోసం ఆపన్న హస్తం అందించిన ఆల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 3(నినాదం న్యూస్): మహేందర్ వైద్య చికిత్సకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి రూ 50 వేల ఆర్థిక సహాయం సేవ చేయడం చాలా గొప్పనైన గుణమని సమాజంలో సముచిత స్థానం లభిస్తుందని కావున ప్రతి ఒక్కరు సేవ చేయాలనే భావం పెంపొందించుకొని భగవంతుని ఆశీస్సులు పొందాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ఆర్థిక చేయూత సమావేశానికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్ రెడ్డి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్ రెడ్డితో కలిసి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు నేటి పోటీ ప్రపంచంలో సేవా భావాలను తెలుసుకోవడమే కాకుండా వాటిని అమలు పరిచి అత్యుత్తమ స్థానాన్ని కైవసం చేసుకోవాలని సూచించారు. సహాయం కోరిన వారికి సహాయం అందించిన వలన కలిగే అనుభూతి చాలా విశిష్టమైనదని చెప్పారు. నేడు సమాజంలో చాలా మంది వివిధ రకాల సహాయం కోసం నిరీక్షిస్తున్నారని వారందరికి ప్రతి ఒక్కరు ఆపన్న హస్తం అందించినట్లైతే వారికి తాత్కాలిక ఉపశమనమే కాకుండా పెద్ద దిక్కుగా ఉంటుందని చెప్పారు.పత్రికా రంగంలో విశిష్ట సేవలనందిస్తు క్రీడారంగ వార్తలలో తనదైన ముద్ర వేసుకుని నిస్వార్థంగా సేవలందిస్తున్న మహేందర్ దురదృష్టావశాత్తు తీవ్ర విష జ్వరంతో అస్వస్థకు గురై హైద్రాబాద్లోని యశోదా ఆసుపత్రిలో చికిత్సపొందడం చాలా విచారకరమని చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉండడానికై పటిష్టమైన ఆరోగ్యాన్ని తిరిగి పొందడానికై మానవతా దృక్పదంతో అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి తరుపున రూ 50 వేల నగదును ఆర్థిక సహాయంగా అందించడం జరిగిందని చెప్పారు. ఈ సహాయాన్ని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధుల వారికి అందజేయడం జరిగిందని తెలుపుతూ త్వరగతిన వారు యోగ క్షేమాలతో సుఖసంతోషాలతో పునర్వైభవాన్ని పొందాలని ఆకాంక్షించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యా రంగంలోనే కాకుండా సేవా విభాగాల్లో సైతం అగ్రగామిగా ఉండడం చాలా అభినంద నీయమని చెప్పారు. వారికి ఆర్థిక సహాయం అందించడం పట్ల జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదిత్య ఆసుపత్రిలో ఉచిత ఫైబ్రోస్కాన్ పరీక్షలు

కోరుట్ల నినాదం న్యూస్ : (సెప్టెంబర్ 3): పట్టణంలోని ఆదిత్య ఆసుపత్రిలో మంగళవారం కాలేయ వ్యాధి నిర్ధారణ ఫైబ్రోస్కాన్ పరీక్షలు ఉచితంగా డాక్టర్ రంగనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద పెద్ద పట్టణాల్లో అందుబాటులో ఉండే 6 వేల 5 వందల రూపాయల విలువగల ఫైబ్రోస్కాన్ పరీక్షలు పరిసర ప్రజల సౌకర్యార్థం ఉచితంగా నిర్వహిన్నామని, అయిల్ ఫుడ్స్ తినకుండా కాలేయాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని ,.కాలేయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు మందు,మాంసంకు దూరంగా ఉండాలి అని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు ఎండి ఇక్బాల్,ఆరీఫ్,సిబ్బంది పాల్గొన్నారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన వోడితల ప్రణవ్

జమ్మికుంట, సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్) : వీణవంక మండలంలోని వాల్భపూర్ గ్రామంలో జీడీ అంకుష్, బేతిగల్ గ్రామంలో అంబాల నర్సయ్య, గోష్కుల కుమార్, వేముల సత్యమ్మ ఇటీవల మృతి చెందగా మంగళవారం వారి కుటుంబాలను పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్.వారి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వోడితల ప్రణవ్ బాబు వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, ఎక్కడి రఘుపాల్ రెడ్డి, జీడి దేవేందర్, ఈదునూరి పైడి కుమార్, గెల్లు శ్రీనివాస్, మాసాడి చొక్కా రావు, కామెడీ శ్రీపాల్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

చిలగడదుంపతో... మచ్చలేని సౌందర్యం

మనం తీసుకునే ఆహారం, మన సౌందర్య పోషణలో కీలక పాత్ర పోషిస్తుందని మనకు తెలుసు. ముఖ్యంగా మన డైట్‌లో తాజా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకుంటే వాటిలో సమృద్ధిగా ఉండే పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశ వంతంగా ఉంచుతాయని నిపుణులు చెబుతూ ఉంటారు. మీ అందాన్ని సంరక్షించుకో వడానికి, మీరు తీసుకునే ఆహారంలో రకరకాల కూరగాయలు తీసుకోవడం చాలా ముఖ్యం. సౌందర్య పోషణకు.. చిలగడదుంప సహాయపడు తుందని అంటున్నారు నిపుణులు. చర్మ ఆరోగ్యానికి మేలు చేసే.. అనేక పోషకాలు దీనిలో ఉన్నాయి. మీ అందాన్ని పెంపొందించడానికి.. చిలగడదుంపను ఎందుకు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

ఎండ దెబ్బతినకుండా కాపాడుతుంది...

చిలగడదుంపలో బీటా – కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్‌గా మారుతుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఏ సూర్యరశ్మి కారణంగా చర్మ కణాలు దెబ్బతిన కుండా రక్షి స్తుంది. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా రక్షిస్తుంది.?

ప్రకాశవంతమైన చర్మం అందిస్తుంది...

చిలగడదుంపలో బీటా – కెరోటిన్ అధికంగా ఉంటుందని మనకు తెలుసు. బీటా – కెరోటిన్ రిచ్ ఫుడ్స్ తరచూ తీసుకుంటే.. చర్మం మెరుస్తూ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అదనంగా, చిలగడదుంపలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. దీర్ఘకాలిక చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి.

యాంటీఏజింగ్ ఎఫెక్ట్స్...

చిలగడదుంపలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. దీనికి యాంటీఏజింగ్ గుణాలుఉంటాయి. విటమిన్ సి కొల్లాజెన్ సంశ్లేషణలో కీలక పాత్ర పోషిస్తుంది, ఇది చర్మ స్థితిస్థాపకత, ఇతర అంశాలను ప్రభావితం చేస్తుంది. చిలగడదుంపలోని విటమిన్ ఏ ముడతలు, పొడి చర్మాన్ని నివారించడానికి సహాయపడుతుంది. మీరు మృదువైన, యవ్వనంగా చర్మం సొంతం చేసుకోవాలనుకుంటే.. మీ డైట్‌లో చిలగడదుంపను కచ్చితంగా చేర్చుకోండి.

మచ్చలు మాయం...

చిలగడదుంపలోని యాంథో సైనిన్స్‌కు యాంటీఆక్సిడెంట్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఈ గుణాలు నల్ల మచ్చలు, పొక్కులను నివారిస్తాయి. చిలగడదుంపలో క్యాన్సర్ నిరోధక గుణాలు కూడా ఉన్నాయని.. అధ్యయనాలు చెబుతున్నాయి.

కొబ్బరిని కూరల్లో వేయడం ఆరోగ్యానికి మంచిదేనా

కొబ్బరినూనె, కొబ్బరి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని ఎలా వాడితే మంచిదో తెలుసుకోండి. కొబ్బరిని కూరల్లో వేయడం ఆరోగ్యానికి మంచిదేనా.. సాధారణంగా కొబ్బరినూనె ఆరోగ్యానికి మంచిది. కేరళ ప్రజలు దీనిని ఎక్కువగా వాడతారు. అయితే, దీనిని వాడడం మంచిది కాదని కొంతమంది భయపడతారు. అందులో నిజం ఉందా లేదా తెలుసుకోండి.

ఆరోగ్యానికి కొబ్బరి.. కొబ్బరి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని తక్కువగా వాడాలి. కొబ్బరి కూరల్లో వేస్తే బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. ఇందులో పీచు పదార్థం ఉంటుంది. అది ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్ అందించే లారిక్ యాసిడ్ కూడా ఇందులో ఉంటుంది. కానీ, కొబ్బరిని పాలలా చేసినప్పుడు ఫైబర్ తగ్గుతుంది.

ఎలా వాడాలి.. కొబ్బరిని ఫ్రై చేసి తినడం మంచిది కాదు. ఎందుకంటే కొబ్బరిని వేడి చేసినప్పుడు అందులోని సుగంధ పాలీసైక్లిక్ హైడ్రోకార్బన్స్ ఏర్పడతాయి. కొబ్బరిని కాల్చినప్పుడు ఎర్రగా అయిపోతుంది. దీని వల్ల అసిడిటీ, గుండెల్లో మంట, పేగు సమస్యలు వస్తాయి.

బాడీలో కొలెస్ట్రాల్ పెరిగితే ఈ లక్షణాలు ఉంటాయ్..?

కొబ్బరి తురుము, పాలు.. కొబ్బరి తురుము వేసినా పాలను తక్కువగా వేయడం మంచిది. ఇది శరీరానికి శక్తిని అందించగలదు. ఇందులో మాంగనీస్, సెలీనియంలు ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఆరోగ్యకరమైన ఆహారం కూడా. ఇది చెడు కొలెస్ట్రాల్‌ని పెంచి మంచి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది కాబట్టి, ఇందులోని కొవ్వు వల్ల కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. ఇక కొబ్బరి పాలు, కొబ్బరితో ఫుడ్ చేసి తింటే త్వరగా ఆకలి అవుతుంది. కాబట్టి, దీన్ని తక్కువగా తీసుకోవాలి. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. మధుమేహం ఉన్నవారికి ఆర్థరైటిస్ ఉంటే ఈ **లక్షణాలుంటాయ్...?**

మొత్తంగా.. మొత్తంగా కొబ్బరి ఆరోగ్యానికి మంచిది. అలా అని ఎక్కువగా తినడం, ఫ్రై చేసి తినడం అంత మంచిది కాదు. కొద్ది పరిమాణంలో అది కూడా అలానే తినడం మంచిది. దీనిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



మార్కెట్

ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ లాభాల్లో మొదలైంది. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూలతో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. మధ్యాహ్నం వరకు కోలుకున్నా.. చివరలో మళ్లీ నష్టాల్లోకి జారుకున్నది. ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 4.41 పాయింట్ల పతనంతో 82,555.44 వద్ద ముగిసింది. నిఫ్టీ 1.15 పాయింట్ల లాభంతో 25,279.85 వద్ద స్థిరపింది. నిఫ్టీలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ లాభపడ్డాయి. ఓఎన్‌జీసీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. మీడియా, పవర్, మెటల్, రియాల్టీ మరియు ఆయిల్, గ్యాస్ 0.5-1.5 శాతం పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ స్వల్ప లాభాలతో ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగింది. అబాట్ ఇండియాతో సహా 250కి పైగా స్టాక్‌లు బీఎస్ఇలో 52 గరిష్ఠానికి చేరాయి. ఇందులో బాంబే బర్మా, ఎరిస్ లైఫ్, గోద్రెజ్ ఇండస్ట్రీస్, హెచ్‌ఎఫ్‌సీఎల్, జిందాల్ సా, జేఎం ఫైనాన్షియల్, లుపిన్, ఎంఅండ్‌ఎం ఫైనాన్షియల్, ఎంఫాసిస్, ఒరాకిల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, పీసీబీఎల్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, పీఐ ఇండస్ట్రీస్, పాలీ మెడిక్యూర్, క్వెస్ కార్ప్, వోల్ట్, శ్రీరామ్ ఫైనాన్స్ ఉన్నాయి.

లిస్టింగ్‌లో అదరగొట్టిన ప్రీమియర్ ఎనర్జీస్: మదుపర్ల సంపద డబుల్!

మార్కెట్ మొదలయ్యేసమయానికి ఎన్ఎస్ఈలో రూ.990 వద్ద షేర్లు ప్రారంభమయ్యాయి. అంటే ఇష్యూ ధర రూ.450తో పోలిస్తే 120శాతం ప్రీమియంతో దూసుకెళ్తోంది. ఇక బీఎస్ఈలో రూ.991 (120.22శాతం ప్రీమియం) వద్ద లిస్టింగ్ అయింది. ప్రీమియర్ ఎనర్జీస్ ఐపీఓ ధరల శ్రేణిని కంపెనీ రూ.427- 450 గా నిర్ణయించింది. ఈ ఐపీఓ ద్వారా రూ.1,291.40 కోట్ల విలువ చేసే కొత్త షేర్లతో పాటు 3.42 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించింది. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.2,830.40 కోట్లు సమీకరిం చాలని నిర్ణయించింది. ఈ ఐపీఓ అంచనాలకు మించి మార్కెట్‌లో రాణించింది. ఆగస్టు 29 నాటికి 75రెట్లు సబ్‌స్క్రిప్షన్ నమోదు చేసుకుంది. ఇక సబ్‌స్క్రిప్షన్ ముగిసేసరికి నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 50.98 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు విభాగంలో 212.42 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల విభాగంలో 7.44 రెట్ల సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. దీంతో ఈ ఐపీఓలో పెట్టుబడి పెట్టిన వారు 110శాతం లాభాన్ని పొందారు. ఇక కంపెనీ విషయానికొస్తే.. 1995 స్థాపించిన ప్రీమియర్ ఎనర్జీస్ ఇంటిగ్రేటెడ్ సోలార్ సెల్స్, ప్యానెల్‌లను ఉత్పత్తి చేస్తోంది. కంపెనీకి చెందిన ఐదు తయారీ కేంద్రాలు తెలంగాణలోనే ఉన్నాయి. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, కొటక్ మహీంద్రా క్యాపిటల్, జేపీ మోర్గాన్ కంపెనీ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. మధ్యాహ్నం 12:30 గంట సమయంలో ఈ స్టాక్ ఎన్ఎస్ఈలో 90.61శాతం లాభంతో రూ.858 వద్ద ట్రేడ్‌అవుతోంది.

భారత్ వృద్ధి 7%.. అంచనాలు సవరించిన ప్రపంచబ్యాంక్

భారత జీడీపీ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంక్ సవరించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది. గతంలో 6.6 శాతంగా నమోదు కావొచ్చని పేర్కొన్న ప్రపంచబ్యాంక్.. తన అంచనాలను మార్పు చేసింది. వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థికవ్యవస్థ ఆశించిన స్థాయిలో రికవరీ అవుతుండడమే దీనికి కారణమని విశ్లేషించింది. ప్రపంచ భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నా భారత్ ఆర్థికవ్యవస్థ రాణిస్తుందని పేర్కొంది. ఏప్రిల్- జూన్ త్రైమాసికానికి ఇటీవల భారత జీడీపీ వృద్ధి రేటు నెమ్మదించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం వెలువరించిన గణాంకాల ప్రకారం 6.7 శాతంగా నమోదైంది. ఎప్పుడో ఈ గణాంకాలు వెలువడాల్సిఉన్నా.. ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడ్డాయి. ఇటీవల ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష సమావేశంలో భారత్ తొలి త్రైమాసికంలో 7.1 శాతం వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేసింది. కానీ అంతకంటే తక్కువే నమోదైంది. ఈ క్రమంలోనే నొమురా పూర్తి ఏడాదికి వృద్ధి అంచనాలను 6.9 శాతం నుంచి 6.7 శాతానికి తగ్గించింది. గోల్డ్‌మాన్ శాక్స్, జేపీ మోర్గాన్ వంటి సంస్థలు 6.5 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నాయి. ప్రపంచబ్యాంక్ మాత్రం 7 శాతం నమోదుకావొచ్చని పేర్కొనడం గమనార్హం.

రూ.2వేల నోట్లు 97.96 శాతం బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చేశాయ్ : ఆర్బీఐ

చలామణి నుంచి దాదాపు 97.96 శాతం మేర రూ.2వేల నోట్లు తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోమవారం ప్రకటించింది. ఇంకా రూ.7,261 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని, అవి రావాల్సి ఉందని స్పష్టం చేసింది. 2023 మే 19న చలామణి నుంచి రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. నాడు చలామణిలో ఉన్న ఈ నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇదిలావుంటే నిరుడు అక్టోబర్ 7దాకా దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో రూ.2,000 నోట్ల మార్పిడి జరిగింది. ఆ తర్వాత నుంచి హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రమే ఈ మార్పిడికి వీలుంది. అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీఐ శాఖల్లో రూ.2వేల నోట్లు మార్చుకోవచ్చు. కాగా, కేంద్ర ప్రభుత్వం నవంబర్ 2016లో రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు చలమాణిలో ఉన్న రూ. 1,000, రూ.500 నోట్లను రద్దు చేసి రూ.2వేల నోట్లను చలామణిలోకి తెచ్చింది.

ఐఐటీ బాంబే విద్యార్థులకు బంపర్ ఆఫర్

22 మందికి రూ కోటికి పైగా వేతన ప్యాకేజ్

ఐఐటీ బాంబే 2023-24 విద్యా సంవత్సరానికి ప్లేస్‌మెంట్ సీజన్‌ను విజయవంతంగా పూర్తిచేసు కుంది. 1475 మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ దక్కించుకున్నారని ఐఐటీ బాంబే ఓ ప్రకటనలో పేర్కొంది. 2023-24 ప్లేస్‌మెంట్స్ సీజన్‌లో సగటు వార్షిక వేతనం రూ. 23.5 లక్షలుగా ఉంది. ఇక 22 మంది విద్యార్థులు ఏకంగా రూ. కోటికి పైగా వేతన ప్యాకేజ్‌లను సొంతం చేసుకున్నారు. ఇంజనీరింగ్, టెక్నాలజీ రంగాల్లో అత్యధిక విద్యార్థులకు ఆఫర్లు లభించాయి. వివిధ ఇంజనీరింగ్ డొమైన్లలో 430 మంది విద్యార్థులకు 106 కోర్ ఇంజనీరింగ్ కంపెనీలు ఎంట్రీ లెవెల్ పొజిషన్స్‌ను ఆఫర్ చేశాయి. గత ఏడాదితో పోలిస్తే ఐటీ, టెక్ హైరింగ్ ఈ ఏడాది స్వల్ప వృద్ధి నమోదు చేయడం విశేషం. క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా 307 మంది విద్యార్థులను 84కిపైగా కంపెనీలు ఐటీ, సాఫ్ట్‌వేర్ జాబ్‌లను ఆఫర్ చేశాయి. ఇంజనీరింగ్ రంగం ద్వారా ఐటీ రంగం రెండో అతిపెద్ద రిక్రూటర్‌గా నిలిచింది. ఆపై ట్రేడింగ్, బ్యాంకింగ్, ఫిన్‌టెక్ కంపెనీలు కూడా నియామకాల్లో పలువురు విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి. ఈ ఏడాది 33 ఫైనాన్షియల్ సేవల కంపెనీలు 113 ఆఫర్లను విద్యార్థులకు అందించింది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, ప్రోడక్ట్ మేనేజ్‌మెంట్, మొబిలిటీ, 5జీ, డేటా సైన్స్, ఎడ్యుకేషన్ ప్రొఫైల్స్ కూడా మెరుగైన హైరింగ్ ట్రెండ్స్ నమోదు చేశాయి. ప్లేస్‌మెంట్స్‌లో 388 కంపెనీలు చురుకుగా పాల్గొనగా, 364 కంపెనీలు ఆఫర్లను అందించాయి.

పర్వతం ఎక్కుతూ 10000 అడుగుల నుంచి కిందకు పడిపోయాడు

ఆడి ఇటలీ బాస్ విషాదాంతం

ఇటలీ-స్విట్జర్లాండ్ సరిహద్దుల్లో ఆదివారం పర్వతారోహణ చేస్తూ ఆడి ఇటలీ బాస్ ఫ్రబ్రిజియో లోంగొ (62) మరణించారు. పదివేల అడుగుల ఎత్తు నుంచి పడిపోవడంతో ఆయన ప్రాణాలు విడిచారు. పర్వతారోహణను ఇష్టపడే లోంగొ తరచూ ఇలాంటి సాహసాలు చేస్తుంటారు. లోంగొ సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సేఫ్టీ ఎక్విప్‌మెంట్‌ను కలిగిఉన్నప్పటికీ ఈ విషాదం చోటుచేసుకుంది. లోంగొ పడిపోవడం గమనించిన మరో క్లైంబర్ వెంటనే ఎమర్జెన్సీ సర్వీసులకు సమాచారం అందించారు. ఆపై లోంగొ మృతదేహాన్ని హెలికాప్టర్ టీం 700 అడుగుల లోతైన లోయలో గుర్తించింది. ఘటనా స్థలంలోనే లోంగొ మరణించారని అధికారులు ప్రకటించారు. లొంగో మృతదేహాన్ని సమీప పట్టణమైన కరిసొలోకు తరలించారు. ఈ ఘటన ఎలా జరిగిందనే వివరాలను తెలుసుకునేందుకు స్థానిక అధికారులు విచారణను చేపట్టారు. లోంగొ 2012లో ఆడిలో చేరి ఆపై ఏడాదికే ఇటలీ డివిజన్ హెడ్‌గా పదోన్నతి పొందారు. 1987లో ఆటోమొబైల్ పరిశ్రమలో లోంగొ తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆపై ఆయన ఫియట్, లాన్సియా వంటి ప్రముఖ బ్రాండ్లలో పనిచేశారు. గొప్ప నాయకుడిని కోల్పోయామని లోంగొ మృతిపై ఆడి ప్రతినిధి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన నమ్మే విలువలు, ప్రతి ఒక్కరి పట్ల చూపే శ్రద్ధ ఆడిని గౌరవప్రదమైన పని ప్రదేశంగా మార్చాయని అన్నారు.

మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన 'పెంచాల'

-సహాయకచర్యల్లో భాగస్వామినవుతానని స్పష్టం

గోదావరిఖని సెప్టెంబర్ 03 (నినాదం న్యూస్):
మంగళవారం అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద ఉధృతిని పరిశీలించడానికి వచ్చిన పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సంఘటిత, అసంఘటిత కార్మిక సంఘాల కన్వీనర్ పెంచాల తిరుపతి మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రస్తుత వానలు,వరదల నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల సహాయక చర్యల్లో తమ ఆదేశానుసారం తానూ భాగస్వామినవుతానని, సహాయసహకారాలందిస్తానని మంత్రి,ఎమ్మెల్యేలకు తిరుపతి విన్నవించారు.

పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొమురవెల్లి భాస్కర్

-గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొమురవెల్లి రామ్మూర్తి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 03 (నినాదం న్యూస్):
సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షు డిగా రెండవసారి కొమురవెల్లి భాస్కర్,గౌరవా ధ్యక్షుడిగా కొమురవెల్లి రామ్మూర్తి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం సుల్తానాబాద్ ఆ ర్యవైశ్య భవన్ లో ఎన్నికలు జరిగాయి.అధ్యక్షు డిగా భాస్కర్ తో పాటు సెక్రటరీగా తొడుపునూరి రాజేంద్రప్రసాద్,కోశాధికారిగా కొమురవెల్లి (కేబి) శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అలాగే పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు గా బా దం వాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కా ర్యదర్శి అల్లంకి లింగమూర్తి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చై ర్మన్ చకిలం మారుతి,పల్ల శ్రీనివాస్,ఎల్లంకి రాజ న్న,శివనత్రి ప్రసాద్,అల్లంకి హరీష్,రామిడి హాసి ని తో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని అభినంది స్తూ ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కృషి ఫలితమే రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు

-కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధికార ప్రతినిధి బెంద్రం రాజిరెడ్డి

గోదావరిఖని సెప్టెంబర్ 03 (నినాదం న్యూస్):
రామగుండం నియోజకవర్గానికి 1800 మెగావాట్ల పవర్ ప్లాంట్ కి శంకుస్థాపన చేసిన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ రామగుండ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తు ముందుకు సాగుతున్నారని రాజిరెడ్డి అన్నారు. అలాగే ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కి సహకరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి మంగళవారం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి భింద్రం రాజిరెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి భింద్రం రాజిరెడ్డి, ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎండి సర్వర్, జూల పోషం, చంద్రప్రకాష్ రెడ్డి, విజయ్, ముందయ్య,యువజన విభాగం నాయకుడు పల్లె హరీష్ రెడ్డి, 14 డివిజన్ ఇంచార్జ్ బూర్ల శ్రీనివాస్, మల్లేష్, టేకు ఎల్లయ్య, డానియల్ సారమ్మ ఎల్లయ్య సీతమ్మ, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

-చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్03(నినాదం న్యూస్):

కాల్వశ్రీరాంపూర్ మండలంలో వరదలో కొట్టుకు పోయి మృతి చెందిన ఇరువురి కుటుంబ సభ్యులను మంగళవారం పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయ రమణరావు పరామర్శించారు. మీర్జంపేట కారోబార్ చెప్యాల పవన్, భేతిగల్ కు చెందిన గోస్కుల కుమార్ వరదలో కొట్టుకు పోయి మృతి చెందిన సంగతి తెల్సిందే. వీరిద్దరి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున రూ. 5లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియో చెక్కులను ఎంపీ, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వరద ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు, సందర్శిస్తున్నారన్నారు. స్వయంగా బాధితులను కలిసి సమస్యలు తెలుసుకుంటున్నారని తెలిపారు.వరద తాకిడికి ఖమ్మం జిల్లా అతలాకుతుల మైతే మంత్రులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి అక్కడే ఉండి సమస్యలను తెలుసుకుంటున్నారన్నారు. వరదల విపత్తుకు ప్రాణాలు నష్టపోతే గత ప్రభుత్వంలో రూ. నాలుగు లక్షలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. ఐదు లక్షల కు పెంచింది అన్నారు. బీఆర్ఎస్ వరదను రాజకీయం చేస్తుంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల అధికారంలో ఉండగా పంటలు నష్టపోయిన ప్రాణాలు పోయిన ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వలేద న్నారు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయ భూములలో ఇసుక మేటలు వేసిన పొలాలు, పత్తి పంటకు నష్టం జరిగితే వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే చేయించి ఎకరాకు పదివేల ఆర్థిక సహాయం ఇవ్వనున్నట్లు తెలిపారు. విపత్తులతో ప్రాణాలు పోతే పశువులకు 50,000 గొర్రెలు మేకలకు 5,000 ప్రభుత్వం ఇస్తుంద న్నారు.

వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు
- ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు

గోదావరిఖని సెప్టెంబర్ 03 (నినాదం న్యూస్):
జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని . అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు తెలిపారు .మంగళవారం రోజున రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ , పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ల తో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు సామ్యర్థం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తీరును పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేస్తూ , అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఎస్ ఆర్ ఎస్ పి , కడెం ప్రాజెక్టుల నుండి పెద్దఎత్తున వరద ప్రవాహం ఎల్లంపల్లి కి రావడంతో 33 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని , రెవెన్యూ పోలీస్ మున్సిపల్ , నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోషకాహారం పై శ్రద్ధ వహించాలి

- జిల్లా కోఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్
- లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ

సుల్తానాబాద్, సెప్టెంబర్ 03 (నినాదం న్యూస్):
ప్రతి విద్యార్థి పోషకాహారం పై శ్రద్ధ వహించాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పోషకహారం ఎంతో అవసరమని లైన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని పూసాల గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోషకాహారం పై అవగాహన కార్యక్రమంనిర్వహించారు.అనం తరం 100 మంది విద్యార్థులకు పండ్లు,బిస్కెట్ ప్యాకెట్లు,పల్లి పట్టీలను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పో షకాహారం పై శ్రద్ధ వహిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ప్రతి సంవత్సరం జాతీయ పోషకాహార వారోత్సవాన్ని సెప్టెంబరు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని తెలిపారు.విద్యార్థులు అవసరమైన మొత్తంలో పోషకాహారాన్ని తీసుకో లేక పోతున్నారని,పోషకాహార లోపాన్ని గుర్తించి వారికి ఉన్నత విద్యను అందించడమనే లక్ష్యం తో భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం పౌష్టికా హారంపై ప్రాముఖ్యత,అవగాహన కల్పిస్తున్నార ని పేర్కొన్నారు.ప్రజలు ఆహారంలో ముఖ్యమైన పోషకాలు విటమిన్లు,ఖనిజాలు,ప్రోటీన్లు,క్రొవ్వు లు, నీరు,కార్బోహైడ్రేట్లు తీసుకోవడం వల్ల సం పూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.దేశంలో ని ప్రతి పౌరుడు సరైన పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించడం జాతీయ పో షకాహార వారోత్సవాల యొక్క ముఖ్యలక్ష్యం అ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, పూసాల సాంబమూర్తి,నాగమ ల్ల ప్రశాంత్ కుమార్,చకిలం వెంకటేశ్వర్లు పాఠ శాల ఉపాధ్యాయులురామకృష్ణ,ఉమారాణి,ల క్ష్మణ్, తిరుపతిరావు,సుమలత,వెంకటేశ్వర్లు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

పోషణ మాసాన్ని విజయవంతం చేయాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 03(నినాదం):
పోషన్ మహ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ అన్నారు.జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో 7వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్ ను ఆమె మంగళవారం ఆవిష్కరించారు.పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించడానికి చేపడుతున్న ఒక గొప్ప కార్యక్రమమని అన్నారు. పోషణ మాసం కార్యక్రమాలు సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరగనున్నాయని తెలిపారు. పోషణ్ మాసం కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా, ప్రాజెక్ట్, మరియు ఆంగన్వాడీ కేంద్ర స్థాయిల్లో వివిధ కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,డీఎంహెచ్వో ప్రమోద్ కుమార్, డీఈవో మాధవి, సిడిపిఓ లు కవిత, అలేఖ్య, పుష్పలత, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎద్దు ఏడిసిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్రలో లేదు..!

- చెయ్యి గుర్తుకి ఓటు వేసిన పాపానికి అదే చేత్తో రైతులను నట్టేటా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ధర్నా కార్యక్రమంలో కందుల సంధ్యారాణి

గోదావరిఖని సెప్టెంబర్ 03 (నినాదం న్యూస్):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పంట రుణం మాఫీ చేయ్యాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆద్వర్యంలో పెద్దేత్తున ధర్న కార్యక్రమం చేపట్టడం జరిగింది....ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...ఎద్దు ఏడిసిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్ర లో లేదని అన్నారు.చెయ్యి గుర్తుకి ఓటు వేసిన పాపానికి అదే చేత్తో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు...ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల వరకు రుణమాఫీ రైతులందరికీ చేస్తాం అని చెప్పి, ఇప్పుడు 13 కొర్రీలు పెట్టీ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని, దాదాపు 50లక్షల మంది అర్హులైన రైతులు ఉంటే 20లక్షల మందికి కూడా రుణ మాఫీ చేయలేదన్నారు. దేవుని నెత్తి మీద చెయ్యి పెట్టీ ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తాం అని ఒట్లు వేసి ఇప్పుడు రైతుల కడుపు మీద కొట్టడం జరిగిందనీ గుర్తుచేశారు..బడ్జెట్ లో ఆర్భాటంగా 31000 కోట్లు పెట్టీ అసలుకు వచ్చేసరికి కొసరు 17000 కోట్లు మాత్రమే మాఫీ చేసాము అని ప్రభుత్వం చెప్తుంది. రైతులు అంటేనే కాంగ్రెస్ కి చిన్నచూపు. రుణమాఫీ లేదు, రైతు బంధు 15000 కాదు కనీసం 10వెలు కూడా అర్హులకు రావట్లేదన్నారు.రైతు పంట భీమా పథకం ఊసు లేదని, వడ్లకు క్వింటాల్ కి 500 బోనస్ ఇవ్వలేదని ఇలా ప్రతి అంశం లో రైతుని మోసం చేయాలి అని కాంగ్రెస్ కంకణం కట్టుకున్నదని తెలిపారు. కాంగ్రెస్ కేవలం హైడ్రా పేరు చెప్పి హైదారాబాద్ చుట్టే తిరుగుతుందన్నారు. మరి మిగితా జిల్లాల ప్రజలు అంటే పట్టింపు లేదా? ఇది ప్రజా పాలన కాదు దగా పాలన అని ఎద్దేవా చేసారు.తక్షణ చర్యలు తీసుకొని రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఈ నిరసన కార్యక్రమాలు కాస్త ఉద్యమ కార్యాచరణగా రూపుదిద్దుకుంటాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కందుల సంధ్య రాణీ, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ, బోడకుంట సుభాష్, కోమల మహేష్, కొండపర్తి సంజీవ్,బీజేపీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, బాణాల స్వామి, కోడూరి రమేష్, గోపగాని నవీన్ గౌడ్, అందే రాజ కుమార్ , బుంగ మహేష్, మామిడి వీరేశం, గుర్రం సురేష్, కన్నూరు భాస్కర్, కుర్ర రాజేందర్, ఈదునూరు చిరంజీవి,పల్లికొండ నర్సింగ్, తడగొండ నర్సయ్య, సిలివేరు అంజి, మాడ ప్రభాకర్ రెడ్డి, బోడకుంట మల్లేష్, బొడ్డు రాజమల్లు, లగిషెట్టి తిరుపతి, కందుల కిషన్, కొల్లూరి లచ్చన్న, రాజేష్ నాయక్, భాగ్య తదితరులు పాల్గొన్నారు...

పిఆర్టియుటిఎస్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక

మంథని సెప్టెంబర్ 3(నినాదం న్యూస్):

పి ఆర్ టి యు టిఎస్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏ క్లాస్ పూర్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ దొమ్మటి రవి గుంజపడుగు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కల్వల స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు.తన ఎన్నికకు కృషి చేసిన జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ ప్రధాన కార్యదర్శి గందు కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా పొలాల పండుగ

సిర్పూర్, సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):
సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో రైతులు సోమవారం పొలాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. తమతోపాటు పొలం పనులు చేసే పశువుల కొమ్ములకు రంగులు వేసి, తమదైన సాంప్రదాయ రీతిలో అలంకరించారు. గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి తమ ఆరాధ్య దైవ ఆలయాల చుట్టూ పశువులతో ప్రదక్షణం చేశారు. సాయంత్రం పశువులకు ప్రత్యేక నైవేద్యం పెట్టారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పొలాల పండుగను ఎంతో ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. నియోజకవర్గంలోని రైతులు ఈ పండుగను వారి బంధువుల సముఖంలో గొప్పగా జరుపుకోవడం విశేషం.

తెలంగాణకు గుండెకాయ ఎల్లంపల్లి ప్రాజెక్టు

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్
- వరద ఉధృతి దృష్ట్యా ఎవ్వరూ గోదావరిలోకి వెళ్ళవద్దు

గోదావరిఖని సెప్టెంబర్ 03 (నినాదం న్యూస్):
తెలంగాణకు గుండెకాయ లాంటి ప్రాజెక్టు ఎల్లంపల్లి ప్రాజెక్టు అని దీని ద్వారా సాగునీరు, త్రాగునీరు అందిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. మంగళవారం మక్కాన్ సింగ్ ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి కొబ్బరికాయ కొట్టి, గోదావరమ్మకు చీర, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ఈప్రాంతం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తూన్నాయని పై ప్రాంతంలో ఉన్న శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్టుల నుండి గోదావరి నీరు వస్తుండడంతో నిన్న 6 లక్షల క్యూసెక్కుల నీరు, నేడు 5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారన్నారు. రామగుండం ప్రాంతంలో శానిటరీ, కెనాల్స్ లో మట్టి తీపించడం, గ్రామాల్లో అందరినీ హెచ్చరించడం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా సవ్యంగా నీరు వెళుతోందని అన్నారు. పక్కృతికి వ్యతిరేకంగా మేడిగడ్డ బ్యారేజి కట్టి, సుందిళ్ళ బ్యారేజి రివర్స్ పంపింగ్ వాటర్ ఉండడం వల్ల ఆరోజు వాటర్ ప్రభావం చూపిందన్నారు. ఈరోజు సుందిళ్ళ గేట్లు ఎత్తివేత, మేడిగడ్డ పనిచేయక పోవడం వల్ల సాఫీగా గోదావరి ఉరకలేస్తుందన్నారు. వరద ఉధృతి దృష్ట్యా ఎవ్వరూ కూడా గోదావరిలోకి వెళ్ళొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, మడ్డి తిరుపతి, కొక్కెర రమేష్, పెండ్యాల మహేష్, గాదె సుధాకర్, పెంద్రు హనుమాన్ రెడ్డి, గుమ్ముల శ్రీకాంత్, పూదరి సత్తయ్య, కొదురుపాక పవన్, మడ్డి వెంకటేష్, ఆవుల గోపాల్ యాదవ్, శ్యాం, మడ్డి సాగర్, గజ్జెల నాగరాజు, అధికారులు బుచ్చిబాబు, శరత్ బాబు, జి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొలాల పండుగ

సిర్పూర్, సెప్టెంబర్ 02(నినాదం న్యూస్):
సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో రైతులు సోమవారం పొలాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. తమతోపాటు పొలం పనులు చేసే పశువుల కొమ్ములకు రంగులు వేసి, తమదైన సాంప్రదాయ రీతిలో అలంకరించారు. గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి తమ ఆరాధ్య దైవ ఆలయాల చుట్టూ పశువులతో ప్రదక్షణం చేశారు. సాయంత్రం పశువులకు ప్రత్యేక నైవేద్యం పెట్టారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పొలాల పండుగను ఎంతో ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. నియోజకవర్గంలోని రైతులు ఈ పండుగను వారి బంధువుల సముఖంలో గొప్పగా జరుపుకోవడం విశేషం.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

మంథని సెప్టెంబర్ 3(నినాదం న్యూస్): మంథని మున్సిపల్ పరిధిలోని పలు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కు మాజీ ఉప సర్పంచ్ న్యాయవాది ఇనుముల సతీష్ వినతిపత్రం అందజేశారు. హైకోర్టు లో పిల్ విచారణ కొనసాగుతూ కేసు పెండింగ్ లో ఉండగా,మరోవైపు అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తూ, సీజ్ చేసిన భవనాలను తిరిగి వినియోగంలోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నరని అన్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ హైకోర్టు రిజిస్ట్రార్ రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. మంథని మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వాజ్యంపై (పిల్)విచారణ కొనసాగుతూ...కేసు పెం డింగ్ లో ఉండగా, మరోవైపు మంథని మున్సిపల్ టాస్ఫోర్స్ యంత్రాంగం మార్చి 12 కొన్ని అక్రమ నిర్మాణాలు అంటూ మూడు భవనాలను పాక్షికంగా కూల్చివేసి, మరో రెండు భవనాలను సీజ్ చేయగా ప్రస్తుతం అక్రమ నిర్మాణాలల్లో మరల కట్టడాలు మొదలు అవ్వగా... సీజ్ చేసిన "మంథని రెడ్డి సేవా సంక్షేమ సంఘం "భవనాలను కూడా సీజ్ తొలగించాలని చేస్తున్న ప్రయత్నాలను అధికార యంత్రాంగం అడ్డుకొని, సీజ్ ప్లెక్సీ లను తొలగించిన వారిపై కేసులు నమోదు చేసి అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, వాటిని పూర్తిగా తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

హస్తం గూటికి మాజీ ప్రజా ప్రతినిధులు

-కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

కాగజ్ నగర్ సెప్టెంబర్ 3 (నినాదం న్యూస్):

కొమరం భీమ్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గూటికి పలువురు బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, కార్యకర్తలు చేరికయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేరారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు గజ్జెల సురేష్ - జయ లక్ష్మి అధర్వంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేహగాం మండలంలోని ఇట్యాల,రాళ్లవాగు,బోర్ల కుంట, కోత్ మీర్,గొర్రె గుట్ట గ్రామాలనుండి పలువురు మాజి ఎంపీపీ తాజా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువకులు పలువురికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ పిల్లల శంకరయ్య,మాజీ సర్పంచ్ లు మురళీ, రాంటెంకి మల్లేష్,పెద్ది శ్రీనివాస్, రైతు కమిటీ అధ్యక్షుడు కొండ్ర జగ్గ గౌడ్, ఉప సర్పంచ్ ఎస్కే షారిఫ్,బిఆర్ఎస్ యూత్ ఉప అధ్యక్షుడు సిద్ధం సంతోష్ పార్టీ కార్యకర్తలు,నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్ళు ఉన్నారు .

వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే

చింతపల్లి, సెప్టెంబర్రం 3(నినాదం న్యూస్): వరద బాధితు లకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. డిండి మండల పరిధి లోని గోనబోయినపల్లి గ్రామానికి చెందిన పలువురు చేపలు పట్టటానికి వెళ్లి సిద్దాపూర్ శివారులోని రాతి బండ సమీ పంలో చిన్నపిల్లలతో సహా 10 మంది చెంచులు వరదలో చిక్కుకున్న విషయం తెలుసుకొని వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాగులో చిక్కుకున్న వారిని మంగళవారం రెస్క్యూ టీం సహకారంతో పోలీసుల పర్యవే క్షణలో దగ్గరుండి ఆయన దరి చేర్చారు. సిద్దాపురం సమీ పంలో చిక్కుకున్న పదిమందిని రక్షించడంలో స్థానిక ఎమ్మె ల్యే బాలు నాయక్ తో పాటు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణలు బాధితులు ఒడ్డుకు చేరేవరకు వరద ప్రాంతం లోనే సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా మరణించిన వ్యక్తుల కుటుం బాలకు అందించే ఎక్స్ గ్రేషియాను రూ. 4 లక్షల నుంచి రూ.5 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ. 10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశించినట్లు అని తెలిపారు. అధికారులంతా అప్రమ త్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయా లని చెప్పారు. ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆయన అన్నారు. భారీ వర్షాలు,వరదలతో వాటిల్లిన నష్టంపై అన్ని విభాగాల నుంచి ప్రాథమిక నివేదికలు తెప్పించి, బాధితులను ఆదుకోవాలి అని అన్నారు. వరదలో చిక్కుకున్న పదిమందిని రక్షించిన రెస్క్యూ టీం ను, స్థానిక పోలీసులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో డిండి, అచ్చంపేట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లిక్.. క్లిక్

పోలెక్కిన పచ్చదనం...

అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఫోటోనే సాక్ష్యం



కాటారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎలా పని చేస్తున్నారని ఈ ఫోటోనే సాక్ష్యం. ప్రమాదాలు జరుగుతే కానీ పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు ఎవరికి ఏ ప్రమాదాలు జరుగుతే మాకేంటి మా జీతాలు మాకు వస్తున్నాయి. ఇలాంటి సమస్యలతో మాకేం పని అనే రీతిలో విద్యుత్ శాఖ అధికారులు తనకేం పట్టనట్టు ఉంటున్నారు. ఇలాంటి దృశ్యాలు "నినాదం" క్లిక్ మనిపించింది.

– తోట కోటేశ్వర్ పటేల్. కాటారం. నినాదం న్యూస్:

మహేందర్ వైద్య చికిత్సకు ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి రూ 50 వేల వితరణ

సుల్తానాబాద్, ఆగస్టు 03 (నినాదం న్యూస్): విష జ్వరంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందు తున్న ఓ దినపత్రిక రిపోర్టర్ సిలివేరి మహేందర్ వైద్య చికిత్సల కోసం ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా వి నరేందర్‌రెడ్డి రూ 50వేలను విత రణగా అందజేశారు.మహేందర్ విషయం తెలు సు కున్న ఆయన జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధా న కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి,ఉపాధ్యక్షు డు తుమ్మల రమేష్‌రెడ్డిని కరీంనగర్‌లోని ఆయ న కార్యాలయానికి పిలిపించుకొని వైద్య ఖర్చుల కోసం రూ 50 వేల చెక్కును అందించారు.ఉధా ర స్వభావంతో రూ 50వేలు అందించిన నరేంద ర్ రెడ్డికి జిల్లాఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధు లు,క్రీడాసంఘాలప్రతినిధులు,మహేందర్ కు టుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- ఈనెల 17 నుండి తిరిగి ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ
- ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

సుల్తానాబాద్, సెప్టెంబర్ 03 (నినాదం న్యూస్): అర్హులైన పేద ప్రజలకు అంద రికీ రేషన్ కార్డు లు,హెల్త్ కార్డులు అందజేస్తా మని పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో 49 మంది లబ్ధిదా రులకు రూ.50 లక్షల విలువైన చెక్కులను ఎ మ్మెల్యే అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుండి గ్రామ గ్రామాన తిరిగి రెండవ విడత ప్రజా పాలన నిర్వహించ డం జరుగుతుందన్నారు.అర్హులైన ప్రజలందరి నుండి రేషన్ కార్డులు,హెల్త్ కార్డుల కోసం దరఖా స్తులను స్వీకరించడం జరుగుతుంద న్నారు. గతంలో 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అ ప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క పేద వారికి కూడా ఇల్లు నిర్మించిన పాపాన పోలేదని విమ ర్శించారు. కేవలం మాటలతోనే గారెడి చేశాడని, ప్రజలకు మాత్రం ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వ కుండా అన్యాయం చేశాడని అన్నారు.అప్పుడు పేదల పక్షాన తాను పోరాడిన ఫలితంగా తనను ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ప్రజలకు న్యాయం చేకూర్చేం దుకు ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన అందరికీ మంజూరు చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

హాస్పటల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే....

సుల్తానాబాద్ మండల కేంద్రం లోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ను పెద్దపల్లి ఎమ్మెల్యే ఆక స్మికంగా తనిఖీ చేశారు.అవుట్ పేషెంట్ల నమో దు ప్రక్రియను పలు వార్డులను ఆయన పరిశీలిం చారు. ఓ పీ వైద్య పరీక్షలు చేస్తున్న తీరును పరి శీలించారు.అలాగే వార్డుల్లో చికిత్స పొందుతు న్న పేషెంట్లను వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకు న్నారు. ప్రతి పేషంట్ ను పలకరించి వారి ఆరోగ్య స్థితిగతులను, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిస్టర్ ను తనిఖీ చే సి హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి నుండి వివరాలు అడిగారు. అనంతరం మాట్లా డుతూ అనేక గ్రామాలకు, మండలాలకు ముఖ్య కూడలి అయిన సుల్తానాబాద్ హాస్పటల్ లో వైద్యం అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. హాస్పిటల్ లోన మాదిరిగా పరిశుభ్రత పరిసరా ల్లోనూ ఉం చాలని డాక్టర్లకు సూచించారు. రాబోయే రోజు ల్లో హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హాస్పటల్లో జనరేటర్, ఈసీజీ ఇతరత్రా వైద్య సదుపాయా లను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తా నని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీ డీవో దివ్య దర్శన్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీ గిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్న య్య గౌడ్, ముత్యాల రవీందర్, దన్ నాయక్ దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్,వార్డు కౌన్సిలర్లు దున్నపోతుల రాజయ్య,నిషాద్ రఫీక్, కుమార్ కిషోర్, అమీరీశెట్టి రాజలింగం, పన్నా ల రాములు, అమీరిశెట్టి తిరుపతి, ఫరూక్, కోట శ్రీనివాస్లతో పాటు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ అశోక్ కుమార్

వెల్గటూర్, సెప్టెంబర్03 (నినాదం న్యూస్): గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల గోదావరి పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చెగ్యం, మొక్కట్రావ్ పేట్, కోటిలింగాల గ్రామాల్లో గోదావరి ఉధృతిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఎగువన కురిసే భారీ వర్షాలతో పాటు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి వస్తున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు, చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండా లని, వరదల వల్ల కలిగే ప్రమాదాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆయన వెంట డీఎస్పీ రఘుచందర్, సిఐ రామ్ నర సింహ రెడ్డి, ఎస్సై ఉమా సాగర్,ఇతర సిబ్బంది ఉన్నారు.

నటన కోసం ఎలాంటి సాహసమైనా చేస్తా

ఐ చిత్రంలో గుడ్డివాడి పాత్ర కోసం అలాగే చేశా : నటుడు విక్రమ్ వెల్లడి

కథ, అందులోని పాత్ర కోసం తమని తాము మార్చుకునే, నటుల్లో విక్రమ్ ఒకరు. అంతేకాదు, కమర్షియల్ కథల కన్నా ప్రయోగాత్మక చిత్రాలకే ఆయన పెద్ద పీట వేస్తారు.అందుకే 'పితామగన్', 'కాశీ', 'అపరిచితుడు',ఐ'వంటి వైవిధ్య చిత్రాలు వచ్చాయి. ఇటీవల 'తంగలాన్'తో మరోసారి తన నట విశ్వరూపాన్ని నిరూ పించారు. తాజాగా ఓ ఆంగ్ల మ్యాగజ ైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 2001లో వినయన్ దర్శకత్వంలో వచ్చిన 'కాశీ' మూవీ విక్రమ్‌కు మంచి పేరు తీసుకొచ్చింది. ఇందులో ఆయన అంధుడిగా నటించారు. ఉత్తమ నటుడిగానూ ఫిల్మ్‌ఫేర్ అవా ర్డును అందుకున్నారు. పాత్ర కోసం విపరీతమైన శారీరక మార్పులకు ప్రయత్నించడం వల్ల కొన్ని సమ యాల్లో భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ మూవీ షూటింగ్ రోజులను గుర్తు చేసుకుంటూ 'సినిమాల్లో పాత్రకు అవసరమైనట్లు మారడం, నటించడమంటే నాకు ఇష్టం. ఇతరులతో పోలిస్తే, ఏదైనా ప్రత్యేకంగా చేయాలి. అది అందరూ చేసినట్లు ఉండకూడదు. నేను మందు తాగను, సిగరెట్ కాల్చను. కానీ, సినిమా పట్ల నాకున్న అభిరుచి నాకు విషంలాంటిది. నేను బాగా నటించాలని అనుకున్నప్పుడు అది మరింత ఎక్కువ విషంగా మారుతుంది. నేను 'కాశీ' (తెలుగులో శ్రీను, వాసంతి, లక్ష్మి) అనే మూవీ చేశా. అందులో నటించిన తర్వాత రెండు, మూడు నెలల పాటు నా కంటి చూపు మందగించింది. సరిగా చూడలేకపోయేవాడిని. ఎందుకంటే ఆ మూవీలో అంధుడిగా కనిపించడానికి కళ్లు పైకెత్తి చూడాల్సి వచ్చేది. ఆ ప్రభావం నా కంటి చూపుపై పడింది. మెల్లకన్ను వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు' అంటూ కాశీ మూవీ పూర్తయిన తర్వాత తనకెదురైన పరిస్థితిని గుర్తుచేసుకున్నారు. విక్రమ్ కెరీర్‌లోనే భారీ అంచనాలతో విడుదలైన మూవీ 'ఐ' . శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం కోసం విక్రమ్ పెద్ద రిస్క్ చేశారట. దాని ఫలితంగా మరిన్ని క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, తృటిలో తప్పించుకున్నట్లు తెలిపారు. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ కార్మికుల జీవితాల ఆధారంగా దర్శకుడు పా.రంజిత్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'తంగలాన్'. ఈ సినిమా కోసం విక్రమ్ ఎంతగానో శ్రమించారు. మాళవిక మోహనన్, పార్వతి తిరువోతు కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య ఆగస్టు 15న ఇది విడుదలై దక్షిణాదిలో మంచి సక్సెస్ అందుకుంది. ఆగస్టు 30న హిందీలో ఈ సినిమా విడుదలైంది. ఇప్పటివరకూ ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా వసూలుచేసింది.

అందాల ఆరబోతలో మాళవిక

మాళవికా మోహనన్ ప్రస్తుతం సౌత్ ఇండియాలో వరుస భారీ సినిమాలతో దూసుకెళుతోంది. 2013లో తన మొదటి సినిమానే దుల్కర్ సల్మాన్ వంటి స్టార్‌తో నటించి వార్తల్లో నిలిచింది. ఆ తర్వాత తమిళంలో రజనీకాంత్ పేట, విజయ్ మాస్టర్, ధనుష్ మారన్ వంటి పెద్ద సినిమాలతో అగ్ర హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల వచ్చిన విక్రమ్ తంగలాన్ సినిమాలో ఆరతిగా నటించి విమర్శకుల ప్రశంసలు సైతం పొందింది. ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్ సినిమాతో తెలుగులోనూ ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇదిలా ఉండగా ఈ ముద్దుగుమ్మ దాదాపు 7 సంవత్సరాల తర్వాత యుద్ర అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇవ్వబోతోంది. గల్లీబాయ్, గెహరియాన్ వంటి సినిమాలతో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు సిద్దార్థ్ చతుర్వేది హీరోగా తెరకెక్కిన యుద్ర చిత్రంలో మాళవిక మోహనన్ కథానాయికగా నటించింది. సుమారు మూడేండ్ల క్రితం ప్రారంభించిన ఈ చిత్రం ఎట్టకేలకు అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని సెప్టెంబర్20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఇటీవల ఈ మూవీ ట్రైలర్‌ను, సాతియా అంటూ సాగే ఓ రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మామూలుగానే బట్టల విషయంలో చాలా పొదుపును పాటిస్తూ.. అంతకుమించి అనేలా అందాలను ఆరబోసే ఈ సొగసరి ఈ యుద్ర మూవీలో ఓ రేంజ్‌లో రెచ్చిపోయింది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ చూస్తే ఈ విషయం ఇట్టే అర్థమవుతోంది. అంతేకాదు ఇంటిమేట్ సన్నివేశాలలోనూ శృతిమించి నటించింది. ఈక్రమంలో తాజాగా విడుదల చేసిన సాతియా అంటూ సాగే వీడియో సాంగ్‌లో అమ్మడి గ్లామర్, అందాలు, ముద్దు సీన్లు చూసి ఆమె అభిమానులు, సినీ లవర్స్ షాక్ అవుతున్నారు. గతంలో ఏ మూవీలోనూ మాళవికను ఇంత ఘాటుగా చూసిందిలేదని, మరి ఇంతలా రెచ్చి పోయిందేంటని కామెంట్లు చేస్తున్నారు. ఆ క్లిప్పులను సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు.మీరు ఇంతవరకు చూడలేదా ఇప్పుడే చూసి ఎంజాయ్ చేయండి మరి.

ఆదిత్య 369 కోసం చిరంజీవి ప్రచారం

బాలకృష్ణతో కలిసి ఓ ఫ్యాక్షన్ మూవీ చేయాలని ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే. చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి బాలకృష్ణ 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ఈవెంట్‌కు చిరు, వెంకటేశ్ సహా పలువురు నటీనటులు, దర్శకులు హాజరై బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'ఇంద్ర', 'సమరసింహారెడ్డి' పాత్రలతో కథ సిద్ధం చేయాలని చిరంజీవి దర్శకులకు పిలుపునిచ్చారు. మరి అది ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో తెలియదు కానీ, ఒకప్పుడు బాలకృష్ణ సినిమా కోసం చిరు ప్రచారం చేశారు. తండ్రి నట వారసత్వం పుణికి పుచ్చుకున్న బాలకృష్ణ తన సినీ కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో అద్భుతమైన పాత్రల్లో నటించారు. అలాంటి చిత్రాల్లో 'ఆదిత్య 369' ఒకటి. . ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో చిరంజీవి పాల్గొని సందడి చేశారు. 'ఆదిత్య 369' రిలీజ్ అయిన తర్వాత మరింత ప్రచారం కల్పించడానికి, పిల్లలను, ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకర్షించడానికి నిర్మాత దూరదర్శన్‌లో ప్రకటనలు ప్రసారం చేయాలని ప్లాన్ చేశారు. చిరంజీవితో ప్రచారం చేయిస్తే మంచి ఫలితాలు వస్తాయని భావించి ఆయన్ను రిక్వెస్ట్ చేశారట. నిర్మాత అడగ్గానే వెంటనే ఒప్పుకొన్న చిరంజీవి 'ఆదిత్య 369' సినిమా యాడ్స్‌లో నటించారు. ఈ యాడ్స్ దూరదర్శన్‌లో ప్రసారం అయి ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి తోడ్పడ్డాయి. బాలకృష్ణ నటన, ఇళయరాజా సంగీతం, సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వ ప్రతిభ, చిరు ప్రచారం సినిమాకు భారీ విజయాన్ని అందించాయి.

మహిళలకు ఇది చీకటి కాలం

చట్టాలను మార్చాలంటున్న అనన్య పాండే

ఇది మహిళలకు చీకటి కాలమని బాలీవుడ్ నటి అనన్యపాండే అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. గతంతో పోలిస్తే ఇప్పుడు నటీమణులు వారి సమస్యలను ధైర్యంగా చెప్పగలుగుతున్నారని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతీ విషయం గురించి మహిళలకు అవగాహన ఉండాలి. ప్రస్తుతం చాలా దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఇది మహిళలకు చీకటి కాలం. ఈ దాడులను ఆపడం కోసం ఏం చేయాలో ఆలోచించాలి. మన చుట్టూ ఉండే పరిసరాలను గమనించుకుంటూ ప్రతి వ్యక్తిపైనా అవగాహన కలిగిఉండాలి. నేను ఇలాంటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉంటాను. వాస్తవానికి చట్టాలను మార్చాల్సిన సమయం వచ్చింది. ఇది చాలా అవసరమైన నిర్ణయం. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో అనన్య 'లైగర్' గురించి ప్రస్తావించారు. సినిమాల్లోని సన్నివేశాలపై హీరోయిన్లు ధైర్యంగా వారి అభిప్రాయాన్ని తెలపాలని అనన్య అన్నారు. 'నాకు ఏదైనా స్క్రిప్ట్ చెప్పినప్పుడు అది బాగా లేదనిపిస్తే.. వెంటనే స్పందిస్తాను. 'లైగర్' స్క్రిప్ట్ చదివిన తర్వాత కొన్ని మార్పులు చెప్పాను. మరికొన్ని సన్నివేశాలు మార్చాలని సూచించాను. ఆ చిత్రబృందం నా సలహాలను పాటించింది. ఎంతో ఆనందంగా అనిపించింది. ఇలా అందరూ చెప్పగలగాలి' అని వివరించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741